@vaartanews @mvnewstv
www.mivaartanews.com
TGBIL/25/A0512
మన మీ వార్త
AP EDITION
విజయవాడ
ప్రతి అక్షరం... ప్రజల కోసం
శనివారం 19 జూలై 2025
సంపుటి : 2
సంచిక : 260
పేజీలు : 8 వెల : 5/-




తెలుగు పత్రికా రంగంలో మరో సంచలనం. వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ప్రజాదరణ పొందుతున్న మీ వార్తన్యూస్ తెలుగు డిజిటల్ దినపత్రికకు విలేకరులు కావలెను


ఆసక్తి అనుభవం కలిగిన వారు సంప్రదించగలరు.

జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్‌లు, నియోజకవర్గాల వారీగా ఆర్‌సీ ఇంచార్జీలు, మండలాల వారీగా విలేకరులు కావలెను.

సీనియర్లకు ప్రాధాన్యం కొత్తవారికి అవకాశం ఉంటుంది

SIMULTANEOUSLY PRINTED AT HYDERABAD | BANGALORE | CHENNAI | DELHI | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAHMUNDRY | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VIJAYAWADA | VISAKHAPATNAM | WARANGAL

# వేటు పడాల్సిందే



- జగన్ తీసుకునే నిర్ణయాలతో పార్టీ సీనియర్లకు కూడా దడ పుట్టించేలా ఉన్నాయి
- జగన్ పార్టీకి ఉపయోగపడని నేతలతో పాటు వ్యతిరేకించే నేతలను కూడా వదిలపెట్టబోనని ఇటీవల కాలంలో హెచ్చరికలు జారీ
- ఇంకా నాలుగేళ్ల ఎన్నికలకు సమయం ఉందని భావించిన అనేక మంది నేతలు తమ వ్యాపారాలను చూసుకుంటూ కాలం గడుపుతున్నారు. కార్యకర్తలను పట్టించుకోవడం లేదు.
- కొందరు నియోజకవర్గాలకు కూడా దూరంగానే ఉంటున్నారు
- వారందరికీ ఇప్పుడు జగన్ తీసుకుంటున్న నిర్ణయాలతో పార్టీ సీనియర్ నేతల్లో కూడా భయం మొదలయింది.



**అమరావతి**

వైసీపీ అధినేత వైఎస్ జగన్ తీసుకునే నిర్ణయాలతో పార్టీ సీనియర్లకు కూడా దడ పుట్టించేలా ఉన్నాయి. జగన్ పార్టీకి ఉపయోగపడని నేతలతో పాటు వ్యతిరేకించే నేతలను కూడా వదిలపెట్టబోనని ఇటీవల కాలంలో హెచ్చరికలు జారీ చేస్తుండటంతో పాటు చర్యలు కూడా తీసుకుంటుండటం పార్టీలో చర్చనీయాంశంగా మారింది. ఇంకా నాలుగేళ్ల ఎన్నికలకు సమయం ఉందని భావించిన అనేక మంది నేతలు తమ వ్యాపారాలను చూసుకుంటూ కాలం గడుపుతున్నారు. కార్యకర్తలను పట్టించుకోవడం లేదు. కొందరు నియోజకవర్గాలకు కూడా దూరంగానే ఉంటున్నారు. వారందరికీ ఇప్పుడు జగన్ తీసుకుంటున్న నిర్ణయాలతో పార్టీ సీనియర్ నేతల్లో కూడా భయం మొదలయింది.. టెక్కలి ఇన్ ఛార్జి, వైసీపీ నుంచి ఎమ్మెల్సీగా ఉన్న దువ్వాడ శ్రీనివాస్ ను పార్టీ నుంచి జగన్ సస్పెండ్ చేశారు. అయితే దువ్వాడ శ్రీనివాస్ యాక్టివ్ గా రాజకీయాల్లో ఉన్నప్పటికీ ఆయన వ్యక్తిగత జీవితంలో తీసుకున్న నిర్ణయంతో ఆయనను పార్టీ నుంచి పక్కకు తప్పించారు. దువ్వాడ శ్రీనివాస్ జగన్ వీర భక్తుడు. జగన్ అంటే ఒకరకంగా ప్రాణం. అందుకే అధికారంలోకి రాగానే దువ్వాడ శ్రీనివాస్ కు ఎమ్మెల్సీ పదవి ఇవ్వడమే కాకుండా మొన్నటి ఎన్నికల్లో టెక్కలి టిక్కెట్ కూడా ఇచ్చారు. అయితే కూటమి ప్రభంజనంలో ఓటమి పాలయ్యారు. దువ్వాడ శ్రీనివాస్ కుటుంబంలో తలెత్తిన పరిణామాల నేపథ్యంలో ఆయనను పార్టీ నుంచి సస్పెండ్ చేసినట్లు ప్రకటించారు. ఇక తాజాగా శ్రీసత్యసాయి జిల్లాలో వైసీపీ నుంచి సీనియర్ నేతలను - మిగతా 3లో



## ఒక్కో ఎమ్మెల్యేకు రూ.50 కోట్లు

- సీఎం సిద్ధూ కీలక నిర్ణయం
- పార్టీలో అంతర్గతంగా జరిగిన సుదీర్ఘ చర్చల అనంతరం ఈ మొత్తాన్ని ఇచ్చేందుకు సీఎం అంగీకరించారు.
- నిధుల జాప్యంతో పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో కీలకమైన ప్రాజెక్టులు కుంటుపడుతున్నాయి
- ఈ విషయాన్ని సూర్జేవాలా సీఎం, డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలుస్తోంది.



## మోస్ట్ వాంటెడ్ ఉగ్రవాది మసూద్ అజార్ 'జాడ' కనిపెట్టేశారు!

- పాక్ చెబుతున్నది ఎంతమాత్రం నిజం కాదనే విషయాన్ని భారత ఇంటెలిజెన్స్ వర్గాలు తేటతెల్లం చేశాయి
- మసూద్ అజార్ పాక్‌లో ఉన్న విషయాన్ని భారత్ ఇంటెలిజెన్స్ నిఘా వర్గాలు పసిగట్టేశాయి.



## 10 ఏళ్లుగా ఈ ప్రభుత్వం మా బావను వెంటాడుతోంది

- ఓ భూ ఒప్పందానికి సంబంధించి అక్రమాలకు పాల్పడిన కేసులో రాబర్ట్ వాద్రాపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) ఛార్జిషీటు దాఖలు చేసిన సంగతి తెలిసిందే.
- దురుద్దేశంతో, రాజకీయ కక్షతో పెట్టిన ఈ కేసును ఎదుర్కొనేందుకు రాబర్ట్ వాద్రా, ప్రియాంకల కుటుంబానికి తాను అండగా ఉంటా



## ఉప్పాడలో తీరప్రాంత కోత సమస్యకు శాశ్వత పరిష్కారం

- ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్
- రూ.323 కోట్లతో రక్షణ నిర్మాణాల విషయాన్ని ఎన్‌డీఆర్‌ఎఫ్ పరిశీలిస్తోంది
- "కాకినాడ ప్రజల ఆకాంక్షలను కేంద్ర హోంమంత్రి అమిత్ షా గుర్తిస్తారని విశ్వసిస్తున్నా
- ఏటా కోత వల్ల 12 మీటర్ల వరకు నష్టం వాటిల్లుతోంది.

**ఉప్పాడ**

కాకినాడ జిల్లా ఉప్పాడలో తీరప్రాంత కోత సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిస్తామని ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. దీని కోసం ఇప్పటికే కేంద్ర హోంశాఖకు సీఎం ప్రతిపాదనలు పంపినట్లు చెప్పారు. - మిగతా 3లో

# గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీగా ఏపీ



- ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు
- మీ ఆలోచనలు వినటానికి, ఆవిష్కరణల గురించి తెలుసుకోవడానికి ఇక్కడకు వచ్చా
- గ్లోబల్ వార్మింగ్ నేపథ్యంలో గ్రీన్ హైడ్రోజన్ ప్రాధాన్యం పెరిగింది
- 'విద్యుత్ సంస్కరణలని దేశంలో తొలిసారి ప్రారంభించింది నేనే.
- సంస్కరణలు అమలు చేసిన కారణంగా అప్పట్లో అధికారం కోల్పోయాను
- ఎనర్జీ తయారీ ఖర్చును ఎలా తగ్గించాలని ఆలోచిస్తున్నాం

**అమరావతి**

ఏపీని హైడ్రోజన్ వ్యాలీగా మారాలని నిర్ణయించామని.. అందుకు అవసరమైన టెక్నాలజీ మీరు తీసుకురావాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దిశానిర్దేశం చేశారు. మీ ఆలోచనలు వినటానికి, ఆవిష్కరణల గురించి తెలుసుకోవడానికి ఇక్కడకు వచ్చానని చెప్పుకొచ్చారు. రెండు రోజులు పాటు మీరు ఇక్కడ ఉంటారని తెలిపారు. గ్లోబల్ వార్మింగ్ నేపథ్యంలో గ్రీన్ హైడ్రోజన్ ప్రాధాన్యం పెరిగిందని వ్యాఖ్యానించారు. శుక్రవారం అమరావతి యూనివర్సిటీలో జరిగిన గ్రీన్ హైడ్రోజన్ సమ్మిట్‌లో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. గ్రీన్ హైడ్రోజన్ సమ్మిట్‌లో వివిధ కంపెనీల సీఈవోలతో సీఎం చంద్రబాబు సమావేశం అయ్యారు. ఈ సదస్సులో గ్రీన్ హైడ్రోజన్ ప్రాధాన్యం, ప్రస్తుతం ఉన్న అవసరాలకు అనుగుణంగా గ్రీన్ హైడ్రోజన్‌తో విద్యుత్తు ఉత్పత్తికి ఉన్న - మిగతా 3లో

## స్థానిక సంస్థల నిధులు వారికే..
# ప్రభుత్వం వాడుకోదు

- స్థానిక సంస్థల నిధులను వాటికే కేటాయిస్తాం
- గత ప్రభుత్వం లాగా ఆ నిధులను కూటమి ప్రభుత్వం వాడుకోదు
- కేంద్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన నిధులు త్వరలో వస్తున్నాయి
- సర్పంచ్‌లు, జెడ్పీటీసీ, ఎంపీటీసీలు తమ ప్రాంతాలు అభివృద్ధి చేసుకునేందుకు ఈ ప్రభుత్వం కృషి చేస్తోంది



**నెల్లూరు**

కేంద్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన నిధులు త్వరలో వస్తున్నాయని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి తెలిపారు. స్థానిక సంస్థలకు ఇవ్వాల్సిన నిధులను కేంద్రం పంపనున్నట్లు మంత్రి వెల్లడించారు. శుక్రవారం నాడు ఆయన మీడియాతో మాట్లాడుతూ... స్థానిక సంస్థల నిధులను వాటికే కేటాయిస్తామని.. గత ప్రభుత్వం లాగా ఆ నిధులను కూటమి ప్రభుత్వం వాడుకోదని స్పష్టం చేశారు. సర్పంచ్‌లు, జెడ్పీటీసీ, ఎంపీటీసీలు తమ ప్రాంతాలు అభివృద్ధి చేసుకునేందుకు ఈ ప్రభుత్వం కృషి చేస్తోందని వెల్లడించారు. గతంలో సచివాలయాలు ప్రారంభించి పూర్తి చేయకుండా వదిలేశారని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం ఈ వ్యవస్థను గాడిలో పెట్టడానికి - మిగతా 3లో



## 'కూటమి నాయకుల అరాచకాలను ప్రశ్నించాలి'

- రాష్ట్రంలో రైతుల పరిస్థితి దయనియంగా ఉంది
- చంద్రబాబు వంద అబద్ధాలు చెపితే... లోకేష్ 200 అబద్ధాలు చెబుతున్నాడు
- గతంలో స్మార్ట్ మీటర్లు పెడితే పగలగొట్టాలని చెప్పిన లోకేష్ ఇప్పుడు అదే మీటర్లు పెట్టడం ఎంతవరకు సమంజసం
- వైఎస్సార్‌సీపీ ఉభయ గోదావరి జిల్లాల రీజనల్ కో ఆర్డినేటర్ బొత్స సత్యనారాయణ

# నిమిష ప్రియ కేసు..
# అది కేంద్రాన్నే అడగండి


**దిల్లీ:** యెమెన్‌లో మరణశిక్ష ఎదుర్కొంటోన్న కేరళ నర్సు నిమిష ప్రియ కేసులో ఉత్కంఠ ఇంకా కొనసాగుతూనే ఉంది. ఈ కేసులో బాధిత కుటుంబంతో మాట్లాడేందుకు తాము యెమెన్‌కు వెళ్లేందుకు అనుమతి ఇవ్వాలని నిమిష తరఫున బృందం సుప్రీంకోర్టును కోరింది. దీనిపై న్యాయస్థానం స్పందిస్తూ.. అందుకోసం కేంద్ర ప్రభుత్వం వద్దకే వెళ్లాలని సూచించింది. నిమిష ప్రియ కేసుపై తాజాగా అత్యున్నత న్యాయస్థానం మరోసారి విచారణ జరిపింది. ఈసందర్భంగా ఆమెకు మరణశిక్ష అమలును యెమెన్ తాత్కాలికంగా నిలిపి వేసిన విషయాన్ని కేంద్రం ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లింది. ఈ కేసులో తమవైపు నుంచి చర్యలు కొనసాగుతున్నాయని కేంద్రం తరఫున అటార్నీ జనరల్ ఆర్.వెంకటరమణి కోర్టుకు తెలిపారు. ఆమె క్షేమంగా స్వదేశానికి తిరిగిరావాలని ప్రభుత్వం కోరుకుంటున్నట్లు తెలిపారు. ప్రభుత్వం స్పందనపై ధర్మాసనం సంతృప్తి వ్యక్తంచేసింది. నిమిష ప్రియ కేసులో కేంద్రం సాధ్యమైన ప్రయత్నాలు చేస్తోందని తెలిపింది. విచారణ సందర్భంగా నిమిష ప్రియ తరఫున న్యాయవాదుల బృందం కోర్టుకు ఓ అభ్యర్థన చేసింది. ఈ కేసులో బాధిత కుటుంబంతో సంప్రదింపులు జరిపేందుకు వీలుగా యెమెన్ వెళ్లేందుకు తమకు అనుమతి ఇవ్వాలని కోరింది. దీనిపై స్పందించిన ధర్మాసనం.. ప్రస్తుతం ఆ దేశానికి వెళ్లకుండా ప్రయాణ ఆంక్షలు ఉన్నందున దీనిపై కేంద్ర ప్రభుత్వమే నిర్ణయం తీసుకోవాల్సి ఉందని పేర్కొంది. ఇందుకోసం ప్రభుత్వం వద్ద అభ్యర్థన చేసుకునేలా పిటిషనర్లకు అనుమతి కల్పించింది. అనంతరం ఈ కేసు తదుపరి విచారణను ఆగస్టు



14వ తేదీకి వాయిదా వేసింది. యెమెన్ దేశస్థుడి హత్య కేసులో నిమిష ప్రియకు జులై 16న మరణశిక్ష అమలుచేయాల్సిఉండగా.. చివరి నిమిషంలో అక్కడి ప్రభుత్వం దీన్ని వాయిదా వేసింది. బ్లడ్ మనీపై బాధిత కుటుంబంతో చర్చలు జరిపేందుకు మరింత సమయం ఇవ్వాలని భారత ప్రభుత్వం చేసిన అభ్యర్థనకు ఆ దేశం సానుకూలంగా స్పందించింది. అయితే, ఈ బ్లడ్ మనీకి తాము ఎన్నటికీ అంగీకరించబోమని బాధిత కుటుంబం చెబుతోంది. దీంతో ఈ కేసు ఎలా ముగుస్తుందోన్న ఉత్కంఠ నెలకొంది.

# ఆ కాన్సెర్ట్‌తో లైఫ్ మారిపోయింది...
# లవర్‌తో అడ్డంగా దొరికిపోయిన భర్త

**ముంబై :** ఆటల పోటీలు జరుగుతున్నప్పుడు.. మ్యూజిక్ కాన్సర్ట్‌లు జరుగుతున్నప్పుడు మైమరిపోయే జంటల్ని చూపించడం సహజం. ఇలా చూపించినప్పుడు ఆ జంటలు సంతోషపడతాయి. కానీ ఒక్కో సారి అవి వారి జీవితాలను తలకిందులు చేస్తాయి. ఇలాంటిదే ఒకటి అమెరికాలోని మసాచుసెట్స్‌లోని బోస్టన్‌లో గిల్లెట్ స్టేడియంలో జరిగిన కోల్డ్‌ప్లే కన్సర్ట్ లో చోటు చేసుకుంది. కన్సర్ట్ సందర్భంగా స్టేడియం జంబోట్రాన్‌లో "కిస్ క్యామ్" సెగ్మెంట్ సమయంలో, ప్రేక్షకులలో ఉన్న జంటలపై కెమెరా ఫోకస్ చేస్తుంది. ఇలా ఓ జంటపై ఫోకస్ చేసింది. కోల్డ్‌ప్లే కాన్సర్ట్ జోరుగా సాగుతున్న సమయంలో వయసులో కాస్త పెద్దగా ఉన్న జంట మైమరిచి పోయి ఆస్వాదిస్తున్నారు. లైటింగ్ వేసేవాళ్లు..కెమెరామెన్ ఒక్క సారి ఆ జంటకు హైలెట్ చేశారు. తమను లైవ్ లో చూపిస్తున్నారని తెలియగానే ఆ లవర్ ఒక్క సారిగా కిందకు వంగి ఎవరికీ కనిపించకుండా వెళ్లిపోయాడు. అక్కడే అసలు విషయం బయటపడింది. వారిద్దరూ భార్యా భర్తలు లేదా .. లవర్స్ కాదని.. ఇల్లీగల్ వ్యవహారంలో ఉన్న వాళ్లని గుర్తించారు. ఆ ఇల్లీగల్ లవర్ ఎవరంటే.. ఆస్ట్రోనమర్ కంపెనీ అఖా అయిన ఆండీ బైరన్ , ఆయనతో పాటు కాన్సర్ట్ కు వచ్చిన లవర్ అదే కంపెనీలో చీఫ్ పీపుల్ ఆఫీసర్ క్రిస్టిన్ కాబట్‌లుగా గుర్తించారు. వీరిద్దరూ సన్నిహితంగా




ఉన్నారు. బైరన్ కాబట్‌ను వెనుక నుండి కౌగిలించుకున్నారు. తమను జంబోట్రాన్‌పై చూసిన వెంటనే, ఇద్దరూ ఇబ్బందిగా స్పందించారు. బైరన్ ఒక అడ్డుగోడ వెనుక దాక్కున్నాడు. కాబట్ తన ముఖాన్ని చేతులతో కప్పుకుంది. ఈ ఘటనను ఒక ప్రేక్షకుడు వీడియో తీసి సోషల్ మీడియా లో షేర్ చేశాడు. క్షణాల్లో వైరల్ గా మారింది. బైరన్, కాబట్‌ల మధ్య జరుగుతున్న వ్యవహారం బట్టబయలైంది. వీరిద్దరికీ వేర్వేరు కుటుంబాలు ఉన్నాయి. ఆస్ట్రోనమర్ కంపెనీ అఖాగా బైరన్ ఉన్నారు. ఇది న్యూయార్క్ ఆధారిత డేటా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ మరియు ఎఐ కంపెనీ, 2022లో యూనికార్న్ స్థాయి (1 బిలియన్ డాలర్ల విలువ) సాధించింది. బైరన్ 2023 జూలై నుండి అఖాగా ఉన్నాడు. అతను మేగన్ కెర్రిగన్ బైరన్‌తో వివాహం చేసుకున్నాడు . వారికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. వీరు బోస్టన్‌కు సమీపంలోని నార్త్‌బోరోలో నివసిస్తున్నారు. ఈ ఘటన తర్వాత బైరన్ తన లింక్డ్‌ఇన్ ప్రొఫైల్‌ను తొలగించాడు. బైరన్ లవర్ కాబట్ 2024 నవంబర్ నుండి ఆస్ట్రోనమర్‌లో చీఫ్ పీపుల్ ఆఫీసర్‌గా ఉన్నారు. కెన్నెత్ సి. థార్న్‌బైను వివాహం చేసుకుంది. కాబట్ పలు కంపెనీలలో హెచ్ ఆర్ గా పని చేశారు. ఈ ఘటన బైరన్ మరియు కాబట్‌ల వ్యక్తిగత జీవితాలపై, అలాగే ఆస్ట్రోనమర్ కంపెనీపై పడుతుందని అంచనా వేస్తున్నారు. ఈ వీడియోతో వారి జీవితాలు తలకిందులయ్యాయని అందరూ సెటైర్లు వేస్తున్నారు.

# అడుగు దూరంలో ట్రేడ్ డీల్

%భారత్–యూఎస్ వాణిజ్య ఒప్పందాన్ని ఖరారు చేసేందుకు అడుగు దూరంలోనే ఉన్నాయని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అన్నారు. వైట్‌హౌజ్‌లో ట్రంప్ విలేకరులతో మాట్లాడుతూ.. భారత్‌తో ఒప్పందానికి తాము చాలా దగ్గరగా ఉన్నామని చెప్పారు. బ్రాడ్ కాస్టర్ రియల్ అమెరికాస్ వాయిస్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో రాబోయే వాణిజ్య ఒప్పందాల గురించి అడిగినప్పుడు భారత్‌తో ఒప్పందం త్వరలో కొలిక్కి వస్తుందని తెలిపారు. భారీ సుంకాలు అమల్లోకి రాకముందే ఒక ఒప్పందానికి రావాలనే లక్ష్యంతో భారత్, అమెరికా కొన్ని నెలలుగా తీవ్ర చర్చలు జరుపుతున్నాయి. విస్తృత వాణిజ్య విధానంలో భాగంగా ఏప్రిల్ 2న భారత వస్తువులపై 27 శాతం సుంకాలను ట్రంప్ ప్రకటించిన విషయం తెలిసిందే. తొలుత జులై 9 వరకు సుంకాలను నిలిపివేయగా, ఆ తర్వాత అమెరికా ఆగస్టు 1 వరకు గడువును పొడిగించింది.

**యూఎస్‌లో ప్రత్యేక బృందం**

ఈ ఒప్పందంపై చర్చల కోసం భారత ప్రతినిధి బృందం అమెరికాలో ఉందని భారత ప్రభుత్వ వర్గాలను ఉటంకిస్తూ రాయిటర్స్ తెలిపింది. గత నెలలో భారత అధికారుల బృందం మరో దఫా చర్చల కోసం వాషింగ్టన్ పర్యటనను పొడిగించడంతో ఈ ఒప్పందంపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. అయితే ఈ డీల్‌పై ఇరు పక్షాలు ఆశావహంగా ఉన్నట్లు తెలుస్తుంది. ఇందులో భాగంగా యూఎస్ ఉత్పత్తులు కొన్ని భారత మార్కెట్‌లోకి ప్రవేశించబోతున్నట్లు ట్రంప్ సంకేతాలిచ్చారు.

**ఇండోనేషియా తరహాలోనే?**



ఇండోనేషియాతో ఇటీవల కుదుర్చుకున్న ఒప్పందం తరహాలోనే భారత్‌తో ఒప్పందం ఉండవచ్చనే అంచనాలు వెలువడుతున్నాయి. ఇరు వర్గాల మధ్య చర్చలు శరవేగంగా జరుగుతున్నాయని కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పీయూష్ గోయల్ తెలిపారు. అయితే, భారత్ డెడ్ లైన్ల ఆధారంగా మరిన్ని చర్చలు జరపదని, జాతీయ ప్రయోజనాలకు ఉపయోగపడే ఒప్పందాలను మాత్రమే చేసుకుంటుందని ఆయన ఇటీవల చెప్పారు. ఇప్పటివరకు ద్వైపాక్షిక వాణిజ్యం 190 బిలియన్ డాలర్లకు చేరుకోవడంతో అమెరికా భారతదేశానికి అతిపెద్ద వాణిజ్య భాగస్వామిగా ఉంది. ఈ సంఖ్యను రెట్టింపు చేసి 500 బిలియన్ డాలర్లకు చేర్చాలని ట్రంప్, మోదీ లక్ష్యాన్ని నిర్దేశించుకున్నారు.

## ఒక్కో ఎమ్మెల్యేకు రూ.50 కోట్లు

**ఇంటర్నెట్‌డెస్క్:** కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య కీలక నిర్ణయం తీసుకున్నారు. అభివృద్ధి పనుల నిమిత్తం ఒక్కో ఎమ్మెల్యేకు రూ.50 కోట్ల గ్రాంట్ విడుదల చేసేందుకు ఆమోదం తెలిపారు. పార్టీలో అంతర్గతంగా జరిగిన సుదీర్ఘ చర్చల అనంతరం



ఈ మొత్తాన్ని ఇచ్చేందుకు సీఎం అంగీకరించారు. తమ నియోజవర్గాల్లో అభివృద్ధి పనుల కోసం నిధులు సరిపోవడం లేదని కర్ణాటక పార్టీ ఇంఛార్జి రణదీప్ సూర్జేవాలా వద్ద ఇటీవల ఎమ్మెల్యేలు మొరపెట్టు కున్నారు. బెంగళూరులోని పార్టీ ఆఫీస్‌లో విడివిడిగా ఒక్కో ఎమ్మెల్యే ఆయనతో మాట్లాడారు. నిధుల జాప్యంతో పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో కీలకమైన ప్రాజెక్టులు కుంటుపడుతున్నాయని చెప్పారు. ఈ విషయాన్ని సూర్జేవాలా సీఎం, డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలుస్తోంది. దీనిపై అంతర్గతంగా జరిగిన చర్చ అనంతరం.. చాలాకాలంగా పెండింగ్‌లో ఉన్న కేటాయింపుల విడుదలకు ముఖ్యమంత్రి అంగీకరించారు. దీంతో ప్రతి ఎమ్మెల్యే రూ.50 కోట్ల గ్రాంట్‌ను పొందనున్నారు. ఇదిలా ఉంటే.. నిధుల విడుదలలో జాప్యంపై ఎమ్మెల్యేల్లో కొద్దికాలంగా తీవ్ర అసహనం నెలకొంది. ఈ విషయమై గత నెల కాగ్వాడ్ ఎమ్మెల్యే రాజు కగే.. సొంత ప్రభుత్వంపై బహిరంగంగా అసహనం వ్యక్తంచేశారు. రాష్ట్రంలో అభివృద్ధి పనులు ముందుకు సాగడంలేదని, ఈ వైఫల్యంపై తాను నిరాశ చెందానని విమర్శలు చేశారు. అలాగే రాజీనామాకు సిద్ధపడ్డారు. ఈ క్రమంలోనే తాజా నిర్ణయం వెలువడింది. ఇదిలా ఉంటే.. కొద్దిరోజులుగా కర్ణాటక రాజకీయాలు చర్చనీయాంశంగా మారిన సంగతి తెలిసిందే. కర్ణాటకలో ముఖ్యమంత్రి మార్పు ఉంటుందని ప్రచారం జరుగుతుండటం, అగ్రనాయకులు వాటిని తోసిపుచ్చుతున్న పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. మరోపక్క, కాంగ్రెస్ ఎమ్మెల్యేల మద్దతు కోసం ముఖ్యమంత్రి, డిప్యూటీ సీఎంలు బేరసారాలు మొదలుపెట్టారని భాజపా ఆరోపిస్తోంది. ఎమ్మెల్యేలను కొనుగోలు చేసేందుకు వాళ్లిద్దరూ సిద్ధంగా ఉన్నారని విమర్శలు చేసిన సంగతి తెలిసిందే. రాష్ట్ర ప్రభుత్వాన్ని పడగొట్టేందుకు భాజపా ప్రయత్నాలు చేస్తోందని ఓ కాంగ్రెస్ ఎమ్మెల్యే చేసిన వాదనను తోసిపుచ్చుతూ.. ఈ విధంగా స్పందించింది.

## మోస్ట్ వాంటెడ్ ఉగవ్రాది
## మసూద్ అజార్ 'జాడ' కనిపెట్టేశారు!



**కరాచీ:** గ్లోబల్ టెర్రరిస్టు, భారత మోస్ట్ వాంటెడ్ టెర్రరిస్టు మసూద్ అజార్ తమ దేశంలో లేదని బుకాయిస్తు వస్తున్న పాకిస్తాన్ దొంగ బుద్ధి మరోసారి బయటపడింది. పాక్ చెబుతున్నది ఎంతమాత్రం నిజం కాదనే విషయాన్ని భారత ఇంటెలిజెన్స్ వర్గాలు తేటతెల్లం చేశాయి. మసూద్ అజార్ పాక్‌లో ఉన్న విషయాన్ని భారత్ ఇంటెలిజెన్స్ నిఘా వర్గాలు పసిగట్టేశాయి. పీవోకే(పాక్ ఆక్రమిత కశ్మర్) పరిధిలో గిల్జిట్ బాలిస్తాన్ ప్రాంతంలో మసూద్ సంచరించిన విషయాన్ని తాజాగా వెల్లడించాయి. మసూద్ అజార్ కదలికల్ని అత్యంత దగ్గరగా నిశితంగా పరిశీలిస్తున్న భారత్ ఇంటెలిజెన్స్.. బహవల్పూర్‌కు వెయ్యి కిలోమీటర్ల దూరంలో మసూద్ నివాస జాడలు ఉన్నట్లు తెలిపింది. ఇటీవల మసూజ్ అజాయర్ స్కర్దూ, సద్‌పారా ఏరియాల్లో కనిపించిన విషయాన్ని కూడా ఇంటెలిజెన్స్ స్పష్టం చేసింది. అక్కడ ప్రధానంగా పలు ప్రైవేటు, గవర్నమెంట్ గెస్ట్ హౌస్‌ల్లో మసూద్ కనిపించాడు. కాగా, ఇటీవల ఆల్ అజీరాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో పాకిస్తాన్ మాజీ విదేశాంగ మంత్రి బిల్వాల్ భుట్టో జర్దారీ మాట్లాడుతూ.. మసూద్ అజార్ తమ దేశంలో లేడంటూ చెప్పుకొచ్చారు. ఒకవేళ పాకిస్తాన్‌లో ఉన్నాడని భారత్ సమాచారం ఇస్తే తాము సంతోషంగా అతన్ని అరెస్ట్ చేస్తామని కూడా బుకాయించే యత్నం చేశారు. ఇప్పుడు పాకిస్తాన్‌లోనే అజార్ ఉన్నాడని భారత ఇంటెలిజెన్స్ స్పష్టం చేసిన తరుణంలో బిల్వాల భుట్టో ఏమంటాడో చూడాలి

**భారత్‌లో ఉగ్రదాడులకు సూత్రధారి**

భారత్‌లో ఇప్పటివరకూ జరుగుతూ వచ్చిన ఉగ్రదాడుల వెనుక మసూద్ అజార్‌ది కీలక పాత్ర. 2016లో పఠాన్‌కోట్‌లో ఎయిర్‌బేస్‌పై జరిగిన దాడితో పాటు 2019లో పుల్వామా ఉగ్రదాడిలో 40 మంది భారత సైనికుల్ని పొట్టన పెట్టుకున్న ఘటనలో కూడా మసూద్ అజార్ 'పాత్ర ఉంది. ఆ నేపథ్యంలో భారత్ మోస్ట్ వాంటెడ్ ఉగ్రవాదిగా మసూద్ అజార్ ఉన్నాడు.

## 10 ఏళ్లుగా ఈ ప్రభుత్వం మా బావను వెంటాడుతోంది



**ఇంటర్నెట్‌డెస్క్:** గత పదేళ్లుగా ఈ కేంద్ర ప్రభుత్వం తన బావను (రాబర్ట్ వాద్రాను ఉద్దేశిస్తూ) వెంటాడుతూనే ఉందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పేర్కొన్నారు. ఓ భూ ఒప్పందానికి సంబంధించి అక్రమాలకు పాల్పడిన కేసులో రాబర్ట్ వాద్రాపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) ఛార్జిషీటు దాఖలు చేసిన సంగతి తెలిసిందే. దీనిపైనే శుక్రవారం రాహుల్ ఎక్స్ వేదికగా స్పందించారు. గత పదేళ్లుగా ఈ ప్రభుత్వం తన బావను వెంటాడుతూనే ఉందని రాహుల్ మండిపడ్డారు. ఈ తాజా ఛార్జిషీటు కూడా ఆ కోవకు చెందినదేనని విమర్శించారు. దురుద్దేశంతో, రాజకీయ కక్షతో పెట్టిన ఈ కేసును ఎదుర్కొనేందుకు రాబర్ట్ వాద్రా, ప్రియాంకల కుటుంబానికి తాను అండగా ఉంటానని రాహుల్ హామీ ఇచ్చారు. ఈసందర్భంగా వీటిని తట్టుకునే ధైర్యం వారందరికీ ఉందని, నిజం ఎప్పటికైనా బయటపడుతుందని ఆయన పేర్కొన్నారు. హరియాణాలోని శికోహ్‌పుర్‌లో భూ ఒప్పందానికి సంబంధించి అక్రమాలకు పాల్పడినట్లు రాబర్ట్ వాద్రాపై ఆరోపణలు ఉన్నాయి. దీనిపై ఈడీ ఇప్పటికే పలుమార్లు ఆయనను విచారించింది. ఈ క్రమంలో గురువారం ఆయనపై అభియోగ పత్రాన్ని దాఖలు చేసింది. వాద్రా సంస్థ స్కైలైట్ హాస్పిటాలిటీ ప్రైవేట్ లిమిటెడ్, ఆయనతో సంబంధం ఉన్న సత్యానంద్ యాజీ, కేవల్ సింగ్‌లను, వారి సంస్థ ఓంకారేశ్వర్ ప్రాపర్టీస్ సహా మొత్తం 11 సంస్థల పేర్లను ఛార్జిషీట్‌లో ఈడీ చేర్చింది. వాద్రాకు చెందిన రూ.37.64 కోట్ల విలువైన 43 స్థిరాస్తులను దర్యాప్తు సంస్థ జప్తు చేసినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. ఇక, ఈడీ ప్రకారం.. వాద్రా కంపెనీ 2008 ఫిబ్రవరిలో శికోహ్‌పుర్‌లో 3.5 ఎకరాల స్థలాన్ని ఓంకారేశ్వర్ ప్రాపర్టీ నుంచి కొనుగోలు చేసింది. దీని విలువ రూ.7.5 కోట్లుగా పేర్కొంది. నాలుగేళ్ల తర్వాత వాద్రా కంపెనీ ఆ భూమిని రియల్ ఎస్టేట్ సంస్థ అయిన డీఎల్ఎఫ్‌కు రూ.58 కోట్లకు విక్రయించింది. ఈ లావాదేవీలపై మనీలాండరింగ్ ఆరోపణలొచ్చాయి. ఈ నేపథ్యంలో 2018లో వాద్రా పేరును ఈడీ ఎఫ్ఐఆర్‌లో చేర్చింది. ఆయనతో పాటు నాటి హరియాణా ముఖ్యమంత్రి భూపిందర్ సింగ్ హుడా, రియల్ ఎస్టేట్ సంస్థ డీఎల్ఎఫ్, ఓ ప్రాపర్టీ డీలర్ పేరును ప్రస్తావించింది.

# గ్రీన్ సిగ్నల్ కోసం వెయిటింగ్



**విజయవాడ :** తెలుగుదేశం పార్టీ ఫుల్లు ప్యాకప్ అయింది. వచ్చే ఎన్నికల నాటికి నియోజకవర్గాల సంఖ్య పెరుగుతున్నాయి. ప్రస్తుతం ఉన్న 175 నియోజకవర్గాల స్థానంలో 225 నియోజకవర్గాలకు చేరుకుంటాయి. అంటే దాదాపు యాభై నియోజకవర్గాలు పెరుగుతాయి. కానీ తెలుగుదేశం పార్టీని చూస్తే హౌస్ ఫుల్ అయింది. సైకిల్ ఎక్కినా ప్రయోజనం లేదు. ఇప్పటికే ఓడిపోయి కొందరు.. టిక్కెట్ రాక మరికొందరు వచ్చే ఎన్నికల్లోనైనా నియోజకవర్గాల సంఖ్య పెరగడంతో తమకు టిక్కెట్ దక్కుతుందేమోనన్న ఆశతో ఉన్నారు. దీనికి తోడు తెలుగుదేశం పార్టీలో కొత్త తరం వచ్చేస్తుంది. అంతేకాకుండా అనేక సమీకరణాలను తీసుకుని చంద్రబాబు టిక్కెట్ ఇచ్చే వీలుంది. చివర వరకూ టిక్కెట్ దక్కడం కష్టమే.. గత ఎన్నికల్లో సీనియర్ నేతలకు కూడా టిక్కెట్లు దక్కలేదు. దేవినేని ఉమ, జవహర్ లాంటి వాళ్లకే టిక్కెట్లు దక్కలేదు. ఇక్కడ కేవలం విధేయత మాత్రమే కారణం కాదన్నది తెలుగుదేశం పార్టీ నేతలకు అర్థమయింది. అక్కడ చివరి నిమిషంలో ఆర్థికంగా బలమైన వారు, ఎన్ఆర్ఐలు, సామాజికవర్గాల సమీకరణాలతో టిక్కెట్లు సొంతం చేసుకుంటారని గత ఎన్నికల సమయంలోనే స్పష్టమయింది. దీంతో జనసేన అయితే తమకు సేఫ్ ప్లేస్ అని చాలా మంది నమ్ముతున్నారట. ఎక్కువ మంది టీడీపీ, బీజేపీ నేతలు ఇప్పుడు జనసేన వైపు చూస్తున్నారట. వైసీపీ నేతలు ఎలాగూ చూస్తారు. కానీ కూటమి పార్టీలోని మిత్రపక్షాల నేతలే జనసేన వైపు చూస్తున్నారని సమాచారం. జనసేన పార్టీ అయితే రెండు అడ్వాంటేజీలున్నాయి. ఒకటి ఖచ్చితంగా తాము కోరుకున్న చోట టిక్కెట్ దక్కుతుంది. అక్కడ టీడీపీ నుంచి బలమైన నేత ఉన్నప్పటికీ పొత్తులో భాగంగా టిక్కెట్ పొందే వీలుందని అంచనా వేస్తున్నారు. గత ఎన్నికల్లో పొత్తులో భాగంగా సీట్లు దక్కకపోయిన తాము ఈసారి ఆ ఛాన్స్ మిస్ చేయదల్చుకోలేదు. అందుకే ఇప్పటికే కొందరు టీడీపీ నేతలు జనసేన అధినేత పవన్ కల్యాణ్ కు టచ్ లోకి వెళ్లేందుకు సిద్ధమవుతున్నారు. గత ఎన్నికల్లో చివరి నిమిషంలో టీడీపీ నుంచి వెళ్లి భీమవరం టిక్కెట్ సాధించుకున్న పులపర్తి రామాంజనేయులు ఎమ్మెల్యేగా గెలిచారు. అలాగే అనపర్తి నియోజకవర్గం నుంచి నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ఆ నియోజకవర్గం బీజేపీకి కేటాయిచండంతో అందులో చేరి ఎమ్మెల్యే అయిన విషయాన్ని గుర్తు చేసుకుంటున్నారు. అవనిగడ్డ నుంచి బుద్ధాప్రసాద్ కూడా చివరి నిమిషంలో టీడీపీ నుంచి జనసేనలో చేరి టిక్కెట్ తెచ్చుకున్నారు. అందుకే ఇప్పటి నుంచే జనసేన పార్టీలో చేరేందుకు కొందరు నేతలు సిద్ధమవుతున్నారని తెలిసింది. కోస్తాంధ్ర ప్రాంతానికి చెందిన ఇద్దరు కమ్మ సామాజికవర్గం నేతలతో పాటు రాయలసీమలోని రెడ్డి సామాజికవర్గం నేతలతో పాటు ఉత్తరాంధ్రకు చెందని టీడీపీ సీనియర్ నేతలు ఇద్దరు జనసేనలో చేరేందుకు ప్రయత్నాలు మొదలుపెట్టారని తెలిసింది. వీరంతా టీడీపీకి సంబందించిన సీనియర్ నేతలే కావడం విశేషం. వచ్చే ఎన్నికల్లో టిక్కెట్ దక్కుతుందో లేదో? తెలియక ముందే ఇప్పుడే చేరి ఆ నియోజకవర్గాన్ని ఫిక్స్ చేసుకుంటే మంచిదన్న ఆలోచనలో ఉన్నారు. మొత్తం మీద రానున్న కాలంలో జనసేన పార్టీలోకి నేతల తాకిడి పెరిగే అవకాశముంది. అయితే పవన్ కల్యాణ్ ఏ మేరకు వారి చేరికలకు గ్రీన్ సిగ్నల్ ఇస్తారన్నది చూడాల్సి ఉంది.

# అమరావతి రోడ్డులో హైటెక్ సిటీ



**అమరావతి :** ఆంధ్రప్రదేశ్ ఆర్థికాభివృద్ధి కోసం టాటా సన్స్ ఛైర్మన్ చంద్రశేఖరన్ నేతృత్వంలోని టాస్క్‌ఫోర్స్ కీలక సిఫార్సులు చేసింది. అమరావతి రింగ్ రోడ్డులో హైటెక్ సిటీ ఏర్పాటు చేయాలని, కృత్రిమ మేధ, సెమీ కండక్టర్ల వంటి అత్యాధునిక పరిశ్రమలను అభివృద్ధి చేయాలని సూచించింది. విశాఖ, అనంతపురం, తిరుపతిలో ఐటీ పార్కులు, మెడిసిటీలను అభివృద్ధి చేయాలని పేర్కొంది. ఎలక్ట్రానిక్స్, ఆటోమోటివ్, టూరిజం రంగాలపై దృష్టి సారించాలని తెలిపింది. పెట్టుబడులకు రాష్ట్రంలో అనేక అవకాశాలున్నాయని టాస్క్ ఫోర్స్ అభిప్రాయపడింది.ఆంధ్రప్రదేశ్‌లో కూడా హైటెక్ సిటీ ఏర్పాటు అంశంపై మరోసారి తెరపైకి వచ్చింది. రాష్ట్ర ప్రభుత్వం 'స్వర్ణాంధ్ర ప్రదేశ్-2047' లక్ష్యసాధన కోసం దేశంలో అగ్రశ్రేణి పారిశ్రామిక దిగ్గజాలతో టాస్క్‌ఫోర్స్ ఏర్పాటైన సంగతి తెలిసిందే. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ ఆర్థికాభివృద్ధి కోసం ఒక టాస్క్‌ఫోర్స్ కొన్ని సిఫార్సులు చేసింది. అమరావతి రింగ్ రోడ్డులో హైటెక్ సిటీని ఏర్పాటు చేయాలని సూచించింది. కృత్రిమ మేధ (ఎఐ), సెమీ కండక్టర్ల వంటి అత్యాధునిక పరిశ్రమలను అభివృద్ధి చేయాలని సూచనలు చేసింది. టాటా సన్స్ ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్ ఎన్.చంద్రశేఖరన్ నేతృత్వంలోని టాస్క్‌ఫోర్స్ ఈ నివేదికను రూపొందించగా.. ఢిల్లీలో విడుదల చేశారు. టాస్క్‌ఫోర్స్ 360 పేజీల నివేదికను తయారు చేసింది.ఎలక్ట్రానిక్స్, సెమీకండక్టర్స్, డ్రోన్స్ రంగాలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని తెలిపింది. తిరుపతి జిల్లాలోని 'శ్రీ సిటీ' తరహాలో ఇతర ప్రాంతాల్లో కూడా అభివృద్ధి చేయాలని సూచించింది. విశాఖపట్నం, అనంతపురం, తిరుపతిలో ఐటీ పార్కులు ఏర్పాటు చేయాలని పేర్కొంది. పరిశోధన సంస్థలకు ప్రత్యేక రాయితీలు ఇవ్వాలని సిఫారసు చేసింది. అమరావతి చుట్టుపక్కల మెడిసిటీని అభివృద్ధి చేయాలని కూడా తెలిపింది. రాష్ట్రంలోని జిల్లాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచనలు చేసింది. విశాఖపట్నం, ఎన్టీఆర్, తిరుపతి వంటి జిల్లాల్లో ఫుడ్ ప్రాసెసింగ్, టూరిజం వంటి రంగాలపై దృష్టి పెట్టాలని సూచించారు.ఎలక్ట్రానిక్స్, ఆటోమోటివ్ అంటే ఎలక్ట్రానిక్ వస్తువులు, వాహనాలు తయారు చేసే పరిశ్రమలు.. వీటితో పాటు బ్లూ ఎకానమీ, రోబోటిక్స్, లైఫ్ సైన్సెస్, డేటా సెంటర్లు, లాజిస్టిక్స్, ఏఐ వంటి వాటిపై కూడా దృష్టి పెట్టాల్సి ఉంటుందని సూచనలు చేశారు. థీమ్ ఆధారిత పర్యాటకాన్ని అభివృద్ధి చేయడం.. నైపుణ్యాభివృద్ధి కూడా అవసరమన్నారు. పరిశ్రమల సమస్యలను పరిష్కరించడానికి ఒక ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేయాలంటున్నారు. చంద్రబాబు ప్రతిపాదించిన పీ4 విధానం రాష్ట్ర అభివృద్ధికి చాలా ఉపయోగపడుతుందని.. ఇలాంటి మంచి ఆలోచనలను రాష్ట్రం వెంటనే తీసుకోవాల్నారు. 'ఆంధ్రప్రదేశ్ మెడికల్ టెక్నాలజీ జోన్ (ఏఎంటీజెడ్) ఆలోచనను ముందుకు తీసుకెళ్లాలి. లైఫ్‌సైన్సెస్, టెక్నాలజీ రంగాల్లో మంచి అవకాశాలను అందుకోవడానికి ప్రపంచ స్థాయి సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్‌ను ఏర్పాటు చేయాలి. సెమీకండక్టర్లు, ఫ్యాబ్స్, డిస్‌ప్లే యూనిట్‌లు, ఎనర్జీ స్టోరేజ్, సోలార్ సెల్స్ వంటి ఆధునిక ఎలక్ట్రానిక్ వస్తువుల తయారీ పరిశ్రమలను నెలకొల్పడంపై శ్రద్ధ పెట్టాలి. అప్పులు అభివృద్ధికి అడ్డు రాకుండా చూసుకోవాలి. ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులకు అనేక అవకాశాలు ఉన్నాయి. వ్యవసాయం, ఎలక్ట్రానిక్స్, జీవశాస్త్ర సాంకేతికత, లాజిస్టిక్స్, ఏరోస్పేస్, డిఫెన్స్, నీలి ఆర్థిక వ్యవస్థ వంటి రంగాల్లో పెట్టుబడులు పెట్టవచ్చు' అంటున్నారు. మరి ఏపీ ప్రభుత్వం హైటెక్ సిటీ ఏర్పాటు సూచనపై ఎలా స్పందిస్తుందన్నది చూడాలి.

# వేటు పడాల్సిందే

-మొదటిపేజీ తరువాయి

సస్పెండ్ చేస్తూ తీసుకున్న నిర్ణయం కూడా సంచలనంగా మారింది. హిందూపురం నియోజకవర్గంలో టీడీపీ బలంగా ఉంది. అక్కడ వైసీపీ నేతలు నవీన్ నిశ్చల్ , వేణుగోపాల్ రెడ్డిని పార్టీ నుంచి సస్పెండ్ చేశారు. హిందూపురం వైసీపీ సీనియర్ నేతలు నవీన్ నిశ్చల్, కొండూరు వేణుగోపాల్ రెడ్డిని పార్టీ నుంచి సస్పెండ్ చేస్తూ ఆ పార్టీ కేంద్ర కార్యాలయం ప్రకటన విడుదల చేసింది. పార్టీకి వ్యతిరేకంగా పని చేస్తున్నారన్న ఫిర్యాదులపై పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలతో క్రమశిక్షణా చర్యలు తీసుకున్నట్లు పేర్కొంది. సీనియర్ నేతల సస్పెన్షన్ జిల్లా రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది. నిజానికి ఇద్దరినీ పిలిచి జగన్ మాట్లాడవచ్చు. కానీ అలాంటిదేమీ లేకుండానే మాటల్లేవు.. మాట్లాడుకోడాల్లేవ్.. అన్న రీతిలో సస్పెన్షన్ వేటు వేయడం జిల్లాలోనే కాదు రాష్ట్రంలోని వైసీపీలోనూ హాట్ టాపిక్ గా మారింది. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కీలక నిర్ణయం తీసుకున్నారు. వైసీపీకి చెందిన ఇద్దరు కీలక నేతలను పార్టీ నుంచి సస్పెండ్ చేశారు. శ్రీసత్యసాయి జిల్లా హిందూపురం నియోజకవర్గానికి చెందిన వైసీపీ కీలక నేతలు నవీన్ నిశ్చల్, కొండూరు వేణుగోపాల్ రెడ్డిని వైసీపీ సస్పెండ్ చేసింది. పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడ్డారని.. క్రమశిక్షణావళిని ఉల్లంఘించారనే ఆరోపణలు రావటంతో వైసీపీ ఈ నిర్ణయం తీసుకుంది. వైసీపీ క్రమశిక్షణా కమిటీ సిఫార్సుల మేరకు వైఎస్ జగన్ నవీన్ నిశ్చల్, కొండూరు వేణుగోపాల్ రెడ్డిని పార్టీ నుంచి సస్పెండ్ చేశారు.అయితే 2029 ఎన్నికల్లో హిందూపురం వైసీపీ అభ్యర్థిగా తనకే టికెట్ వస్తుందని ఇటీవల జరిగిన ఓ కార్యక్రమంలో నవీన్ నిశ్చల్ బహిరంగ ప్రకటన చేశారు. నవీన్ నిశ్చల్ బహిరంగ ప్రకటనపై వైసీపీలోని మరోవర్గమైన దీపిక వర్గం అసంతృప్తి గురైనట్లు తెలిసింది. దీనిపై ప్రస్తుతం హిందూపురం నియోజకవర్గం వైసీపీ ఇంఛార్జిగా ఉన్న దీపిక ఫిర్యాదుతోనే నవీన్ నిశ్చల్ మీద సస్పెన్షన్ వేటు వేసినట్లు సమాచారం. 2024 ఎన్నికల్లో హిందూపురం అసెంబ్లీ నియోజకవర్గం నుంచి టీడీపీ నుంచి నందమూరి బాలకృష్ణ, వైసీపీ నుంచి దీపిక పోటీ చేయగా.. బాలయ్య వరుసగా మూడోసారి గెలుపొంది, హ్యాట్రిక్ కొట్టారు. అయితే నవీన్ నిశ్చల్, వేణుగోపాల్ రెడ్డి చాలా ఏళ్లుగా వైసీపీలో కొనసాగుతున్నారు. నవీన్ నిశ్చల్ హిందూపురంలో బలమైన నేతగా గుర్తింపు పొందారు. అలాంటి వ్యక్తిని సస్పెండ్ చేయటం ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారిందిపార్టీ వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే ఊరుకునేది లేదన్న హెచ్చరికలను జగన్ జారీ చేసినట్లయింది. అనేక జిల్లాల్లో వైసీపీ నేతలు అధికార టీడీపీ, జనసేన నేతల్లో కలిసిపోయి తమ వ్యాపారాలను నిర్వహించుకుంటూ పార్టీ కార్యక్రమాలను పక్కన పెడుతున్నారని తెలిసింది. రాయలసీమలోనే కాకుండా కోస్తాంధ్ర, ఉత్తరాంధ్ర జిల్లాల్లో సయితం వైసీపీ నేతలు అధికార పార్టీ నేతలతో కలసి పోయి పార్టీ పిలుపు నిచ్చిన కార్యక్రమాలను చేయడం లేదన్న నివేదికలు అందుతుండటంతో ఇక స్పేర్ చేస్తే పార్టీకి ఇబ్బంది కలుగుతుందని భావించిన జగన్ యాక్షన్ కు దిగినట్లు తెలిసింది. అందులో భాగంగానే ఇకపై పార్టీ కోసం పనిచేయని వారిని, పార్టీ లైన్ కు వ్యతిరేకంగా పనిచేసిన వారిని తొలగించాలని జగన్ తీసుకున్న నిర్ణయం సంచలనమే కదా? ఇంకా ఎవరిపై వేటు పడుతుందోనన్న టెన్షన్ వైసీపీ నేతల్లో నెలకొంది

## గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీగా ఏపీ

-మొదటిపేజీ తరువాయి

అవకాశాల గురించి సీఎం చర్చించారు. ఈ సదస్సుకు కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, నీతి ఆయోగ్ సభ్యుడు వీకే సారస్వత్, సీఎస్ విజయానంద్, ఇంధన రంగానికి చెందిన వివిధ కంపెనీల ప్రతినిధులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు ప్రసంగించారు.

**దేశంలో విద్యుత్ సంస్కరణలని తొలిసారి ప్రారంభించా..**

'విద్యుత్ సంస్కరణలని దేశంలో తొలిసారి ప్రారంభించింది నేనే. సంస్కరణలు అమలు చేసిన కారణంగా అప్పట్లో అధికారం కోల్పోయాను. ఎనర్జీ తయారీ ఖర్చును ఎలా తగ్గించాలని ఆలోచిస్తున్నాం. తక్కువ ఖర్చుతో హరిత విద్యుత్ తయారీ, స్టోరేజ్‌పై దృష్టి సారించాం. విద్యుత్ తయారీ సంస్థలు ఈ విషయంపై పరిశోధనలు చేయాలి. ఏపీ ఇలాంటి పరిశోధనలు, ఆవిష్కరణలకు కేంద్ర బిందువు కావాలి. కేంద్రం కూడా గ్రీన్ హైడ్రోజన్‌కు అత్యధిక ప్రాధాన్యం ఇస్తోంది. 500 గిగావాట్ల హరిత విద్యుత్ తయారీ చేయాలని ప్రధానమంత్రి నరేంద్రమోదీ లక్ష్యంగా నిర్దేశించారు. నీతి అయోగ్ కూడా దీనిపై దృష్టి సారించింది. మీ అందరికీ బెస్ట్ ప్లేస్ ఏపీలోనే ఉంది.. కాబట్టి మీరు అందరూ ముందుకు రావాలి' అని సీఎం చంద్రబాబు సూచించారు.

## 'కూటమి నాయకుల అరాచకాలను ప్రశ్నించాలి'

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా: కూటమి ప్రభుత్వంలోని నాయకుల అరాచకాల్ని ప్రశ్నించాలని వైఎస్సార్‌సీపీ ఉభయ గోదావరి జిల్లాల రీజనల్ కో ఆర్డినేటర్ బొత్స సత్యనారాయణ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలు అమలుచేస్తున్న సమయంలో ప్రతిపక్షమే ప్రజల గొంతుగా మారుతుందదన్నారు. 'కూటమి నాయకుల అరాచకాలను ప్రశ్నించాలి. రాష్ట్రంలో రైతుల పరిస్థితి దయనియంగా ఉంది. చంద్రబాబు వంద అబద్ధాలు చెపితే... లోకేష్ 200 అబద్ధాలు చెబుతున్నాడు. గతంలో స్మార్ట్ మీటర్లు పెడితే పగలగొట్టాలని చెప్పిన లోకేష్ ఇప్పుడు అదే మీటర్లు పెట్టడం ఎంతవరకు సమంజసం. మా నాయకుడు ఉద్దేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లే ప్రయత్నం చేస్తున్నాం' అని బొత్స తెలిపారు. వైఎస్సార్‌సీపీ మండపేట కో ఆర్డినేటర్ తోట త్రిమూర్తులు మాట్లాడుతూ.. 'చంద్రబాబుది ఏరు దాటక తెప్ప తగలేసే పద్ధతి. ఇచ్చిన హామీల్లో ఏ ఒక్కటి నిలబెట్టుకోలేకపోయారు. 1,80, వేల ఇళ్ళు పెడతామని చెప్పి ఒక్క ఇల్లు కూడా కట్టలేకపోయారు. చంద్రబాబు ఒక్క హామీ కూడా నిలబెట్టు కోకుండా ప్రజలను అన్ని రకాలుగా మోసం చేశారు.' అని మండిపడ్డారు.

## ఉప్పాడలో తీరప్రాంత
## కోత సమస్యకు శాశ్వత పరిష్కారం

-మొదటిపేజీ తరువాయి


రూ.323 కోట్లతో రక్షణ నిర్మాణాల విషయాన్ని ఎన్‌డీఆర్ఎఫ్ పరిశీలిస్తోందన్నారు. "కాకినాడ ప్రజల ఆకాంక్షలను కేంద్ర హెూంమంత్రి అమిత్ షా గుర్తిస్తారని విశ్వసిస్తున్నా. ఏటా కోత వల్ల 12 మీటర్ల వరకు నష్టం వాటిల్లుతోంది. తీరప్రాంత గ్రామాలు, మత్స్యకారుల ఇళ్లు తీవ్రంగా ప్రభావితమయ్యాయి." అని పవన్ పేర్కొన్నారు.

## స్థానిక సంస్థల నిధులు వారికే.. ప్రభుత్వం వాడుకోదు

-మొదటిపేజీ తరువాయి

చర్యలు చేపట్టిందన్నారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్‌ను ఇంటింటికీ వెళ్లి అధికారులు పంపిణీ చేశారని.. వాలెంటరీ వ్యవస్థ లేకుండానే అమలు చేశారని చెప్పుకొచ్చారు. జలజీవన్ మిషన్ కింద రూ.28వేల కోట్లు కేంద్రం ఇస్తామంటే, కనీసం రూ.2వేల కోట్లు కూడా గత ప్రభుత్వం వినియోగించుకోలేదని విమర్శించారు. తల్లికి వందనం కింద నిధులను తల్లి అకౌంట్‌లో జమ చేశామని చెప్పుకొచ్చారు. మంత్రి లోకేష్ చిత్తశుద్ధిగా పథకం అమలు చేసిన తీరును అందరూ అభినందిస్తూ జెడ్పీ మీటింగ్‌లో తీర్మానం చేశామన్నారు. నాడు-నేడులో భాగంగా జిల్లాలో అసంపూర్తిగా నిలిచిన పాఠశాలల భవనాలను పూర్తి చేస్తామని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి పేర్కొన్నారు.

## మంత్రుల పనితీరుపై అసంతృప్తి



**విజయవాడ :** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇటీవల చేసిన హెచ్చరికలు మంత్రులపైన బాగానే పనిచేస్తున్నట్లు కనిపిస్తుంది. మంత్రులు యాక్టివ్ అయ్యారు. ఇటీవల జరిగిన మంత్రి వర్గ సమావేశంలో మంత్రులు యాక్టివ్ గా లేకపోతే కొత్త వారు వస్తారని చేసిన హెచ్చరికలతో అమాత్యులు పరుగులు పెడుతున్నారు. మొన్నటి వరకూ అనావృష్టి ఇప్పుడు అతి వృష్టిలా మారిందన్న కామెంట్స్ సోషల్ మీడియాలో వినిపిస్తున్నాయి. విపక్షాలు చేసే విమర్శలకు సరైన సమాధానం చెప్పడం లేదని, కౌంటర్ ఇవ్వడానికి కూడా సమయం లేదా? అని మంత్రులను చంద్రబాబు ప్రశ్నించడంతో ఇక వేగంగా రియాక్ట్ అవుతున్నారు అమాత్యులు. చంద్రబాబు హెచ్చరికలతో తమ పదవి ఎక్కడ ఊడుతుందేమోనన్న భయం వారిని పరుగులు పెట్టిస్తుంది. జగన్ మీడియా సమావేశం తర్వాత... నిన్న వైసీపీ అధినేత వైఎస్ జగన్ అలా మీడియా సమావేశం పెట్టి ప్రభుత్వంపై విమర్శలు, హామీలు అమలు చేయలేదని, అధికారులకు, చంద్రబాబు వార్నింగ్ లు ఇస్తూ చేయడంపై వెనువెంటనే మంత్రులు రియాక్ట్ అయ్యారు. పోటీ పడి మరీ మీడియా సమావేశాలు పెట్టి జగన్ ను ఒక ఆటాడుకున్నారు. ఒకరు కాదు ఇద్దరు కాదు దాదాపు మంత్రులు ఎక్కడ పర్యటనలో ఉన్నప్పటికీ కొందరు హడావిడిగా అమరావతికి వచ్చి పార్టీ కేంద్ర కార్యాలయంలో మీడియా సమావేశాలు పెడితే మరికొందరు తమ జిల్లా కేంద్రం నుంచి మీడియా సమావేశం ఏర్పాటు చేసి జగన్ విమర్శలను తిప్పికొట్టే ప్రయత్నం చేశారు. ఇందుకోసం జగన్ మీడియా సమావేశాన్ని మొత్తం చూసి అందులో ప్రభుత్వంపైనా, చంద్రబాబుపైన చేసిన విమర్శలను ఖండించార. అయితే మంత్రుల విషయంలో ఇప్పటికే ఒక నిర్ణయానికి వచ్చిన చంద్రబాబు వారికి ఉద్వాసన తప్పదని మాత్రం పార్టీ వర్గాలు చెబుతున్నాయి. పార్టీలో అత్యధిక మంది గెలవడంతో అందరికీ అవకాశం ఇవ్వాల్సి ఉంటుందని, అందులో భాగంగా ఖచ్చితంగా మంత్రివర్గ విస్తరణ జరుపుతారని అంటున్నారు. అయితే అది ఎప్పుడనేది ఇప్పుడు చెప్పలేకపోయినా రెండేళ్లు కూటమి ప్రభుత్వం ఏర్పాటయిన తర్వాత మంత్రి వర్గ విస్తరణ చేస్తారా? లేదా ముందుగానే చేపడతారా? అన్నది మాత్రం తెలియక అమాత్యులు ఆందోళనలోనే ఉన్నారు. మూడు రోజుల క్రితం చంద్రబాబు రాజ్ భవన్ కు వెళ్లి గవర్నర్ ను కలిశారు. మర్యాదపూర్వకంగానే గవర్నర్ ను కలిసినా విస్తరణకు సంబంధించి అన్న అనుమానంతో మంత్రులు ఒకింత ఆందోళనకు గురయ్యారని తెలిసింది. కేవలం ప్రతిపక్ష పార్టీ విమర్శలకు మాత్రమే కౌంటర్ ఇచ్చి ఊరుకుంటే సరిపోదంటున్నారు. మంత్రుల బాధ్యతలు చాలా ఉన్నాయి. శాఖలపై పట్టు సంపాదించుకోవడంతో పాటు నిరంతరం ప్రజల్లో తిరుగుతూ తమ శాఖకు సంబంధించిన నిధులు ఏమేం ఖర్చు పెట్టారు? ప్రభుత్వం ఇప్పటి వరకూ ఏడాది కాలంలో చేసిన మంచిపనులు, అమలు చేసిన సంక్షేమ కార్యక్రమాలను కూడా వివరించాలి. దీనికి తోడు ముఖ్యమైనది కార్యర్తలను కలుపుకుని పోవడంతో పాటు తమకు కేటాయించిన జిల్లాల్లో కూటమి పార్టీలు, తెలుగుదేశం పార్టీ నేతల మధ్య విభేదాలను పరిష్కరించడంలో విఫలమవ్వడాన్ని కూడా చంద్రబాబు పరిగణనలోకి తీసుకుని మంత్రివర్గం నుంచి తప్పించే అవకాశాలున్నాయంటున్నారు. అందుకే మంత్రులు కేవలం కౌంటర్లు మాత్రమే కాదు...కాంట్రావర్సీ లు లేకుండా చేయడంలో కూడా సత్తా చూపాల్సి ఉంటుందట.


# మున్సిపల్ ఇంజనీరింగ్ సిబ్బంది సమస్యలు పరిష్కరించాలి

**చింతలపూడి (మీ వార్త విలేకరి)**రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నటువంటి వేలాది మంది ఇంజనీరింగ్ సిబ్బంది ( వాటర్ వర్క్స్, పంప్ ఆపరేటర్స్, విద్యుత్ లైటింగ్ వ్యవస్థ మరియు ఇంజనీరింగ్ వ్యవస్థలలో) అనేక రకాల పనిచేస్తున్న కార్మికులకు గత ప్రభుత్వం ప్రభుత్వం సమ్మె సందర్భంగా ఇచ్చినటువంటి హామీలను నేటి వరకు అమలు చేయకపోవడానికి, జీవో నెంబర్ 36 ప్రకారం వేతనాలు అన్ స్కిల్డు స్కిల్డు కార్మికులకు జీతాలు చెల్లించకపోవడం, గత ప్రభుత్వం విధించినటువంటి మంత్రుల కమిటీ నిర్ణయాలను నేటి వరకు అమలు చేయకపోవడానికి నిరసనగా 12వ తేదీ అర్ధరాత్రి నుండి రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులు అనేక చోట్ల సమ్మె బాట పట్టారని ప్రభుత్వం మొండి వైఖరితో సమ్మెను పరిష్కరించవలసింది పోయి మొండిగా వ్యవహరిస్తుందని దీనికి నిరసనగా గత రెండు రోజుల నుండి చింతలపూడి వాటర్ వర్క్ సిబ్బంది నల్ల రిబ్బన్లు ధరించి ధరించి నిరసన తెలియజేస్తున్నామని ప్రభుత్వం మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికుల సమస్య పరిష్కరించకుంటే రాష్ట్రవ్యాప్తంగా సమ్మె చేస్తున్న మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులకు మద్దతుగా తాము



కూడా సమ్మెలోకి వెళ్తామని ఏపీ మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ ఫెడరేషన్. సిఐటియు. చింతలపూడి యూనిట్ అధ్యక్ష కార్యదర్శులు. నాగరాజు, విజయ రాజు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సమ్మెలోకి వెళ్ళినట్లయితే ప్రజలకు గల అసౌకర్యానికి ప్రభుత్వానిదే బాధ్యత అవుతుందని గత రెండు సంవత్సరాల కాలం నుండి ప్రభుత్వానికి మొరపెట్టుకున్న తమ సమస్యలు పరిష్కారం అవ్వట్లేదు అని యూనియన్ నాయకులు ఎస్ డి సలీం, సత్యం, నాగరాజు, మనోహర్ తదితరులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# పెడన టౌన్ సపరిపాలనలో తొలి అడుగు





**పెడన ఎమ్మెల్యే కాగిత టి డి పి రాష్ట్ర ఉపాధ్యక్షులు బూరగడ్డ**

**(పెడన మీ వార్త విలేఖరి జులై 18)** పెడన టౌన్ 20,21వ వార్డుల నందు "సుపరిపాలనలో తొలి అడుగు - ఇంటింటికి తెలుగుదేశం" కార్యక్రమంలో పాల్గొన పెడన శాసనసభ్యులు శ్రీ కాగిత కృష్ణ ప్రసాద్ గారు మరియు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీ బూరగడ్డ వేదవ్యాస్ ఈ సందర్భంగా ఏడాది కాలంలో అందచేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులు తెలుపుతూ ఇంటింటికీ కర పత్రాలను పంపిణీ చేయడం జరిగింది అధికారంలోకి రాగానే ఇచ్చిన మాటకు కట్టుబడి ఎన్టీఆర్ భరోసా పింఛన్ ను రూ.7,000 లు ఇచ్చిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారిది. అలాగే పింఛన్ ను పెంచి, పేద కుటుంబాలకు ఇంటి పెద్ద కొడుకుగా చంద్రబాబు గారు అండగా నిలిచారు. "సుపరిపాలనలో తొలి అడుగు - ఇంటింటికి తెలుగుదేశం" కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంట్లో ఆత్మీయ స్వాగతం లభించింది. ప్రజాప్రభుత్వ పాలనపై ప్రజలు పూర్తి సంతృప్తి వ్యక్తం చేయడం ఎంతో సంతోషానిచ్చింది. ఈ సందర్భంగా ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి, అందించిన సంక్షేమం గురించి వివరించడం జరిగింది. భవిష్యత్తు లో రాష్ట్ర గతిని మార్చే అభివృద్ధి ప్రణాళికలను కూడా వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అధికారులు బూత్ యూనిట్ ఇంచార్జ్ ప్రజలు తదితరులు పాల్గొన్నారు..

# అర్హులైన ప్రతి పేదవాడికి సంక్షేమం అందించడమే కూటమి ధ్యేయం






**సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో మంత్రి సుభాష్**

**చిలకలూరిపేట, జులై18( మీ వార్త ప్రతినిధి)** రాష్ట్రంలో అర్హులైన ప్రతి పేదవాడికి సంక్షేమం అందించడమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా బుధ వారం చిలకలూరిపేట లింగంగుంట్ల లో మాజీ మంత్రి ఎమ్మెల్యే పత్తిపాటి పుల్లారావు తో కలిసి ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ రాష్ట్రం అభివృద్ధి వైపు దూసుకెళుతుందని తెలియజేస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. అనంతరం మహిళలు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు.ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ సంవత్సర కాలంగా అభివృద్ధి వైపు ఆంధ్రప్రదేశ్ దూసుకు వెళుతుందని గత ప్రభుత్వం చేసిన నిర్వాకం వల్ల జరిగిన నష్టాలు అన్నిటిని భర్తీ చేసుకుంటూ,ఆర్థిక లోటుపాట్లను సరి చేసుకుంటూ ఇచ్చిన వాగ్దానాలన్నీ అమలు చేసుకుంటూ కూటమి ప్రభుత్వం ముందుకు వెళుతుందని, గ్రామాలు పట్టణాలు అభివృద్ధి ధ్యేయంగా ప్రణాళికతో వెళుతున్నామని కార్యకర్తలతో కలిసి ఇంటింటికి వెళుతున్నామని ప్రజలు సానుకూలంగా స్పందిస్తున్నారని, చెప్పినవన్నీ అమలు చేస్తున్నందుకు హర్షం వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీ నాయకులు మండల అధ్యక్ష కార్యదర్శులు బూత్ క్లస్టర్ ఇన్చార్జిలు వార్డు సభ్యులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మార్కుక్ మండల కేంద్రంలో జిల్లా కలెక్టర్ కె. హైమావతి పర్యటన

**సిద్దిపేట :** మండల కేంద్రం లో ఇందిరమ్మ ఇళ్ల గ్రౌండింగ్ ప్రక్రియను జిల్లా కలెక్టర్ కె. హైమావతి క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. 67 శాంక్షన్ 33 గ్రౌండింగ్ అయ్యాయని అధికారులు కలెక్టర్ కి తెలిపారు. ఇల్లు మొదలు పెట్టని వారితో సమావేశం ఏర్పాటు చేసి కట్టుకొని ఎడల నోటీస్ ఇవ్వాలని వేరొక లబ్ధిదారునికి ఇవ్వాలని ఎంపీడీవో కి తెలిపారు. మోదుసు రాజిరెడ్డి, లక్కరాజు బాలమనీ, ములుగు లత లబ్ధిదారుల ఇండ్లను పరిశీలించి వేగంగా నిర్మాణం పూర్తి చేస్తే అంతే త్వరగా ప్రభుత్వం మీ అకౌంట్ లో నిధులు విడుదల చేస్తుందని తెలిపారు.గ్రామంలో ఓపెన్ డ్రైనేజ్ అక్కడక్కడ మురికి కాలువల తియ్యకుండా అపరిశుభ్రంగా ఉన్నందున 2 రోజుల్లో పూర్తి పరిశుభ్రంగా చేసి అంటువ్యాధులు రాకుండా స్ప్రే చెయ్యాలని పంచాయతీ కార్యదర్శి నీ ఆదేశించారు. మండల తహసిల్దార్ కార్యాలయం లో భూ భారతి అప్లికేషన్ ప్రక్రియ గూర్చి క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. భూ భారతి అప్లికేషన్ లలో డైలీ ప్రోగ్రెస్ కనిపించాలి. ఎక్కడ ఎలాంటి సమస్యలు తలెత్తకుండా అప్లికేషన్స్ పరిష్కరించాలని ఆదేశించారు. కొత్త రేషన్ కార్డ్స్ ఎన్ని సభ్యుల చేర్చినవి ఎన్ని రేషన్ కార్డ్స్ ఉన్నాయో వివరాలను అడిగి తెలుసుకున్నారు.మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు ప్రాథమిక పాఠశాల లో మధ్యాహ్న భోజనాన్ని జిల్లా కలెక్టర్ క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.

## ముక్కొల్లు శ్రీ మహంకాళి అమ్మవారికి సారె సమర్పణ



**(పెడన మీ వార్త విలేఖరి జూలై 18)** గూడూరు మండలం ముక్కొల్లు గ్రామంలో వేంచేసియున్న శ్రీ మహంకాళి అమ్మవారికి ఆషాఢ మాసంలో సారె సమర్పించడం అనేది ఒక సాంప్రదాయ ఆచారం. ఈ ఆచారంలో భాగంగా ఈ ఆషాఢ మాసంలో అమ్మవారికి ఈ గ్రామంలో సారె సమర్పించే కార్యక్రమం ఆనవాయితీగా వస్తుంది. దీనిలో భాగంగా, మహిళలు కలిసి అమ్మ వారికి చీర, గాజులు, పసుపు, కుంకుమ, ఇతర పూజా సామాగ్రిని సమర్పిస్తారు. ఈ కార్యక్రమం ద్వారా భక్తులు అమ్మవారి అనుగ్రహం కోరుకుంటారు. అమ్మవారికి నూతన వస్త్రాలు, చీరలు, గాజులు, పసుపు, కుంకుమ, ఇతర పూజా సామాగ్రిని సమర్పించడం, నైవేద్యాలు వండి అమ్మవారికి హరతులు ఇచ్చి భక్తి శ్రద్ధలతో అమ్మవారి స్తోత్రాలు, పాటలు పాడుతూ అమ్మవారిని పూజిస్తారు.


## ఇనగండ్లలో క్షయ వ్యాధి క్యాంప్ నిర్వహణ

**సి.బెళగల్ :** క్షయ వ్యాధి నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని సి.బెలగల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ మిథున్ న్ కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం సి.బెలగల్ మండలంలోని ఇనగండ్ల గ్రామంలో టీబి ముక్త అభియాన్ కార్యక్రమంలో భాగంగా క్షయ వ్యాధి నిర్మూలన క్యాంపు నిర్వహించారు. గ్రామంలో 104 వాహనంతో వద్ద 60 సంవత్సరాలు దాటిన వృద్ధులకు బిపి, షుగర్, ఆయాసం దగ్గు లక్షణాలున్న వారికి గల్ల పరీక్షలు నిర్వహించారు. గ్రామంలో టీబీ లక్షణాలు ఉన్న వ్యక్తులకు ఉచితంగా ఆరు నెలల పాటు ఉచితంగా మందులు పంపిణీ చేసి, పోషకాహారం కోసం ప్రతినెల 1000 రూపాయల ప్రభుత్వం చెల్లిస్తుందని తెలిపారు. క్షయ అంటువ్యాధి కనుక తగు జాగ్రత్తలు తీసుకుంటే ఆరు నెలల్లోపు టీబి వ్యాధిని పూర్తిగా నయం చేయవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిబి సూపర్వైజర్ నాగమహేంద్ర, చిన్నయ్య, ఏఎన్ఎం జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్ సీఎం గా ఉన్నప్పుడు కేటీఆర్.. వేరు వేరుగా లోకేష్.. జగన్‌తో రహస్య భేటీ

**బీజేపీ డైరెక్షన్ లో ఓ ఫామ్ హౌజ్ లో భేటీ జరిగింది**

**కేటీఆర్ సమాధానం చెప్పాలని జగ్గారెడ్డి డిమాండ్**



**హైదరాబాద్ :** కేసీఆర్ సీఎం గా ఉన్నప్పుడు కేటీఆర్..వేరు వేరుగా లోకేష్..జగన్ తో రహస్య భేటీ బీజేపీ డైరెక్షన్ లో ఓ ఫామ్ హౌజ్ లో భేటీ జరిగిందని దీనిపై కేటీఆర్ సమాధానం చెప్పాలని పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి డిమాండ్ చేసారు.ఎం రేవంత్ మీలాగా సాటు మాటు మీటింగులు పెట్టడు సాటు కి సంసారం చేసిది మీరు..బురద జల్లేది మా పైనా..?అని ఆగ్రహం వ్యక్తం చేసారు. శుక్రవారం గాంధీ భవన్ లో మీడియా సమావేశం లో మాట్లాడుతూ పదేళ్లలో కెసిఆర్ సీఎం గా ఉన్నప్పుడు ఏం జరిగింది అనేది ప్రజలకు తెలుసు . అందుకే రాహుల్ గాంధీ నాయకత్వంలో కాంగ్రెస్ కి పట్టం గట్టారు. . పదేళ్లలో కేసీఆర్ సచివాలయం రాలేదు .. ప్రజల మధ్య తిరగలేదు డిల్లీకి వెళ్ళి కేంద్రాన్ని కలిసింది లేదు కేసీఆర్ . అధికారం పోయే సరికి.. షాక్ లో ఉన్నారు. పదేళ్లు రాజభోగాలు అనుభవించి... ఇప్పుడు లేకపోయేసరికి షాక్ లో ఉన్నారు . సీఎం రేవంత్..కేంద్రం తో నిధులు సమకూర్చుకోవాలి.సీఎం గా వాళ్ళ బాధ్యత వాళ్ళు నెరవేర్చడం తప్పా..? . సీఎం తో పాటు ఉత్తం..శ్రీధర్ బాబు కూడా ఉన్నారు బిఆర్ఎస్ వాళ్లకు కళ్ళు దొబ్బినయా..? అని ప్రశ్నించారు. కండ్లు కనపడటం లేదనిపిస్తుందిమీకు బాధ్యత లేదు... బరువు లేదుమాపై ప్రజలు పెట్టిన బరువు..బాధ్యతలు తీర్చే పనిలో ఉన్నాం మీరు ఫార్మ్ హౌస్ లో పడుకున్నారు అని...మమ్మల్ని కూడా ఫార్మ్ హౌస్ లో ఉండాలి అంటారా..ఏంది అని ప్రశ్నించారు.

## జోధ్‌పూర్‌కు రైలు ప్రారంభం



**హైదరాబాద్ :** హైదరాబాద్, జోధ్‌పూర్ మధ్య రోజు వారీ డైరెక్ట్ రైలును ప్రవేశపెట్టాలని కేంద్ర బొగ్గు, గనుల మంత్రి జి కిషన్ రెడ్డి చేసిన అభ్యర్థనకు రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ సానుకూలంగా స్పందించారు. ఇది జూలై 19న సాయంత్రం 5:30 గంటలకు కాచిగూడ రైల్వే స్టేషన్ నుండి ప్రారంభం కానుంది. అశ్విని వైష్ణవ్‌కు రాసిన లేఖలో హైదరాబాద్, సికింద్రాబాద్‌లలో నివసిస్తున్న ఉత్తర భారతీయ సమాజాల గణనీయమైన జనాభాకు ప్రాతినిధ్యం వహిస్తున్న హైదరాబాద్‌లోని ప్రజా సంక్షేమ సంస్థలు హైదరాబాద్, జోధ్‌పూర్ మధ్య రోజువారీ రైలు సేవను ప్రవేశపెట్టాలని కోరారు. చాలా కాలంగా ఉన్న ఈ డిమాండ్ వేలాది మందికి ? ముఖ్యంగా సీనియర్ సిటిజన్లు, విద్యార్థులు, వ్యాపార ప్రయాణికులు, కార్మికులు, యాత్రికులు డైరెక్ట్ కనెక్షన్ లేకపోవడం వల్ల గణనీయమైన ఇబ్బందులను ఎదుర్కొంటున్న వారికి చాలా ముఖ్యమైనది అని పేర్కొన్నారు.ఈ సందర్భంగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కిషన్ రెడ్డి స్పందిస్తూ.. గత రెండు దశాబ్దాలుగా హైదరాబాద్ రాజధాని నగరం నుండి ఆర్థిక, పారిశ్రామిక, సమాచార సాంకేతిక కేంద్రంగా అభివృద్ధి చెందిందని అన్నారు. పెద్ద మెట్రోపాలిటన్ ప్రాంతం, దాని విశ్వనగర స్వభావం భారతదేశం అంతటా ప్రజలు దీనిని తమ కర్మ భూమిగా మార్చుకునేలా చేశాయి. హైదరాబాద్, జోధ్‌పూర్ మధ్య కొత్త డైరెక్ట్ రైలును ఆమోదించినందుకు గౌరవనీయులైన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ జీకి హైదరాబాద్ ప్రజల తరపున నేను కృతజ్ఞతలు తెలుపుతున్నాను. ఈ సేవ వేలాది మందికి, ముఖ్యంగా హైదరాబాద్‌లోని పెద్ద రాజస్థానీ సంతతి జనాభాకు ప్రయోజనం చేకూరుస్తుంది, ప్రాంతీయ కనెక్టివిటీని పెంచుతుందని కిషన్ పేర్కొన్నారు.

# ఏజెన్సీలో అక్రమ కట్టడాలు తొలగింపు ప్రక్రియ ఎక్కడ?

**జిల్లా కలెక్టర్ మాట తప్పారెందుకు?**

**మీకు కూల్చడం కుదరకపోతే కూల్చే హక్కును మాకు కల్పించాలని ముందు నుంచే అడుగుతున్నాం.!**

**ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజా శ్రీను.**



**రాజవొమ్మంగి జులై 18(మీవార్త విలేకరి)** రంపచోడవరం నియోజకవర్గం రాజవొమ్మంగి మండలం హైకోర్టు నిబంధనల మేరకు అక్రమ కట్టడాలు తొలగింపు ప్రక్రియ ఆరు నెలల్లో ముగిస్తామని ప్రగల్బాల్ పలికిన అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ఇప్పుడు ఎందుకు అక్రమ కట్టడాలు తొలగింపు పై చర్యలు చేపట్టడం లేదని ఆదివాసి సంక్షేమ పరిషత్(274/16) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజా శ్రీను కలెక్టర్ ని మీడియా పరంగా ప్రశ్నించారు. ఆరు నెలలకు ముందు జిల్లాలోని ఆక్రమణలు తొలగింపుకు హైకోర్టు ఆదేశాల అనుసరించి అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేయడం జరిగింది. దాని అనుగుణంగా అన్ని మండలాలలో ఆక్రమణలు గుర్తించి వాటికి నోటీసులు ఇచ్చి 72 గంటల్లో వాటిని తొలగించాలని కలెక్టర్ నిబంధనలే చెప్తున్నాయి. మొదట్లో ఆక్రమణలు తొలగింపు పై హడావుడి చేసిన జిల్లా కలెక్టర్ మరియు రెవెన్యూ పంచాయతీ అధికారులు ఒక రెండు మూడు మండల కేంద్రాల్లో తూతూ మంత్రంగా ఆక్రమణలకు తొలగించి చేతులు దులుపుకున్నారని దీనిపై ఆదివాసి సంక్షేమ పరిషత్తు ప్రశ్నించగా ఆక్రమణలు తొలగింపు ప్రక్రియ ఆగలేదని, వదంతులు నమ్మవద్దని స్వయంగా జిల్లా కలెక్టర్ మీడియా పరంగా ప్రకటించి ఉన్నారు అని మరి ఆ వాగ్దానాలు ఏమయ్యాయి కలెక్టర్ ని ఆయన ప్రశ్నించారు. రాజకీయ ఒత్తిళ్లకు , గిరిజనయేతరుల ఒత్తిళ్లకు తలొగ్గి గౌరవ న్యాయస్థానం ఉత్తర్వులను రెవెన్యూ పంచాయతీ అధికారులు గాలికి వదిలేసారని అయినా విమర్శించారు. అక్రమ కట్టడాలు అధికారులకు కేవలం మారేడుమిల్లి రంపచోడవరం అరకు ప్రాంతాల్లోనే కనిపించాయా మరి మిగిలిన ప్రాంతంలో ఆక్రమణలు లేవా అని ఆయన ప్రశ్నించారు. మిగిలిన ఏజెన్సీ ప్రాంతంలో నుండి అధికారులకు ఎంత మొత్తంలో ముడుపులు అందాయో అని ఆయన ఆరోపించారు. చింతూరు దేవీపట్నం అడ్డతీగల వైరామవరం రాజవొమ్మంగి పాడేరు పెద్దబయలు అనంతగిరి తోపాటు మిగిలిన ఏజెన్సీ మండలాల్లో కూడా అధికారులు నోటీసులు ఇచ్చినట్లు సంక్షేమ పరిషత్ దృష్టిలో ఉందని, మరి వారికి నోటీసులు ఇచ్చి నెలలు గడుస్తున్న ఆయా ప్రాంతాల్లో ఆక్రమణలు తొలగింపు ప్రక్రియ ఎందుకు మొదలు కాలేదు అని ఆయన ప్రశ్నించారు. ఆదివాసి సంక్షేమ పరిషత్ గతంలోనే అధికారులు మొరపెట్టుకుందని మీరు తొలగించకపోతే మాకు అధికారికంగా ఆదేశాలు కల్పించాలని ఆదివాసులతోటే స్వయంగా ఆక్రమణలన్నీ కూల్చివేస్తామని తెలియజేసినట్లు ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. మా ఫిర్యాదులు రెవెన్యూ పంచాయతీ అధికారులకు వరంగల్ మారాయని మా ఫిర్యాదులను ఆధారంగా చేసుకొని ఆక్రమణదారుల నుంచి సొమ్ములు వసూలు చేసుకుంటున్నారని ఇది బహిరంగ రహస్యమేనని ఇందులో ఆధారాలు లేనంత మాత్రాన ముడుపులు ముట్టి ముట్టనట్లు కాదని ఆయన ఆరోపించారు. చట్టాన్ని అమలు చేయాల్సినటువంటి అధికారులు తమ మాటలను విస్మరించి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుంటే ఇక ఏజెన్సీలో 1/70 చట్టం ఎలా అమలు అవుతుందని, ఏజెన్సీలోకి నాన్ ట్రైబల్ వలసలు ఎలా ఆగుతాయని ఆయన అన్నారు. గత వారం రోజుల నుంచి రాజువొమ్మంగి మండలంలో కొత్త అక్రమ కట్టడాలు మొదలైనాయి అని ఆయన తెలియజేశారు. రాజవొమ్మంగితోపాటు చాలా చోట్ల మళ్లీ కొత్తగా అక్రమ కట్టడాలు నిర్మాణాలు మొదలయ్యాయని ఇది కేవలం అధికారుల నిర్లక్ష్య వైఖరి చేతకానితనం అవినీతి వల్లనే అని ఆయన మండిపడ్డారు. ఇప్పటికే న్యాయస్థానం ఉత్తర్వులను ధిక్కరిస్తున్న అధికారులపై గిరిజన సంక్షేమ శాఖ కమిషనర్ కి అలాగే గిరిజన సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ వారికి మరియు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వారికి ఫిర్యాదు చేసినట్లు ఆయన తెలియజేశారు. వారు కూడా దీనిపై స్పందించుకుంటే కచ్చితంగా అందరికీ న్యాయ పోరాటం ద్వారా బుద్ధి చెబుతామని హెచ్చరించారు. ఆదివాసులు కూడా బాధ్యతగా వ్యవహరించకుంటే అధికారులు నిర్లక్ష్యం ఇలాగే మూడు పువ్వులు ఆరు కాయల్లాగా వర్ధిల్లుతుందని, అధికారుల నిర్లక్ష్యానికి సరైన బుద్ధి చెప్పాలి అంటే ఆదివాసులు పిడికిలెత్తి ఉద్యమంలో కలిసి రావాలని ఆయన పిలుపునిచ్చారు. చట్టాల అమలుకై ఉద్యమంచకపోతే హక్కులు దక్కవని ఆదివాసులకు తెలియజేశారు.

# శాకంబరి దేవి గా దర్శనమిచ్చిన గద్దె లో దుర్గ అమ్మవారు





**తూర్పుగోదావరి జిల్లా గోకవరం మండలం జూలై 18 ( మీ వార్త విలేకర్ )** రకరకాల కాయగూరలు పళ్ళ రకాలతో అమ్మవారిని ఆషాడమాసంలో అమ్మవారిని శాకంబరీ దేవిగా అలంకారం శ్రీ వీరభద్రుని గద్దె మరియు కనకదుర్గ అమ్మవారి ఆలయంలోని శ్రీ కనక దుర్గ అమ్మవారు శుక్రవారం శాకంబరీ దేవి అలంకారంలో దర్శనమిచ్చారు. ఆర్యవైశ్య మహిళలసంఘముచే గ్రామస్తుల సహకారం తో రకరకాల కూరగాయల మరియు పండ్ల రకాలతో అమ్మవారిని ఆలయంలో అలంకరించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు కృష్ణ శర్మ మాట్లాడుతూ ఆషాడమాసంలో రక రకాల కాయగూరలతో అలంకరించి అమ్మవారిని దర్శించుకోవడం వలన వర్షాలు బాగా పడి పంటలు బాగా పండి ప్రజలు సుఖశాంతులతో ఉంటారనే నమ్మకంతో ప్రతి సంవత్సరం అమ్మవారిని రకరకాల కూరగాయలు పండ్లు రకాల తో అలంకరించడం జరుగుతుందన్నారు. అమ్మగారు మహిమగల తల్లిని ఇక్కడ వీరభద్రుడు వెలసి ఉండటం వలన ఏమి కోరుకుంటే జరుగుతుందనే భక్తుల ప్రగాఢ నమ్మకం అని మహిళలు తెలిపారు తెల్లవారుజాము నుండే అమ్మవారిని భక్తులు దర్శించుకుని పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో వచ్చిన భక్తులకు ప్రసాద వితరణ ఏర్పాటు చేశారు

# గురుకులపాఠశాలకు మౌలిక వసతులు కల్పించాలని మంత్రికి వినతి పత్రం అందజేసిన కోరుకొండ జాన్



**పి గన్నవరం (మీ వార్త ప్రతినిధి)** డా బిఆర్ అంబేద్కర్ కోనసీమజిల్లా పి గన్నవరం మండల నరేంద్రపురం గురుకులపాఠశాలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రివర్యులు డా, డోల బాల వీరాంజనేయ స్వామి అమలాపురం పార్లమెంట్ సభ్యులు గంటి హరీష్ మాధురి ఉమ్మడి తూర్పుగోదావరిజిల్లా జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ నామన రాంబాబు, పాఠశాలను సందర్శించిచారు. ఈ సందర్భంగా మమత స్వచ్ఛంద సేవా సమితి వ్యవస్థాక అద్యక్షులు డాక్టర్ కోరుకొండ జాన్ పాఠశాలలో విద్యార్థులకు ఇబ్బందిగా ఉన్న సమస్యలు ప్రదానంగా వంటశాల ప్రక్కన మురుగు వాడకం నీరు గంజి నీళ్లు వెళ్లే మార్గం లేక ప్రక్కనే నిల్వ ఉండి దుర్వాసన వస్తుందని ఈగలు దోమలు చాలా ఎక్కవగా ఉన్నాయని మురుగు నీరు వెళ్లేందుకు పైపు లైను ద్వారా దగ్గరలో ఉన్న మురుగు కాలువకు మల్లించాలని పాఠశాల భవనములు చుట్టూ ఉన్న ప్రహరీగోడ ఎత్తు పెంచాలని పిల్లలు ఆడుకోవడానికి గ్రౌండ్ బాగుచేయించి అనువైన వాతావరణం కల్పించాలని ఇంటర్ పదవ తరగతి విద్యార్థులకు మంచాలు ఏర్పాటు దోమల మెస్ లు మరియు ప్యాన్ లు ఏర్పాటు చేయాలని పాఠశాల ఆవరణలో బారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాబిఆర్ అంబేద్కర్ నిలువెత్తు విగ్రహం ఏర్పాటు చేయాలని మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి ఎంపి హరీష్ మాధురికి కోరుకొండ జాన్ వినతి పత్రం అందజేసారు, వినతి పత్రం పరిశీలించిన మంతి అన్ని సమస్యలు త్వరలో పరిష్కారిస్తామని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో డిసిఒ శైలజ ఎస్సీ కార్పొరేషన్ ఈడి సత్యవతి తహసీల్దారు పల్లవి ప్రిన్సిపాల్ వేణు ఊండ్రు శ్రీరామారావు నక్కా సునీల్ సంసాని పెద్దిరాజు నక్కా వీరవెంకటసత్యనారాయణపలువురు నాయకులు పాల్గొన్నారు

## బురుగులమ్మ అమ్మ వారికి ఆషాఢ మాసం సారే సమర్పణ



**అంబాజీపేట జూలై 18 (మీ వార్త విలేఖరి)** డాక్టర్ బి ర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాల పుల్లేటికుర్రు గ్రామంలో శ్రీ బురుగులమ్మ వారికి ఆషాఢ మాసం సారే సమర్పించారు. ఈ కార్యక్రమం సమరత సేవ ఫౌండేషన్ ఆలయ కమిటీ సమూహణ హారతి సభ్యులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జల్లి బాలరాజు ఉప సర్పంచ్ వీర రవి కాగితం రాజీవ్ ప్రసాద్ స్థానిక నాయకులు గ్రామ పెద్దలు అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకుని సానిమీడి పసుపు కుంకుమ సారేలు అమ్మవారికి సమర్పించారు.


## ఎంపీపీఎస్ స్కూల్ మరమ్మత్తులు చేపట్టాలని జె కె సి టి ట్రస్ట్ చైర్మన్ కి వినతిపత్రం అందజేత ,

**స్థానిక యం.పి.టి.సి వేక రాజ్ కుమార్**



**చింతూరు,జూలై 18 మీ వార్తప్రతినిధి :** చింతూరు మండలం గంగన్నమెట్ట గ్రామంలో ఎంపీపీఎస్ పాఠశాల నిర్మించి 30 సంవత్సరాలు పైబడినది,ప్రస్తుతం ఆ పాఠశాల చిన్న వర్షానికి కూడా కురుస్తుంది.ప్రస్తుత పరిస్థితి లో పిల్లలు చదువుకోవడానికి చాలా ఇబ్బందులు పడుతున్నారు చిన్న పాటి వర్షం వస్తే విద్యార్థులని ఒక మూలన అందరిని నించోపెట్టాల్సి వస్తుంది.ఈ పరిస్థితి లో విద్యార్థులు చదుకోవడానికి ఉపాధ్యాయులు పాఠాలు చెప్పడానికి పాఠశాల రికార్డ్స్.ఎక్విప్మెంట్సుతడిచిపోతుంది.ఇలా చాలా ఇబ్బందులు పడుతున్నారు. స్థానిక యం.పి.టి.సి వేక రాజ్ కుమార్ ఆధ్వర్యంలో జెకెసిటి ట్రస్ట్ చైర్మన్.ఆయుర్వేద డాక్టర్. జమల్ ఖాన్ కలిసి సమస్య గురించి వివరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దానికి మేము ట్రస్ట్ తరుపున నేను మరమత్తులు చెయిస్తాను అని సానుకూలంగా స్పందించారు. అదేవిధంగా ఐటీడీఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ దృష్టికి కూడా తీసుకెళ్లి మాకు శాశ్వతంగా పాఠశాల భవనం త్వరగా మంజూరు చేసి నిర్మించాలి అని చూచించడం జరిగింది.ఈ కార్యక్రమంలో వేక రాజ్ కుమార్ ఎంపీటీసీ.వేక లెనిన్.వేక ప్రసాద్ సర్పంచ్ సోడి సాయికుమార్ గ్రామస్తులు పాల్గొన్నారు,

## సొసైటీ చైర్మన్ గాజింగం సత్తిబాబును మర్యాదపూర్వకంగా కలిసిన గోకవరం జర్నలిస్ట్ అసోసియేషన్ సభ్యులు



**గోకవరం, జులై 18 :** ఇటీవల గోకవరం సొసైటీ చైర్మన్ గా పదవీ బాధ్యతలు చేపట్టిన గాజింగం సత్తిబాబును గోకవరం జర్నలిస్టు అసోసియేషన్ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. అసోసియేషన్ సభ్యులు సత్తిబాబుకు పుష్పగుచ్ఛం అందించి శాలువా కప్పి సత్కరించారు.అసోసియేషన్ అభివృద్ధికి, సభ్యులకు అన్నివిధాలా సహకరిస్తానని ఈ సందర్భంగా సొసైటీ చైర్మన్ సత్తిబాబు హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు ప్రెసిడెంట్ నక్కరామరాజు, సెక్రెటరీ మహిపాల పాండు, యలమల గణేష్, కప్పల రామకృష్ణ, కొండ్రపు శ్రీనివాసరావు, సుంకర నాగబాబు, మడకం కుమార స్వామి, పాల్గొన్నారు

## ఆషాఢ అమావాస్య సందర్భంగా శ్రీశ్రీశ్రీ చౌడేశ్వరి అమ్మవారి బోనాల జాతర పండుగ




**(ఆంధ్రప్రదేశ్ మీ వార్త విలేఖరి జూలై 18)** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాంగ సంక్షేమ సంఘం అమరావతి దేవాంగ సంక్షేమ సంఘం సంయుక్తంగా నిర్వహించు 24/7/25 గురువారం ఆషాడ అమావాస్య శ్రీశ్రీశ్రీ రామలింగ చౌడేశ్వరి అమ్మవారి జయంతి సందర్భంగా శ్రీశ్రీశ్రీ చౌడేశ్వరి అమ్మవారి బోనాలు పండుగ కార్యక్రమం అమరావతి దేవాంగ సంక్షేమ సంఘం కోశాధికారి అల్లక నమశ్శివాయ వారి స్వగృహం మంగళగిరి కుప్పరావు కాలనీ నుండి బయలుదేరి రాజీవ్ సెంటర్ మిద్దె సెంటర్ మెయిన్ బజార్ గాలిగోపురం ఘాట్ రోడ్డు శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం మీదుగా గండాలయ్య పేట శ్రీ తోతాద్రి పోలేరమ్మ అమ్మవారి ఆలయం నకు చేరుకొని బోనాలు అమ్మవారికి సమర్పిం చెదరు. ముఖ్య అతిథి మంగళగిరి శాసనసభ్యులు మంత్రివర్యులు శ్రీ నారా లోకేష్ దంపతులు ఈ కార్యక్రమంలో రాష్ట్ర దేవాంగ సోదర సోదరీమణులు అందరూ పాల్గొని జయప్రదం చేయవలసిందిగా మనవి.

# డ్రైనేజీ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి







హైవే అధికారులకు యానాం మున్సిపల్ కమిషనర్ కు సూచించిన ఎంపీ హరీష్, ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబు

**ముమ్మిడివరం, జూలై 18 ( మీ వార్త ప్రతినిధి)** డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా తాళ్లరేవు మండలం సుంకరపాలెం జంక్షన్ లో డ్రైనేజీ సమస్యను పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని హైవే అధికారులకు,యానాం మున్సిపల్ కమిషనర్ కు అమలాపురం పార్లమెంట్ సభ్యులు గంటి హరీష్ బాలయోగి స్థానిక ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబు సూచించారు.ఆ ప్రదేశాన్ని హైవే అధికారులు యానాం మున్సిపల్ కమిషనర్ తో కలిసి పరిశీలించారు. డ్రైనేజీ కి సరైన మార్గం లేకపోవడంతో మురికి నీరంతా రోడ్డుపై చేరి దుర్వాసన రావడంతో ఆ మార్గంలో ఉన్న దుకాణ దారులు ప్రయాణికులు విద్యార్థులు తీవ్ర అవస్థలు పడుతున్నారన్నారు.వర్షం కురుస్తుంటే సమస్య మరింత తీవ్రతరం అవుతుందని స్థానికులు ఆవేదన వ్యక్తంచేశారు.తక్షణమే డ్రైనేజీ మార్గాన్ని ఏర్పాటు చేసి ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలని ఎంపీ హరీష్ ఎమ్మెల్యే బుచ్చిబాబు అధికారులకు సూచించారు.

# మందక్రిష్ణ మాదిగతోనే ఎస్సీ ఎబిసిడి వర్గీకరణ సాధ్యమైంది

పేటలో ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ వేడుకలు





**సూర్యాపేట జులై 07:(మీ వార్త ప్రతినిధి)** ఎమ్మార్పీఎస్ ను ఏర్పాటు చేసిన ఎన్నో యేళ్ళ మాదిగల కల ఎస్సీ ఎబిసిడి వర్గీకరణను సాధించిన మహనీయుడు మంద క్రిష్ణ మాదిగ అని ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ రాష్ట్ర నాయకులు చింతటిపాటి చినశ్రీరాములు, ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు యాతాకుల రాజయ్య, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు చింత వినయ్ బాబు మాదిగలు అన్నారు. ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ వేడుకలు, మహజన నేత పద్మశ్రీ మందకృష్ణ మాదిగ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని సూర్యాపేట జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయం ఎదుట రైతుబజార్ వద్ద ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి జెండాలను ఆవిష్కరించి కేక్ కట్ చేసి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎస్సీ ఎబిసిడి వర్గీకరణ నినాదాన్ని జాతీయ స్థాయిలో వినిపించిన దాన్ని సాదించేందుకు అహర్నిశలు మంద క్రిష్ణ మాదిగ మాదిగ జాతి కోసం కుషి చేశారన్నారు. ఎమ్మార్పీఎస్ ద్వారా మాదిగ సమస్యలు హక్కుల సాధనతో పాటు ఎస్సీ ఎబిసిడి వర్గీకరణ సాధించడంతో పాటు వికలాంగుల సంక్షేమానికి కుషి చేస్తూ వారి సమస్యల పరిష్కారంకు పోరాటాలు నిర్వహించిన ఘనత మందక్రిష్ణ మాదిగకే దక్కుతుందన్నారు. ఎస్సీ వర్గీకరణ సాధించి మాదిగల జీవితాల్లో వెలుగులు నింపిన మంద క్రిష్ణకు యవత్ మాదిగజాతి రుణపడి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఎంఎసి వీహెచ్పీఎస్ నాయకులు బోడ శ్రీరాములు ఎర్ర వీరస్వామి వల్దాస్ జాని ఖాసీం చింత సతీష్ పిడమర్తి నాగేశ్వరి గంట బిక్షపతి జహీరాబాబా కోడి వెంకటయ్య సైదులు వల్లపట్ల దయానంద్ తదితరులు పాల్గొన్నారు.

# వింజరం గ్రామంలో సిరిధాన్యాల సాగుపై అవగాహన సదస్సు





- రైతులకు ఉచిత విత్తనాలు, ప్రోత్సాహకాలు..

ఏవో కె.రాంబాబు

**పోలవరం (మీ వార్త ప్రతినిధి) జూలై,18:** పోలవరం మండలం వింజరం గ్రామ పంచాయతీలో చిరుధాన్యాల సాగు ప్రాముఖ్యత, యాజమాన్యంపై రైతులకు అవగాహన కల్పించేందుకు ఒక ప్రత్యేక సదస్సు నిర్వహించారు. ఏలూరు జిల్లా ఏరువాక కేంద్రం సీనియర్ శాస్త్రవేత్త డా.కె. ఫణికుమార్, ఎక్స్‌టెన్షన్ శాస్త్రవేత్త డా. ఎన్.నాగేంద్రబాబు ఈ కార్యక్రమానికి హాజరై రైతులకు విలువైన సూచనలు అందించారు.

**"సిరిధాన్యాల సాగుపై ప్రత్యేక దృష్టి":**
శాస్త్రవేత్తలు మాట్లాడుతూ, సిరిధాన్యాల సాగు వల్ల కలిగే ప్రయోజనాలు, వాటి సాగు పద్ధతులపై రైతులకు వివరించారు. సిరిధాన్యాల సాగుకు ఆసక్తి చూపించే రైతులకు ప్రభుత్వం నుంచి విత్తనాలు, పురుగుమందులు, ఎరువులు వంటి ఇన్‌పుట్‌లను పూర్తిగా ఉచితంగా అందిస్తామని తెలిపారు. దీనివల్ల రైతులకు పెట్టుబడి వ్యయం గణనీయంగా తగ్గి, నికర ఆదాయం పెరుగుతుందని అన్నారు. ప్రస్తుతం మార్కెట్లో సిరిధాన్యాలకు క్వింటాల్‌కు దాదాపు రూ.3300 వరకు మద్దతు ధర లభిస్తోందని పేర్కొన్నారు. సాగు చేయదలిచిన రైతులందరూ తమ వివరాలను తెలియజేస్తే, అవసరమైన విత్తనాలు, ఇన్‌పుట్‌లు ఏర్పాటు చేస్తామని తెలియజేశారు.

**ఇతర పంటలపైనా అవగాహన:**
సిరిధాన్యాలతో పాటు, శాస్త్రవేత్తలు మినుము పంటపైనా రైతులకు అవగాహన కల్పించారు.వివిఎన్ -8, పి యు -31, టి బి జి -104 వంటి మినుము రకాల లక్షణాలు, దిగుబడులు, యాజమాన్య పద్ధతులను వివరించారు.అదేవిధంగా, మొక్కజొన్న పంటలో ముఖ్యంగా కత్తెర పురుగు నివారణకు వాడవలసిన పురుగుమందులు, జీవ నియంత్రణ పద్ధతులను సవివరంగా తెలియజేశారు.

**"రైతులకు మినుము విత్తనాల పంపిణీ":**
జాతీయ ఆహార భద్రత మరియు పోషక మిషన్ పథకంలో భాగంగా 50% రాయితీపై వచ్చిన మినుము విత్తనాలను వింజరం గ్రామ పంచాయతీ సర్పంచ్ కొక్కెర వెంకటలక్ష్మి చేతుల మీదుగా రైతులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొక్కెర వెంకటలక్ష్మి, మండల వ్యవసాయ అధికారి కె. రాంబాబు, రైతు సేవా కేంద్రం సిబ్బంది, మరియు పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

## యన్ డి ఆర్ ఫ్ బృందాలు ఆధ్వర్యంలో అవగాహనా కార్యక్రమం

**చింతూరు,జూలై 18 మీ వార్త ప్రతినిధి :**అల్లూరి జిల్లా చింతూరు మండలం అగ్రహారపు కోడేరు గ్రామపంచాయతీ లో అగ్రహారపు కోడేరు గ్రామస్తులకు మల్లెతోట బాలుర ఆశ్రమ పాఠశాల నందు జిల్లా కలెక్టర్ దినేష్ ఆదేశాల మేరకు వరదలకు ఎన్ డి ఆర్ ఫ్ బృందాలు ఎవర్నెస్ ప్రోగ్రాం నిర్వహించడం నిర్వహించారు. వరదల సమయంలోను ప్రజలు తమ ప్రాణాలను మరియు తమకున్న ఆస్తులను పశు సంపదను ఎలా కాపాడుకోవాలి వాళ్ళు తీసుకోవలసిన జాగ్రత్తలు ప్రజలకు అర్థమయ్యే రీతిలో లైవ్లో ప్రాక్టికల్ గా చూపించడం జరిగింది. హార్ట్ స్ట్రోక్ వచ్చిన వారిని సిపిఆర్ ఎలా చేయాలి అనే జాగ్రత్తలు ప్రజలకు మరియు ఆశ్రమ పాఠశాల విద్యార్థులకు తెలియపరచడం జరిగింది.ఈ కార్యక్రమంలో చింతూరు మండల



ఎమ్మార్వో.సయ్యద్ హుసేన్.ఆర్ఐ విగ్నేష్.స్థానిక సర్పంచ్.అగరం సుబ్బా లక్ష్మి స్థానిక ఎంపిటిసి.వీఆర్వో.సోడే రెడ్డి.గ్రామస్తులు ఎన్డీఆర్ బృందాలతో కార్యక్రమం నిర్వహించారు.

## కూటమి ప్రభుత్వంలోనే రాష్ట్ర అభివృద్ధి

- ఎమ్మెల్యే సత్య ప్రభ.



**రౌతులపూడి జూలై 18. ( మీ వార్త న్యూస్ ప్రతినిధి )** ఎన్ డి ఏ కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందని ప్రత్తిపాడు శాసన సభ్యురాలు వరుపుల సత్య ప్రభ రాజా అన్నారు. శుక్రవారం రౌతులపూడి మండలం ఎస్.ఎం. పట్నం గ్రామంలో సుపరిపాలన లో తొలి అడుగు పేరిట సత్య ప్రభ ఇంటింటి ప్రచారం నిర్వహించారు.స్తానిక టిడిపి శ్రేణులు ఏడాది ఎన్. డి. ఎ. కూటమి పాలనలో జరిగిన అభివృద్ధి పై చేపట్టిన ఇంటింటి ప్రచారం కార్యక్రమానికి ఎమ్మెల్యే సత్యప్రభ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా టీడీపీ శ్రేణులతో కలిసి ఎమ్మెల్యే సత్య ప్రభ ఇంటింటికి తిరుగుతూ కరపత్రాలు పంచుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి, అమలు చేసిన సంక్షేమ పథకాలు ప్రజలకు వివరించారు. నియోజకవర్గ వ్యాప్తంగా చేస్తున్న అభివృద్ధిని కూడా ప్రజలకు వివరిస్తూ , స్తానిక సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కొందరు వారి సమస్యలు ఎమ్మెల్యే సత్యప్రభ దృష్టికి తీసుకు రాగా వాటి పరిష్కారానికి కృషి చేస్తానని ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి హామీ ఇచ్చారు. ప్రభుత్వ పనితీరు బాగుందని, ప్రజాస్వామ్య పాలన రాష్ట్రంలో కొనసాగుతుంది అని గ్రామస్తులు సంతృప్తి వ్యక్తం చేశారు.కార్యక్రమంలో రౌతులపూడి మండల పరిషత్ అధ్యక్షురాలు గంటిమళ్ళ రాజ్యలక్ష్మి మండల టిడిపి పార్టీ అధ్యక్షులు తమరాల సత్యనారాయణ, రాష్ట్ర వెలమ కార్పొరేషన్ డైరెక్టర్ పైల సాంబశివరావు, మాజీ ఎం పి పి ఏటంశెట్టి సూర్య భాస్కరరావు, ఎస్ ఎన్ పట్నం టిడిపి నాయకులు లాలం అప్పలనాయుడు, సిరికి శ్రీను, గుమ్మరేగుల టిడిపి పార్టీ నాయకులు పసగడుగుల రమణ టిడిపి నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పాదయాత్ర ఫలితం గీతనగర్ మహిళకు ఔషధ సహాయం.

మా మంత్రి వినగానే స్పందిస్తారు సరోజకు హరీష్ బాబు చేతుల మీదుగా మందులు.

ఆరోగ్య సహాయం కోసం చేసిన విన్నవింపుకు తక్షణ స్పందన

బీజేపీని విశ్వసించిన ప్రజలు.

గీత నగర్ వాసికి మంత్రి సత్య కుమార్ యాదవ్ హస్తం.



**ధర్మవరం, ( శ్రీ సత్య సాయి జిల్లా ) జూలై18( మీ వార్త ప్రతినిధి )**
ముందుంటాం కష్టకాలంలో అండగా ఉంటాం.ప్రజల కోసం ప్రతి అడుగు మంత్రి పాదయాత్రల ఫలితంగా నిజమైన సేవ మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ చేపట్టిన ప్రజాసంక్షేమ పాదయాత్రల శ్రేణిలో భాగంగా ఇటీవల ధర్మవరం పట్టణంలోని గీత నగర్ ప్రాంతాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా గీత నగర్‌లో నివాసముండే కంచు కొమ్మల సరోజ అనే మహిళ మంత్రి ని కలిసి తన ఆరోగ్య సమస్యను విన్నవించింది. తాను హార్ట్ పేషెంట్ అని, ఇటీవల హార్ట్‌కు స్టంట్ వేయించినట్లు ఆమె తెలియజేసింది. ప్రస్తుతం ఆర్థికంగా బలహీనంగా ఉండటంతో ప్రతినిత్యం తీసుకోవలసిన మందులు కొనడం చాలా కష్టంగా మారిందని, ఈ విషయంలో ప్రభుత్వం నుండి సహాయం అందించమని మంత్రి ని కోరింది. సరోజ పరిస్థితిని మంత్రి ఎంతో స్పృహతో పరిగణించి, వెంటనే స్పందించారు. మంత్రి నియోజకవర్గ ఇన్‌చార్జ్ హరీష్ బాబు, బిజెపి నాయకులు కుంచెపు నారప్ప, రవి, లు ధర్మవరం మంత్రి కార్యాలయంలో ఆమె ఆరోగ్యానికి అవసరమైన మందులను స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ మన మంత్రి ప్రజల్లోకి నడుచుకుంటూ వెళ్లడం వెనుక ఉన్న నిజమైన ఉద్దేశం ఇదే. ఎవరి సమస్య అయినా ప్రాధాన్యంతో పరిగణించి వెంటనే పరిష్కరించడమే మాకు గమ్యం. సరోజ అందించిన మందులు ఆమెకు తక్షణ సహాయమే కాదు, మా బాధ్యతను నిరూపించే నిదర్శనం కూడా. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా మంత్రి సత్య కుమార్ యాదవ్ పాదయాత్రలు నడుస్తున్నాయని, ప్రతి ఒక్కరి జీవితం లో మార్పు తెచ్చే దిశగా ప్రభుత్వం కట్టుబడి ఉందని హరీష్ బాబు పేర్కొన్నారు.

## అంతర్జాతీయ చదరంగ దినోత్సవం సందర్భంగా శ్రీ హంస చెస్ అకాడమీ ఆధ్వర్యంలో ఉచిత చదరంగ శిక్షణ తరగతులు ప్రారంభం

చెస్ ఆడటం వల్ల పిల్లలకు మెదడు చురుకుదనముగా ఉంటుంది





**జంగారెడ్డిగూడెం (మీ వార్త విలేఖరి )జులై 18** ఈ నెల 20వ తేదీన జరగబోయే ఇంటర్నేషనల్ చెస్ డే సందర్భంగా ఆంధ్ర చెస్ అసోసియేషన్ ప్రతిష్టాత్మకంగా చదరంగంలో మక్కువ ఉండి చెస్ నేర్చుకోవడానికి ఆర్థికంగా వెనుకబడిన పేద పిల్లలకు మరియు అనాధ పిల్లలను ప్రోత్సహించే విధంగా ఈ కార్యక్రమం తలపెట్టి సదరు కార్యక్రమంలో భాగంగా జంగారెడ్డిగూడెంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల నందు చదరంగం పై ముక్కువ ఉన్న పేద పిల్లలను గుర్తించి స్కూల్ హెడ్ మాస్టర్ సోమశేఖర్ వ్యాయామ ఉపాధ్యాయులు పెద్దింటి శ్రీనివాస్ గడ్డి నాగేశ్వరావు ధారావత్తు గాంధీ సమక్షంలో శ్రీ హంస చెస్ అకాడమీ జంగారెడ్డి గూడెం వారి ఆధ్వర్యంలో ఉచితముగా చెస్ బోర్డులను ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా హై స్కూల్ హెడ్ మాస్టర్ మాట్లాడుతూ ఇలాంటి ప్రతిష్టాత్మకమైన కార్యక్రమాన్ని చేపట్టిన ఆంధ్ర చెస్ అసోసియేషన్ అభినందనలు తెలిపియున్నారు శ్రీ హంస అకాడమీ కోచ్ కన్నా సూర్య నాగేశ్వరావు మాట్లాడుతూ చదరంగంపై మక్కువ ఉండి ఆర్థికంగా వెనుకబడిన పిల్లలకు ఆంధ్రా చెస్ అసోసియేషన్ ఆదేశాల మేరకు మా అకాడమీ తరుపున చదరంగంలో ఉచిత శిక్షణ ఇస్తామని మక్కువ ఉన్నవారు మా అకాడమీ నందు సంప్రదించగలరని తెలిపి అదేవిధంగా నేర్చుకోవడం వల్ల పిల్లల మేధోశక్తి అభివృద్ధి చెందుతుందని చెస్ ఆడటం వల్ల కలిగే ప్రయోజనాలను పిల్లలకు తెలిపియున్నారు

# అభివృద్ధిని చేయలేని టిడిపి నాయకులు వైయస్సార్ పార్టీ నాయకులపై వ్యక్తిగత విమర్శలు చేయటం మానుకోవాలి

జెడ్ పి టి సి, చిచ్చుడి మురళి

**చింతూరు,జూలై 18మీ వార్త ప్రతినిధి :** చింతూరు మండలంలో టిడిపి నాయకులు మొన్న రెండు ప్రెస్ మీట్ లు పెట్టి వైఎస్ఆర్ పార్టీ మాజీ ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి పై ఎమ్మెల్సీ అనంత బాబు పై విమర్శలు చేయటం శోచనీయమని మండల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభిప్రాయపడింది. చేతకాని అమలు చేయలేని ఎన్నో వాగ్దానాలను ఇచ్చి ప్రజలను మోసగించి అధికారంలోకి వచ్చినటువంటి తెలుగుదేశం పార్టీ.ఇచ్చిన హామీలను అమలు చేయలేక అభివృద్ధి చేయలేక దిక్కుతోచని స్థితిలో ఉన్నటువంటి ఆ పార్టీ నాయకులు ఎంతసేపు వైయస్సార్ పార్టీ నాయకులను తిట్టటం జగన్ ని తిడుతూ ప్రజల యొక్క మైండ్ ని దారి మళ్ళిస్తూ ప్రజలతో మైండ్ గేమ్ ఆడుతున్నారు.ఈ సంవత్సర కాలంలో ఏం అభివృద్ధి చేశారో చెప్పాలి. అది చెప్పకుండా వాళ్ల పార్టీ అధ్యక్ష పదవుల కోసం మండలంలో పార్టీ రెండు గ్రూపులుగా విడిపోయి ఎవరు ఎక్కువ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని తిడితే వాళ్లకి మండల అధ్యక్ష పదవి దక్కుతుంది అనే ఆలోచనతో మా పార్టీపై విమర్శలు చేస్తున్నారు. ఒక గ్రూప్ ప్రెస్ మీట్ పెట్టి ఖబడ్దార్ అంటారు.ఇంకొక గ్రూపు ప్రెస్ మీట్ పెట్టి నిరాధారమైన ఆరోపణలు చేస్తున్నారు.మీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఒక్కరికైనా కొత్త పెన్షన్ ఇచ్చారా.గతంలో ఇచ్చిన కొన్ని పెన్షన్లని ఏదో సాకులతో కొన్ని తీసేశారు. మన మండలంలో పెద్ద సీతనపల్లిలో కాళ్ల వాపు వ్యాధి వస్తే మేము పక్షపాతం చూయించి ఒకరికి డబ్బులు రాకుండా చేశామని చెప్తున్నారు.అసలు ఆ మనిషి హాస్పిటల్ కి వెళ్ళటం కానీ హాస్పటల్ రికార్డుల్లో నమోదు కాకుండా ఉండటం వలన అతనికి డబ్బులు రాలేదు. 2014 సంవత్సరం నుంచి కూడా చాలామంది కాళ్ళ వాపు వ్యాధులతో విఆర్ పురం మండలంలో చింతూరు మండలంలో చనిపోయారు.



అప్పుడు ఏనాడైనా ప్రభుత్వంతో నష్టపరిహారం ఇప్పించగలిగారా.మేము ఇప్పిస్తే పక్షపాతం అంటారా. అలా అయితే ఉలుమూరులో కూడా మేము టిడిపి కార్యకర్తకి సీఎం రిలీఫ్ ఫండ్ ఇప్పించడం జరిగింది.ఇక సీఎం రిలీఫ్ ఫండ్ గురించి ఏదో గొప్పగా మేమే ఇప్పించామని చెప్తున్నారు.ఒకసారి ఆన్లైన్లోకి వెళ్లి ఎవరు ఎంతమందికి సీఎం రిలీఫ్ ఫండ్ ఇప్పించారో చూస్తే తెలుస్తుంది. 813 కోట్లు ఇచ్చామని చెప్తా ఉన్నారు పోలవరం డబ్బులు.మన నాలుగు మండలాల్లో.లేదా మన మండలంలో ఎవరికైనా పోలవరం డబ్బులు ఇచ్చారా. ఇదిగో ఎకౌంట్లో పడతాయి అదిగో అకౌంట్ లో పడతాయి అని చెప్పి ప్రజల దగ్గర నుంచి అప్లికేషన్లు తీసుకుంటూ ప్రజల యొక్క సగం డబ్బులు జిరాక్స్ లకే ఖర్చు పెట్టిస్తున్నారు.ఇక ఎన్నికలకు ముందు మీ నాయకులే శిరీష దేవి భర్త అవినీతిపరుడని ఉద్యోగాలు ఇప్పిస్తానని డబ్బులు తీసుకున్నాడని మీ నాయకులు చేసిన వీడియోలు మీరు చూడలేదా. అంటే మీ నాయకులు చెప్పింది నిజం కాదా.ఎమ్మెల్యేగా గెలిచేసరికి మాటలు మారుతాయా.అప్పుడు ఎమ్మెల్యే మీద ఆరోపణలు చేసిన నాయకులే ఇప్పుడు టిడిపి నాయకులుగా చలామణి అవటం లేదా.ఇవన్నీ వాస్తవాలు కాదా. విలీన మండలాల్లో 32 గ్రామాలని 41.5 కాంటూర్లో చేర్చింది మా ప్రభుత్వం,మా ఎమ్మెల్సీ అనంత బాబు మా ఎమ్మెల్యే ధనలక్ష్మి కాదా ఇవాళ చింతూరు పట్టణంలోని ప్రజలు పోలవరం డబ్బులు వస్తే తీసుకుంటున్నారు అంటే దానికి కారణం మా ఎమ్మెల్సీ అనంత బాబు మా ఎమ్మెల్యే ధనలక్ష్మి గారు ప్రభుత్వంతో మాట్లాడి 41.5 కాంటూరు లో మేము చేర్పించడం కాదా. ఇంకా చాలా గ్రామాలు 41.5 కాంటూరు లో కలపమని అడుగుతున్నారు మీకు చేతనైతే ఆ గ్రామాల్ని 41.5 కాంటూర్ లో కలపండి... విలీన మండలాల ప్రజలకి డయాలసిస్ కేంద్రం ఇక్కడ లేక ఇబ్బంది పడుతుంటే డయాలసిస్ కేంద్రాన్ని పెట్టించింది మా ప్రభుత్వం కాదా.మా ఎమ్మెల్యే గారే అసెంబ్లీలో మాట్లాడింది... ధనలక్ష్మి మాట్లాడలేదు అని చెప్పటం అర్ధరహితం... అప్పటి రికార్డులు తీసి చూసుకుంటే ఎవరికైనా అర్థమవుతుంది... మాటలే కదా ఎలా చెప్పినా చెల్లుబాటు అవుతుంది అనుకుంటే ఎవరు ఏం చేయలేరు.మా ఎమ్మెల్యే ధనలక్ష్మి ఉన్నప్పుడు నెలకి ఎన్నిసార్లు గ్రామాలకు వచ్చేవాళ్ళు మీ ఎమ్మెల్యే గెలిచిన దగ్గర నుంచి ఎన్ని సార్లు గ్రామాలకు వచ్చారు ఒకసారి ఆత్మ పరిశీలన చేసుకొని మాట్లాడండి.ఇకనైనా మా పార్టీపై విమర్శలు మాని ప్రజలకు మీరు ఏమి హామీలు ఇచ్చారు వాటి అన్నిటిని అమలు చేయాలని ఒక్క హామీ రెండు హామీలు అరకొరగా ఇచ్చి.అన్ని ఇచ్చేసాం అని చెప్పుకుంటున్న మిమ్మల్ని చూస్తే జాలేస్తుంది... ఇప్పటికైనా విమర్శలు మాని చింతూరు మండల అభివృద్ధికి పాటుపడాలని హితవు పలికారు.ఈ కార్యక్రమంలో చింతూరు జడ్పిటిసి చిచ్చడి మురళి.ఎంపీపీ సవలం అమల.సర్పంచ్ ముచ్చిక నాగార్జున,మండల కో ఆప్షన్ మెంబర్ మహమ్మద్ జిక్రియ, వైయస్సార్ పార్టీ మండల కన్వీనర్ వై రామలింగారెడ్డి, నాయకులు కోట్ల కృష్ణ,ఎస్కే ఖాదర్ షరీఫ్ షహేన్షా( పండు ),కాకా సీతారామయ్య,కుర్సం నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

# ప్రపంచం మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం






**అయినవిల్లి, జూలై 18, ( మీ వార్త ప్రతి నిధి )** డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ద్వారపూడి రైల్వే స్టేషన్ నందు అలెర్ట్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో భాగంగా రైల్వే స్టేషన్ నందు అవాగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమం లో స్టేషన్ మాస్టర్ నీరజ్ మరియు రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ యస్ ఐ విశ్వనాథ్ చేతుల మీదుగా పోస్టర్స్ ఆవిష్కరించారు. తరువాత రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ నుండి ఎల్ విశ్వనాథ్ యస్.ఐ సమక్షంలో రైల్వే ప్లాట్ పామ్ పై ర్యాలీ నిర్వహించి అవగాహన కల్పించారు ఈ కార్యక్రమం లో బాలలు అక్రమ రవాణాకు ఏ విదంగా గురి అవుతున్నారో అనే విషయాలు ను తెలియజేశారు. ఇటువంటి చర్యలు జరుతున్నవి అని మీకు తెలుస్తే వెంటనే ఆర్ పీ ఎఫ్ సిబ్బంది కి గాని లేదా చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098 కు గాని జిల్లా బాలల పరిరక్షణ విభాగం లేదా అలెర్ట్ స్వచ్ఛంద సేవా సంస్థ సిబ్బందికి తెలియజేయాలి అని అన్నారు ఈ కార్యక్రమం లో ద్వారపూడి రైల్వే స్టేషన్ మాస్టర్ నీరజ్ యస్.ఐ విశ్వనాథ్ అలెర్ట్ స్టేట్ కోఆర్డినేటర్ శీలా శ్రీను జిల్లా కోఆర్డినేటర్ బి.నాగార్జున డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా బాలల పరిరక్షణ విభాగం సిబ్బంది ఎం. మహా లక్ష్మణ్ ద్వారపూడి ఐసీడి యస్ సూపెర్వైసర్ సునీత, అలెర్ట్ కమ్యూనిటీ సోషల్ వర్కర్స్ మహిళా పోలీసులు,అంగన్వాడీ టీచర్స్ రైల్వేస్టేషన్ సిబ్బంది పాసెంజర్స్ తదితరులు పాల్గొన్నారు..

# శ్రీ. వై.యన్. బి.యిడి కళాశాలలో ముగిసిన టి యల్ యం (బోధనోపకరణాల కార్యశాల ) వర్క్‌షాప్

**నరసాపురం జులై 18 మీ వార్తా ప్రతినిధి** స్థానిక శ్రీ వై.యన్. బి.యిడి కళాశాలలో రెండు రోజుల టి యల్ యం (బోధనోపకరణాల కార్యశాల ) వర్క్‌షాప్ నిర్వహించబడింది.ఈ వర్క్‌షాప్ ముగింపు సమావేశానికి కళాశాల ప్రిన్సిపాల్ డా పిట్టా శాంతి అధ్యక్షత వహించగా ముఖ్య అతిధిగా శ్రీ వై.యన్ బి.యిడి కళాశాల కరస్పాండెంట్ కానూరి స్వామినాయుడు ఆత్మీయ అతిధులుగా శ్రీ వై.యన్ కళాశాల ట్రెజరర్ పోలిశెట్టి శ్రీరఘురాం,డీన్ డా గంధం శ్రీరామకృష్ణ హాజరయ్యారు. స్వామినాయుడు మాట్లాడుతూ ప్రస్తుతం విద్యావిధానం లో నాణ్యమైన విద్య కొరవడిందని కాబోయే గురువులైన మీవంటి వారిద్వారా మంచి విద్య అందించబడాలన్నారు. బోధనోపకరణాల ద్వారా విద్యాబోధన జరిగినట్లయితే విద్యార్థులు శారీరక, మానసికవికాసాన్ని పొందుతారన్నారు.విద్యార్థులు చదువును ఎలా నేర్చుకోవాలి,గురువులు ఎలా బోధించాలి,ఒకరినొకరు ఎలా గౌరవించుకోవాలో తెలుసుకుంటే చదువు యొక్క సార్ధకత నెరవేరినట్లేనన్నారు.ప్రాచీన కాలంలో ఏ పుస్తకాలు లేకుండా విద్యాభ్యాసం కొనసాగినప్పుడు సమాజంలో గౌరవమర్యాదలు తారా స్థాయిలో ఉండేవని నేడు శాస్త్రసాంకేతిక రంగాలను శాసించే స్థాయికి మనిషి



ఎదిగినప్పుడు మానవతా విలువలు లోపిస్తున్నాయని ఇటువంటి లోపాలను సరిచేయవలసిన బాధ్యత గురువులపై ఉందన్నారు.ట్రెజరర్ పోలిశెట్టి శ్రీరఘురాం మాట్లాడుతూ ఛాత్రోపాధ్యాయులు సమాజానికి విద్యతో పాటు వినయం,సంస్కారం నేర్పినప్పుడే జీవితాలకు అర్ధం పరమార్ధం లభిస్తుందన్నారు.డీన్ డా గంధం శ్రీరామకృష్ణ మాట్లాడుతూ ఛాత్రోపాధ్యాయులు నిరంతరం సాధన,వృత్తి పట్ల అంకితభావం కలిగిఉంటే ఉన్నత శిఖరాలు అధిరోహిస్తారని తెలియజేసారు. అనంతరం అధ్యాపకులు ఛాత్రోపాధ్యాయులు అతిధులను ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ముత్యాల కళ్యాణ్ అధ్యాపకులు జి రాధ ,సి హెచ్ రుద్రమదేవి ,సి హెచ్ వరలక్ష్మి అధ్యాపకేతర సిబ్బంది ప్రసాద్, ధనుంజయ,శ్రీనివాస్, పార్వతి విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## మాతృశ్రీ వేగులమ్మ తల్లి జాతర ఉత్సవాల్లో పాల్గొన్న కంబాల..



**తూర్పుగోదావరి జిల్లా గోకవరం మండలం జులై 18 ( మీ వార్త ప్రతినిధి )** జాతర ఉత్సవాలకు కంబాల లక్ష రూపాయలు విరాళం లక్కీ డ్రా నిర్వహించి 300 మంది మహిళలకు పట్టు చీరలు పంపిణీ గోకవరం మండలం గుమ్మళ్ల దొడ్డి గ్రామంలోని శుక్రవారం నిర్వహించిన గ్రామ దేవత మాతృశ్రీ వేగులమ్మ తల్లి జాతర మహోత్సవాలకు విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు ముఖ్య అతిధిగా హాజరైయారు. తొలిత ఆయనకు ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు, మహిళలు, యువత హారతులు పట్టి, పూలమాలలతో ఘన స్వాగతం పలికారు. ఆలయంలో అమ్మవారి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. జాతర సందర్భంగా బోనాలు ఊరేగింపు కార్యక్రమాన్ని కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. కంబాల శ్రీనివాసరావు సతీమణి పద్మావతి దేవి గంగారత్నం బోనాలు నెత్తిపై పెట్టుకుని, మహిళలతో కలిసి గ్రామంలో బోనాలు ఊరేగించారు. మాతృశ్రీ వేగులమ్మ తల్లి జాతర ఉత్సవాలకు కంబాల శ్రీనివాసరావు లక్ష రూపాయలు విరాళం కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా లక్కీ డ్రా కార్యక్రమాన్ని నిర్వహించి, 300 మంది మహిళలకు పట్టుచీరలు ఉచితంగా కంబాల శ్రీనివాసరావు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హిందూ ధర్మ పరిరక్షణ కోసం అనేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. మూడు నియోజకవర్గాల్లో ఆలయాల అభివృద్ధికి లక్షల రూపాయలు విరాళాలు ఇవ్వడం జరిగిందన్నారు. పేద ప్రజల సంక్షేమం కోసం పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు.. ధర్మం కోసం, ప్రజల కోసం నిరంతరం శ్రమిస్తూ ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో గోకవరం బీజేపీ మండల అధ్యక్షులు ఇనకోటి బాపన్న దొర, నాయకులు వరసాల ప్రసాద్, బత్తుల నానాజీ, కటకం చలం, ఉంగరాల మణిరత్నం, పసల గణేష్, జాజుల నరసింహమూర్తి, చింతల కన్నారావు, సీతా, నాగ రమేష్, వీరాంజలి, పలకశెట్టి శ్రీను, నండూరి దుర్గారావు, బుల్లబ్బాయి, కాకర దుర్గారావు, ఆలయ కమిటీ సభ్యులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు..

## నకిలీ ఢీ పట్టాలతో కోట్ల రూపాయలు దోపిడీ...

అవినీతికి పాల్పడిన దళారులపై చర్యలు ఎక్కడ...



**దేవీపట్నం,జూలై 18(మీ వార్త ప్రతినిధి):** అల్లూరి సీతారామ రాజు జిల్లా రంపచోడవరం నియోజకవర్గం దేవీపట్నంలో గత ప్రభుత్వంలో జరిగిన అవినీతి పై 2021,22 సంవత్సరంలో పోలవరం ప్రాజెక్టు ముంపులో అసలైన గిరిజనులకు రావలసిన భూ నష్టపరిహారమును నకిలీ ఢీ పట్టాలు తయారు చేసి సుమారు 100 కోట్లు రూపాయలు పైగానే దోచుకుతిన్న దళారులలో అతి కీలకమైన వ్యక్తి,అప్పటి ఆదర్శ రైతుగా చేసిన అనుభవజ్ఞుడైన చిన్న రమణయ్యపేట పంచాయితీ దండంగి గ్రామానికి చెందిన ఒక దళారి వందలాది కోట్లు దోచుకుని అమాయక గిరిజనులన మోసం చేసాడు.ఇదంతా జరిగి సుమారు మూడు సంవత్సరాలైనా న్యాయం జరగకపోవడంతో చిన్నరామనయపేట పంచాయతీ గుబ్బలం పాలెం గ్రామానికి చెందిన గిరిజన కుటుంబాలు ఆవేదన చెందుతున్నారు.గత వైసిపి ప్రభుత్వంలో ఆ దళారి బృందం జైలు జీవితం గడిపారని వైసీపీ గవర్నమెంట్ లో అప్పటి ఇరిగేషన్ మంత్రి అంబటి రాంబాబు అసెంబ్లీ సాక్షిగా తప్పు ఒప్పుకొని గుబ్బలం పాలెం గ్రామానికి వెళ్ళవలసిన సుమారు రెండు కోట్ల 24 లక్షల రూపాయలను రికవరీ చేస్తామని అసెంబ్లీలో ఒప్పుకొని సుమారు రెండు సంవత్సరాల పూర్తయిందని ఇంతవరకు న్యాయం జరగలేదు అప్పుడు ప్రతిపక్షంలో ఉన్న చంద్రబాబు నాయుడు గోకవరం పర్యటన సందర్భంగా రంపచోడవరం మాజీ ఎమ్మెల్యే వంతల రాజేశ్వరి ఈ భూ కుంభకోణాలపై ఫిర్యాదు చేయగా వీటిపై సీబీఐ, ఈడి ఎంక్వైరీ వేయించి లోతుగా దర్యాప్తు చేస్తామని ఆరోజు పదివేల మంది సమక్షంలో చంద్రబాబు ప్రకటన చేయడం జరిగిందని దీనిపై ఇప్పుడు ఉన్న రంపచోడవరం సబ్ కలెక్టర్ కల్పశ్రీ వేగంగా విచారణ సందర్భంలో కొంతమంది దళారులు హైకోర్టులో తప్పుడు కేసులు వేసి విచారణను తప్పుదోవ పట్టించడానికి అనేక ప్రయత్నాలు చేస్తున్నారు అని వీటిపై అన్ని ఆధారాలుతో పాటు ఫోరెన్సిక్ ల్యాబ్ రిపోర్ట్ కూడా సిద్ధం చేశామని దీనిపై సబ్ కలెక్టర్ని వివరణ కోరగా ఒక ప్రకటనలో తెలియజేసినారు. ఈ సందర్భంగా రంపచోడవరం ఏఎస్పీని చార్జ్ సీటుపై వివరణ అడగగా ఇన్వెస్టిగేషన్ దగ్గరలో ఉందని తొందరలోనే చార్జ్ షీట్ వేస్తామని ఒక ప్రకటనలో తెలియజేసినారు గుబ్బలంపాలెం గిరిజన కుటుంబాల కు న్యాయం జరిగే వరకూ రంపచోడవరం సబ్ కలెక్టర్ ఇక్కడే ఉండాలని మాకు న్యాయం చేస్తారని పూర్తి విశ్వాసంతో ఉన్నానని గుబ్బలం పాలెం గిరిజన రైతులు ధర్మేట్ కాంతమ్మ, పాయం రమణ,పాయం రాఘవ,ముళ్ళ సీతమ్మ తెలియజేసినారు.

## కండిషన్ లేని ఆర్టీసీ బస్సు మధ్యలో నిలిచిపోయిన ప్రయాణికులు

జంగారెడ్డిగూడెం టు ఏలూరు బస్సు ప్రయాణం అంటేనే బెంబేలెత్తిపోతున్న ప్రజలు




**జంగారెడ్డిగూడెం (మీ వార్త విలేఖరి) జులై 18** జంగారెడ్డిగూడెం డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు ఏలూరు వైపు వెళుతూ జంగారెడ్డిగూడెం మండలం గురవాయిగూడెం సమీపంలో మొరాయించింది బస్సు ఇలా నిలిచిపోవడంతో ప్రయాణికులు రోడ్డుపై ఇబ్బందులు పడుతున్నారు జంగారెడ్డిగూడెం డిపోకు చెందిన బస్సులు తరచూ మొరాయిస్తున్నాయని ప్రయాణికులు మండిపడుతున్నారు డిపోలో కాలం చెల్లిన బస్సులు స్థానంలో కొత్త బస్సులను నడిపించాలని ప్రయాణికులు కోరుతున్నారు ఆర్టీసీ అధికారులు నిర్లక్ష్య వైఖరి వల్ల కాలం చెల్లిన బస్సులను రోడ్లపై వదలడం పై ప్రజలు మండిపడుతున్నారు ఉన్నతాధికారులు బస్సు యొక్క నాణ్యతను పరిశీలించి రోడ్లపై వదలాలని ప్రయాణికులు తెలియజేశారు

# గోకవరంలో ఆయిల్ ఫామ్ తోటల విస్తరణ మహోత్సవం





ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

**తూర్పుగోదావరి జిల్లా గోకవరం మండలం జులై 18 ( మీ వార్త ప్రతినిధి )** ఆయిల్ పామ్ తోటల విస్తరణ మహోత్సవం కార్యక్రమంలో భాగంగా గోకవరం మండలం గోకవరం గ్రామంలో శుక్రవారం ఉద్యాన శాఖ, పతంజలి ఫుడ్స్ లిమిటెడ్ పామ్ ఆయిల్ కంపెనీ వారి ఆధ్వర్యంలో గ్రామం లోని రైతులకు పామ్ ఆయిల్ మొక్కల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో అత్యధిక సంఖ్యలో పామ్ ఆయిల్ పంట సాగు చేసే నియోజకవర్గంలో జగ్గంపేట నియోజకవర్గం ముందు వరుసలో ఉంటుందని, ఇక్కడి రైతులు పామ్ ఆయిల్ సాగులో చాలా అనుభవం కలిగిన వారిని తెలియచేసారు. మిగిలిన రైతులు కూడా పామ్ ఆయిల్ సాగు చేస్తూ మంచి ఆదాయం పొందాలని ఆకాంక్షించారు. పామ్ ఆయిల్ పంట రైతులకు 100 సంవత్సరాలు పలశయం ఇచ్చే పంట అని, రాబోవు కాలంలో గోకవరం మండలంలో నీటి పారుదలకు సంబంధించి భూపతిపాలెం, ముసురిమిల్లి, సురంపాలెం ప్రాజెక్ట్ లను అనుసంధానం చేస్తామని తద్వారా నీటి సమస్య లేకుండా చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గోకవరం విశాల సహకార పరపతి సంఘం గాజింగం సత్యనారాయణ, జగ్గంపేట మార్కెట్ యార్డ్ చైర్మన్ అడపా భరత్, ఎస్వీఎస్ అప్పలరాజు, దాసరి తమ్మన్న దొర,పతంజలి ఫుడ్స్ లిమిటెడ్ సీనియర్ ఫీల్డ్ ఆఫీసర్ డీఎస్ శ్రీనివాస్, ఫీల్డ్ ఆఫీసర్ కె కార్తీక్ రెడ్డి, క్లస్టర్ ఇంచార్జి డి ఉమామహేశ్వరరావు ఫీల్డ్ సూపర్వైజర్ ఎస్ శివ, పతంజలి కంపెనీ సిబ్బంది మరియు అధిక సంఖ్యలో పామ్ఆయిల్ రైతులు పాల్గొన్నారు.

# క్లస్టర్ ఇంచార్జ్ అడపా వీరబాబు పర్యవేక్షణలో కోటి గ్రామంలో నూరు శాతం డోర్ టు డోర్ వెరిఫికేషన్





**కోరుకొండ జూలై 18 (మీ వార్త ప్రతినిధి) తూర్పుగోదావరి జిల్లా** రాజానగరంనియోజకవర్గం కోరుకొండ మండలం క్లస్టర్ 4 పరిధిలో గల కోటి గ్రామంలోరాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపుమేరకు,రాజానగరం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ రుడా చైర్మన్ బొడ్డుఅనంతవెంకటరమణ చౌదరిఆధ్వర్యంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా క్లస్టర్ ఇంచార్జ్ అడపా వీరబాబు పర్యవేక్షణలో కోటి గ్రామంలోగల రెండు బూతులు66,67, లో గల 898 గృహాలకు ఇంటింటికి తిరిగి నూరు శాతం వెరిపికేషన్ చేయడం జరిగిందని అడపా వీరబాబు ఒక ప్రకటన ద్వారా తెలిపారు.కూటమి ప్రభుత్వం ఈ సంవత్సరం కాలంలో సాధించిన ప్రగతిని వివరిస్తూ రాజానగరం నియోజకవర్గ ఇన్చార్జ్ బొడ్డు వెంకటరమణ చౌదరి ఆధ్వర్యంలో 100శాతం డోర్ టు డోర్ వెరిఫికేషన్ పూర్తి చేసామని ఈ కార్యక్రమంలో బూత్ ఇంచార్జ్ లు అడపా శివ నాగేశ్వరరావు రావిపాటి వెంకట్ రాజు డికెల్లి అభిలాష్ చదువు సత్తిబాబు గ్రామ కమిటీ నాయకులు అడపా సత్యనారాయణ రావిపాటి రమేష్ ఉల్లి మహేశ్వరరావు చదువు సూరిబాబు అంబటి సింహాద్రి నాయకులు కార్యకర్తలు సహకారంతో ఈ కార్యక్రమం దిగ్విజయంగా పూర్తి చేసామన్నారు. ఈ సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ పేరు పేరు నా ధన్యవాదములు తెలియజేస్తున్నామన్నారు.

# ఆర్ అండ్ బి అధికారులు కాంట్రాక్టర్స్ తో ఎమ్మెల్యేబత్తుల రివ్యూ మీటింగ్

**కోరుకొండ జులై 18 (మీ వార్త ప్రతినిధి) తూర్పుగోదావరి జిల్లా** రాజానగరంనియోజకవర్గ శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ తన జనసేన పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఆర్ అండ్ బి అధికారులతోనూ, కాంట్రాక్టర్లతోనూ నియోజకవర్గంలో ఎప్పటి నుండో నిలిచిపోయిన పలు రహదారులపై రివ్యూ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారితో ఆయన మాట్లాడుతూ,సీతానగరం మండలంలో తొర్రేడు,చిన్న కొండేపూడి రోడ్డు శిధిలావస్థలో ఉండి, గత పదేళ్లుగా ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని,రోడ్డు కూడా సకాలంలో పూర్తవట్లేదని దానికి రకరకాల సమస్యలు వచ్చాయని అన్నారు. అయితే గత ప్రభుత్వ హయాంలో చూస్తే బిల్లులు చెల్లించక కాంట్రాక్టర్స్ నానా ఇబ్బందులు పడి అప్పుల పాలయ్యామని కాంట్రాక్టర్ లుఆవేదన చెందుతున్నారని కానీ ఇప్పుడు కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కాంట్రాక్టర్ కీ ఇంచుమించు బిల్స్ అన్నీ చెల్లించడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా వారికి అప్పుడు రేట్లయినా కూడా ఇప్పుడు నష్టం వచ్చిన సరే ఆ పనిని పూర్తి చేయడానికి అంగీకరించి పనిని పునః ప్రారంభిస్తున్నారన్నారు. శుక్రవారం ఆర్ అండ్ బి అధికారులు,కాంట్రాక్టర్స్ ఏర్పాటు చేసిన సమావేశం లో మాట్లాడుకుని రాబోయే మూడు నెలల్లో సుమారు అక్టోబర్ నెల ఆఖరికి ఆ రోడ్డుని పూర్తి చేస్తామని కాంట్రాక్టర్స్ హామీ ఇవ్వడంతో, ఆర్ అండ్ బి అధికారులు కూడా పూర్తి స్థాయి లో అక్టోబర్ 31కి పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారన్నారు. దీనిని సీతానగరం మండల ప్రజలందరికి శుభవార్తగా తెలియజేస్తున్నామన్నారు. అదేవిధంగా రాపాక నుండి గంగాలమ్మ తల్లి గుడి వరకూ రోడ్డు చాలా అధ్వానంగా ఉందని ఆర్ అండ్ బి అధికారుల ఇచ్చినటువంటి రిపోర్ట్స్ ప్రకారం డి పి ఆర్ ను సంబంధిత అధికారులకు, మంత్రి దృష్టికి



తీసుకెళ్లడం జరిగిందన్నారు.దాని పనుల నిమిత్తం 2కోట్ల20 లక్షల రూపాయలు విడుదల చేయడం జరిగిందని వచ్చే వారంలోనే పనులు మొదలవుతాయన్నారు.అలాగే బ్లాక్ పబ్లిక్ హెల్త్ యూనిట్ రాజానగరంలో 50లక్షలతోను, కోరుకొండ మండలంలో మరొక 50లక్షలతోను రెండు బ్లాక్ లకు గ్రాంట్ రావడం జరిగిందని,వాటినీ త్వరలోనే పనులు ప్రారంభిస్తామన్నారు. అలాగే 1కోటి 50లక్షల రూపాయలతో రెండు రోడ్లు ముక్కినడలో ఒకటి, సంపత్ నగరంలో ఒకటి, వాటినీ త్వరలో మిగిలి పోయిన రోడ్డు పూర్తి చేస్తామన్నారు. అలాగే నామవరంరోడ్డు నిర్మించాలని దానిని వారం రోజుల్లో శంకుస్థాపన చేసి ప్రారంభిస్తామన్నారు.ఈ రోడ్లు పనులన్నీ సకాలంలో పూర్తయ్యే విధంగా ప్రణాళికలు వేసుకొని పనిచేయాలని అధికారులకు సూచించడం జరిగిందన్నారు.అలాగే మూడు ఎన్ డి బి రోడ్స్ మన రాజానగరం నియోజకవర్గంలో మిగిలి పోయాయనిఅవి రాజానగరం నుండిగాదరాడ,కాపవరం నుండిముగ్గళ్ల,చినకొండేపూడి,చీపురుపల్లి వరుకు ఉన్న రోడ్లు చాలా భయంకరమైన దుస్థితిలో ఉన్నాయన్నారు. ఇవి చేస్తున్న కాంట్రాక్టర్ కి మొదటి నుంచి 30కోట్ల రూపాయలు బిల్స్ ఆగిపోవడం, పనులు మధ్యలోనే ఆపేయ్యడం జరిగిందని,పెండింగ్ లో ఉన్న బిల్స్ ఈ నెలలో ప్రభుత్వం ఇచ్చేవిధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. బిల్స్ వస్తే ఆగస్టు మొదటి వారంలోనే ఆరోడ్లు పనులు ప్రారంభిస్తారని తెలిపారు.ఈ రివ్యూ మీటింగ్ లో ఆర్ అండ్ బి అధికారులు, కాంట్రాక్టర్లు,పలువురు పాల్గొన్నారు.

## మీలా వంశి ఆధ్వర్యంలో ఘనంగా మాజీ మంత్రి జగదీష్ రెడ్డి జన్మదిన వేడుకలు..



**సూర్యాపేట జులై 18:(మీ వార్త)** బిఆర్ఎస్ పార్టీ నాయకులు 33 వ వార్డు ఇంచార్జ్ మీలా వంశీ స్వాతి ఆధ్వర్యంలో మాజీ మంత్రి సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీశ్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రం శ్రీరామ్ నగర్ కలెక్టరేట్ రోడ్డు వద్ద కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వార్డ్ లోని శ్రీరామ్ నగర్ రోడ్ నెంబర్ వన్ నుంచి రోడ్ నెంబర్ 6 వరకు రోడ్డు మార్గాలను తెలియజేసే పేర్లతో ఇనుప స్తంబాలని నిర్మాణం చేసి ఆయా రోడ్ల వద్ద ఏర్పాటు చేశారు.. ఈ సందర్భంగా మీలా వంశీ మాట్లాడుతూ మాజీ మంత్రి తెలంగాణ సూర్యాపేట జిల్లా అభివృద్ధి ప్రదాత గుంటకండ్ల జగదీశ్ రెడ్డి జన్మదిన వేడుకలు జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని జగదీశ్వర్ రెడ్డి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షను వ్యక్తం చేశారు. తాము శ్రీరామ్ నగర్ లో రోడ్ల నిర్మాణం కోరినప్పుడు మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి వెంటనే నిధులు మంజూరు చేయించారని వారికి ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలియజేశారు. తన సొంత ఖర్చులు 20000 ఖర్చుపెట్టి శ్రీరామ్ నగర్ రోడ్ నెంబర్ 1 నుంచి రోడ్ నెంబర్ 6 వరకు ఐరన్ రాడ్లతోని నేమ్ బోర్డ్స్ ఏర్పాటు చేయడం జరిగిందని ఈ నేమ్ బోర్డుల ద్వారా ప్రజలకు చిరునామా తెలియడం సులభంగా ఉంటుందని ఆయన అన్నారు. మాజి మంత్రి జగదీష్ రెడ్డి ఆశీస్సులతో తాను వార్డులో నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల మీద నిరంతరం అధికారులు దృష్టికి తీసుకుని వెళ్లి ప్రజలకు తన వంతు సేవ చేస్తున్నాని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ సభ్యులు తలకోట లక్ష్మయ్య, వెంపటి శబరినాద్, మంచాల శ్రీనివాస్ గుప్తా, శ్రీరంగం రాము, యామ సంతోష్,ఇంకా వార్డుకు చెందిన నాయకులు మహంకాళి శివ, వెంపటి శ్రీను, రాజేష్,గూడూరు రవి,ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు

## నూకాలమ్మ ఆలయ అభివృద్ధికై రూ .25, 116 విరాళం అందజేసిన కర్పూరం త్రివిక్రమ రావు



**జంగారెడ్డిగూడెం (మీ వార్త విలేఖరి జులై)18** జంగారెడ్డిగూడెం లో వేంచేసి ఉన్న నూకాలమ్మ అమ్మవారి ఆలయాన్ని దర్శించుకున్న కర్పూరం త్రివిక్రమ రావు కుటుంబ సభ్యులు దర్శించుకున్నారు అనంతరం ఆలయ అభివృద్ధికి నిమిత్తం రూ.25,116 విరాళాన్ని దేవస్థానం చైర్మన్ రాజన్న పండు కి అందజేశారు అమ్మవారి ఆశీస్సులు ఎప్పుడూ మాకు ఉంటుందని మెట్ట ప్రాంత ఏరియాలో చల్లని తల్లి నూకాలమ్మ తల్లి అని దర్శించుకోవడం సంతోషమని జంగారెడ్డిగూడెం పట్టణ వైఎస్ఆర్సిపి అధ్యక్షులు కర్పూరం గుప్త అన్నారు వారికి దేవస్థానం చైర్మన్ రాజన్న పండు కర్పూరం త్రివిక్రమ రావు కుటుంబ సభ్యులకు ఫోటో మెమొంటో ఇచ్చి సత్కరించి తీర్థప్రసాదాలు ఇచ్చినారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు రంగోల నాగేశ్వరరావు గాలి నూకరాజు పాలుపర్తి రాము రంగోలి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

## కోడిపందాల శిబిరంపై దాడి.

ముగ్గురు అరెస్టు, రెండు కోళ్ళు స్వాధీనం.

**ఆలమూరు,జూలై 18 మీ వార్తా ప్రతినిధి:-** మండలంలోని గుమ్మిలేరు శివారు బహిరంగ ప్రాంతంలో కోడి పందాలు జరుగుతున్నాయని సమాచారం మేరకు శుక్రవారం పోలీసులు దాడులు నిర్వహించారు. ఎస్సై జి.నరేష్ తెలిపిన వివరాలు ప్రకారం ముందస్తు సమాచారం మేరకు మండల పరిధి గ్రామాల శివారు బహిరంగ ప్రాంతాలలో అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నట్లు వివరాలు అందాయన్నారు. దీంతో పోలీసుల గస్తీ తో పాటు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. దీంతో శుక్రవారం గుమ్మిలేరు శివారు ప్రాంతాల్లో కోడి పందాలు నిర్వహిస్తున్నట్లు సమాచారం వచ్చిందన్నారు. దీంతో ఆకస్మిక దాడులు నిర్వహించి ముగ్గురిని అరెస్టు చేసి, రూ. 3,090 నగదు తో పాటు రెండు కోళ్లు స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నరేష్ అన్నారు.

## పిఏసిఎస్ అధ్యక్షులు రామారెడ్డికి ఘనసత్కారం.



**ఆలమూరు,జూలై 18 మీ వార్తా ప్రతినిధి:-** మండలంలోని జొన్నాడ గ్రామానికి చెందిన పిఏసిఎస్ అధ్యక్షులు, రెడ్డి సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు మేడపాటి రామారెడ్డిని శుక్రవారం రెడ్డి సంక్షేమ సంఘం సభ్యులు ఘనంగా సత్కరించి అభినందించారు. ముందుగా ఇటీవల ప్రాథమిక వ్యవసాయ సంఘం అధ్యక్షుడిగా ఎన్నికైన మేడపాటి రామారెడ్డికి సాలువలు కప్పి, పూలమాలలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రెడ్డి సంక్షేమ సంఘం యూత్ ప్రెసిడెంట్ గొలుగూరి మహేష్ రెడ్డి, సభ్యులు తాడి శ్యాంసుందర్ రెడ్డి,తెలుగుదేశం పార్టీ నాయకులు సత్తి శ్రీనివాస్ రెడ్డి,సత్తి జ్యోతి శ్రీనివాస్ రెడ్డి,ద్వారంపూడి సతీష్ రెడ్డి,తాడి రామకృష్ణా రెడ్డి (ఆర్ కె),పడాల శివ శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

# ఆసుపత్రి మౌలిక వసతులకు మరమ్మత్తుల శుభారంభం

ధర్మవరం ప్రభుత్వ ఆసుపత్రిలో మౌలిక వసతుల మరమ్మతులు ప్రారంభం.

బోరు డ్రైనేజ్ పనులను దగ్గరుండి పర్యవేక్షించిన హరీష్ బాబు.

మంత్రి సత్య కుమార్ మార్గదర్శకత్వంలో సమగ్ర అభివృద్ధి.

ఇన్నాళ్లు నిర్లక్ష్యానికి గురైన ఆసుపత్రి సమస్యలు ఇక భవిష్యత్తులోనూ ఉండవు.

ప్రజల ఆరోగ్యమే ధ్యేయం బోరు, డ్రైనేజ్, వాటర్ సొంపు పునరుద్ధరణకు కట్టుబడి ఉన్నాం.

పారిశుద్ధ్యంపై రాజీ లేదు ప్రభుత్వ ఆసుపత్రిలో తక్షణ మార్పులు చేపడుతున్నాం.

మంత్రి నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు





**ధర్మవరం, ( శ్రీ సత్య సాయి జిల్లా) జూలై18( మీ వార్త ప్రతినిధి)** ధర్మవరం ప్రభుత్వ ఆసుపత్రిలో గత కొన్నేళ్లుగా నిర్లక్ష్యానికి గురైన మౌలిక వసతుల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ మార్గనిర్దేశనతో త్వరితగతిన చర్యలు ప్రారంభమయ్యాయి. గత పది సంవత్సరాలుగా మరమ్మత్తుల్లేకుండా నిరుపయోగంగా మారిన మంచినీటి బోరు, అలాగే నాలుగు సంవత్సరాలుగా పూడిపోయి పని చేయని డ్రైనేజ్ వ్యవస్థలను పూర్తిస్థాయిలో పునరుద్ధరించే పనులు శుక్రవారం ప్రారంభమయ్యాయి. ఆసుపత్రిలో రోగులకు కలిగే ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని మంత్రి నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు స్వయంగా ఆసుపత్రిలో ఉన్నతాధికారులతో కలిసి ఈ మరమ్మత్తుల పనులను దగ్గరుండి పర్యవేక్షించారు. ఈ పర్యవేక్షణలో భాగంగా, ఆసుపత్రి సిబ్బంది గత కొన్ని సంవత్సరాలుగా వినియోగించని వాటర్ సొంపు పరిస్థితిని హరీష్ బాబు వివరించారు. దీనిపై హరీష్ బాబు వెంటనే స్పందిస్తూ, ధర్మవరం మున్సిపల్ కమిషనర్ కి ఫోన్ ద్వారా సంప్రదించి, నిరుపయోగంగా మారిన వాటర్ సొంపును తక్షణమే మరమ్మతు చేసి అందుబాటులోకి తేవాలని అధికారులను కోరారు. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ ఇన్నేళ్లుగా ప్రజల ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేసిన పాత పాలనను వెనక్కు నెట్టి, ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ప్రజాప్రయోజనాలపై దృష్టి పెట్టింది. మంత్రి సత్యకుమార్ యాదవ్ మార్గదర్శకత్వంలో మేము చేపట్టిన ఈ చర్యలతో ఆసుపత్రిలో మౌలిక సదుపాయాలు మెరుగవుతాయి. ప్రజలు విశ్వాసంతో వైద్యం పొందే వాతావరణం నెలకొంటుంది. ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే సామాన్యులకి మౌలిక వసతులు ఉండేలా చేయడమే తమ ముఖ్య లక్ష్యమని, ప్రజల సహకారంతో ధర్మవరం ఆసుపత్రిని అన్ని విధాలా మెరుగుపరిచేందుకు మంత్రి సత్య కుమార్ యాదవ్ కట్టుబడి ఉన్నారని హరీష్ బాబు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ తిప్పేంద్ర నాయక్, డా. మాధవి, పట్టణ అధ్యక్షులు చంద్ర, జిల్లా ఉపాధ్యక్షులు ఓబ్లేష్, బిజెపి నాయకులు శ్యామరావు, బిల్లే శ్రీనివాసులు, పోతుకుంట రాజు, లక్ష్మీనారాయణ, జూటూర్ వెంకటేష్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ధర్మవరం బస్టాండ్‌ను తనిఖీ చేసిన ధర్మవరం రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్







**ధర్మవరం, ( శ్రీ సత్యసాయి జిల్లా) జూలై18( మీ వార్త ప్రతినిధి)** గౌరవ సత్యసాయి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు, ధర్మవరం రెవెన్యూ డివిజనల్ అధికారి ప్రజల్లో ఏపీఎస్ఆర్టీసీ సేవల పట్ల నమ్మకాన్ని పెంచడం మరియు ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలను కల్పించడం. కోసం తీసుకోవలసిన చర్యలపై ఏపీఎస్ఆర్టీసీ బస్టాండ్‌ను ఆకస్మిక తనిఖీ చేసి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ తనిఖీ సందర్భంగా, ఆర్డీఓ బస్టాండ్ పరిసరాల పరిశుభ్రత, ప్రయాణికుల నిరీక్షణ గదుల స్థితి, తాగునీటి సదుపాయాలు, సైన్‌బోర్డులు, వెలుతురు, భద్రతా ఏర్పాట్లు, చంటి బిడ్డలకు పాలు ఇచ్చు గది, పార్సిల్ కార్యాలయమును మరియు టికెట్ కౌంటర్లను పరిశీలించారు. ప్రత్యేకంగా మరుగుదొడ్ల పరిశుభ్రత మరియు ప్రయాణికుల భద్రతపై దృష్టి సారించారు. ఆర్డీఓ ర టీ సి అధికారుల తో మరియు సిబ్బందితో మాట్లాడి, ప్రయాణికులు ఎదుర్కొంటున్న సమస్యలపై వెంటనే చర్యలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా మరుగుదొడ్లు, పారిశుధ్యం, బస్సుల సకాలంలో రాకపోకలు, టైమ్ టేబుల్ ప్రదర్శనపై శ్రద్ధ పెట్టాలన్నారు. అలాగే ప్రజల ఫిర్యాదులను స్వీకరించే పద్ధతులు సరైన విధంగా పనిచేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ తనిఖీ జిల్లా కలెక్టర్ పర్యవేక్షణలో జరుగుతున్న విస్తృత ప్రయత్నాలలో భాగమని ఆర్డీఓ తెలిపారు. ఏ పి స్ ర టీ సి సేవలపై ప్రజల విశ్వాసం పెరిగేలా చేయడం, మరియు ఎక్కువ మంది ప్రజలు ప్రభుత్వ బస్సు సేవలను వినియోగించేలా ప్రోత్సహించడమే ఈ చర్యల ఉద్దేశ్యమని చెప్పారు. ఏ పి స్ ర టీ సి తో పాటు సంబంధిత అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేసి త్వరితగతిన బస్టాండ్‌లో కనుగొనదగ్గ మార్పులు తీసుకురావాలని ఆర్డీఓ సూచించారు. ఈ కార్యక్రమములో ఆర్టీసీ డిపో మేనేజరు మరియు సిబ్బంది పాల్గొనడం జరిగినది.

# సిఐటియు ఆధ్వర్యంలో నేటినుండి డైలీవేజ్ పారిశుద్ధ్య కార్మికుల సమ్మె





**ధర్మవరం, ( శ్రీ సత్య సాయి జిల్లా ) జూలై 18( మీ వార్త ప్రతినిధి)** రోజువారి వేతనం 400 రూపాయల నుండి 600 రూపాయలకు పెంచాలని డిమాండ్ చేస్తూ విధులను బహిష్కరించి సమ్మెలోకి వెళ్లిన డైలీవేజ్ పారిశుద్ధ్య కార్మికులు స్థానిక మున్సిపల్ ఆఫీసునందు శిబిరం ఏర్పాటు చేసి ఈరోజు నుండి మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులతో పాటు సమ్మెలో పాల్గొనడం జరిగింది ఈ కార్యక్రమానికి మున్సిపల్ కార్మిక సంఘం శ్రీ సత్య సాయి జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మీనారాయణ ముఖ్య అతిథిగా పాల్గొనడం జరిగింది ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి లక్ష్మీనారాయణ, సిఐటియు మండల కన్వీనర్ జె వి రమణ, కో కన్వీనర్ టి,అయూబ్ ఖాన్, శ్రీ సత్య సాయి వాటర్ వర్క్స్ జిల్లా అధ్యక్షులు నరేష్ పారిశుద్ధ్య కార్మిక సంఘం అధ్యక్ష కార్యదర్శులు ఎం బాబు , లక్ష్మి ఓబులేసు, మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మిక సంఘం అధ్యక్ష కార్యదర్శులు బొగ్గు నాగరాజు, జయ, మాట్లాడుతూ ధర్మవరం మున్సిపల్ పరిధిలో కరోనా సమయంలో తీసుకున్నటువంటి మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు రోజువారి వేతనం పెంచాలని మున్సిపల్ కమిషనర్ కి, మున్సిపల్ చైర్మన్ కి,గత ఐదు నెలలుగా వినతి పత్రాలు ఇస్తున్నా, ఇంతవరకు వేతనాలు పెంచకపోవడంతో కార్మికులు సమ్మెలోకి వెళ్లాల్సి వచ్చిందన్నారు, గత 5 సం,రాలుగా నిత్యవసర సరుకుల ధరలు, కరెంటు చార్జీలు, గ్యాస్ రేట్లు, ఇంటి అద్దెలు, ఒకటికి నాలుగింతలు పెరిగినప్పటికీ కార్మికుల వేతనాలు పెంచకపోవడం చాలా దుర్మార్గామన్నారు, రాష్ట్ర ప్రభుత్వం కానీ, ప్రభుత్వ అధికారులు కానీ ఇప్పటివరకు వారికి కనీస వేతనం అమలు చేయకుండా వెట్టి చాకిరి చేయించుకుంటున్నారు పట్టణ జనాభా ప్రతిపాదికన 400 మంది కార్మికులు ఉండవలసిన ధర్మవరం మున్సిపాలిటీలో కేవలం 253 మంది కార్మికులతోనే పని చేయించుకుంటూ వారిపైన పని భారం మోపుతున్నారన్నారు అదేవిధంగా మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికుల రిలే నిరాహార దీక్షలు నేటితో 23 రోజులకు చేరుకుంది,కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలు,అమలు చేయాలని, అదేవిధంగా మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులు అనారోగ్య కారణాలవలన చనిపోయిన వారి కుటుంబాలకు ఉపాధి కల్పించలన్నారు ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం కార్మిక సంఘాల నేతలతో చర్చలుజరిపి, కార్మికులకు న్యాయం జరిగే విధంగా చూడాలని, లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఇంజనీరింగ్ రెగ్యులర్ కార్మికులు, మున్సిపల్ రెగ్యులర్ పారిశుద్ధ కార్మికులు అదేవిధంగా ఆప్కాస్ కార్మికులు మద్దతుతో సమ్మెను మరింత ఉధృతం చేస్తామని ప్రభుత్వానికి హెచ్చరించడం జరిగింది ఈ కార్యక్రమంలో కార్మిక సంఘంల నాయకులు అనిల్. వెంకట రాముడు, బి,ప్రసాద్, ఆదినారాయణ, తదితరులు పాల్గొన్నారు

## ఎట్టకేలకు ప్రభుత్వ కార్యాలయాల మార్గాలకు విముక్తి




**ఆలమూరు,జూలై 18 మీ వార్తా ప్రతినిధి:-** ఎట్టకేలకు ప్రభుత్వ కార్యాలయాల సముదాయాల మధ్య మార్గాలకు సిసి రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేయడంతో విముక్తి కలగనుంది. ఈ మేరకు శుక్రవారం ఎమ్మెల్యే బండారు సత్యానందరావు రెవెన్యూ కార్యాలయ ప్రాంగణంలో సీసీ రహదారుల నిర్మాణానికి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులు రూ.17 లక్షలతో రెవెన్యూ ప్రాంగణంలో నుండి మూడు విభాగాలుగా రహదారుల నిర్మాణానికి ఎమ్మెల్యే భూమిపూజ చేసి కొబ్బరికాయ కొట్టారు. రహదారుల అభివృద్ధి ద్వారా గత కొన్నేళ్లుగా రెవెన్యూ ప్రాంగణాన్ని పట్టి పీడిస్తున్న సమస్యలు పరిష్కారం అవుతున్నాయని హర్షధ్వానాల మధ్య ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తోరాటి లక్ష్మణరావు, ఆలమూరు డిసి అధ్యక్షుడు మెర్ల గోపాలస్వామి, నియోజకవర్గ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు వంటిపల్లి పాపారావు, ఎంపీడీవో ఏ.రాజు, తాహాసిల్దార్ కె.జె.ప్రకాష్ బాబు, సబ్ రిజిస్టర్ సరోజినీ కుమారి, ఏపీఓ అరుణ కుమారి, సర్పంచ్ నాతి లావణ్య కుమార్ రాజా, టిడిపి మండల అధ్యక్ష, కార్యదర్శులు ఈదల సత్తిబాబు, నాగేశ్వరరావు, సొసైటీ చైర్ పర్సన్ వంటిపల్లి సతీష్, కూటమి నేతలు అయినవిల్లి సత్తిబాబు గౌడ్, రామానుజుల శేషగిరిరావు, ఈదల నల్లబాబు, ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, నాయకులు, కార్యకర్తలు సిబ్బంది పాల్గొన్నారు.

## ఎంపీడీవో రాజును అభినందించిన అంగన్వాడీల మండల సంఘం



**ఆలమూరు,జూలై 18 మీ వార్తా ప్రతినిధి:-** స్థానిక మండలానికి ఇంచార్జ్ డిఎల్పిఓ, ఎంపీడీవోగా విధులు నిర్వహిస్తున్న ఏ.రాజుకు ప్రపంచ యోగా దినోత్సవం కార్యక్రమాల్లో అందించిన ఉత్తమ సేవలకు గాను అవార్డ్ పొందిన విషయం విధితమే. దీంతో శుక్రవారం మండల అంగన్వాడీల సంఘం ఆధ్వర్యంలో ఎంపీడీవో రాజు కి పూలమాలలు వేసి, దుస్సాలువా కప్పి, అభినందించి ఘనంగా సత్కరించారు. అలాగే మరిన్ని విశిష్ట సేవలు అందిస్తూ ఉత్తమ శ్రేణితో పాటు ఉన్నత శిఖరాలు అధిరోహించాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీలు సరోజినీ రాణి, లక్ష్మి కుమారి,సూర్యకుమారి,రామలక్ష్మి, ఆనందకుమారి, వరలక్ష్మి, మణి, శ్యామల, తదితరులు పాల్గొన్నారు.

## కూటమి పాలన సమపాళ్ళలో సంక్షేమం, అభివృద్ధి.

కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు.



**ఆలమూరు,జూలై 18 మీ వార్తా ప్రతినిధి:-** కూటమి ఏడాది పాలన పట్ల ప్రజల్లో సంతృప్తి, సంతోషం కనబడుతున్నాయని కొత్తపేట శాసనసభ్యులు బండారు సత్యానందరావు వ్యాఖ్యానించారు. ఆలమూరులో జరిగిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్లి కూటమి పాలనలో ప్రజలకు అందుతున్న సంక్షేమం, అభివృద్ధి ఫలాల గురించి ఆరా తీశారు. ఏడాది పాలనలో ఎన్నో అభివృద్ధి ఫలాలు ప్రజలకు అందాయన్నారు. సమస్యలు ఏమన్నా ఉంటే తెలియజేయాలని కోరారు. తల్లికి వందనం, మహిళలకు ఏడాదికి ఉచితంగా మూడు సిలిండర్లు వంటి సంక్షేమ పథకాలు పట్ల మహిళలు ఎమ్మెల్యే బండారు వద్ద ఆనందాన్ని వ్యక్తం చేశారు. త్వరలోనే అన్నదాత సుఖీభవ, మహిళలకు ఉచిత బస్సు పథకం అమలు చేస్తున్నామని ఎమ్మెల్యే బండారు వారితో అన్నారు. సంక్షేమంతో పాటు గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలు సైతం వేగంగా జరుగుతున్నాయని తెలిపారు.

## శ్రీరావులమ్మ ఆలయంలో ప్రత్యేక కుంకుమ పూజలు

ఆకట్టుకున్న శాకాంబరీ అలంకరణ



**ఆలమూరు,జూలై 18 మీ వార్త ప్రతినిధి:-** మండలంలోని సంధిపూడిలో వేంచేసియున్న గ్రామదేవత శ్రీరావులమ్మ ఆలయంలో నిర్వహించిన కుంకుమ పూజలు భక్తులను విశేషంగా ఆలరించాయి. విశ్వావసు నామ సంవత్సరం ఆషాఢ అష్టమి విశిష్టతను పురస్కరించుకుని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సుమారు250 కేజీల బరువైన 58 రకాల కూరగాయలు, పండ్లు, ఆకుకూరలతో అమ్మవారిని శాకంబరీగా అలంకరించారు. ఈసందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. అనంతరం ప్రముఖ వేద పండితులు గుండు బ్రహ్మన్న వేద మంత్రోచ్ఛరణల మధ్య మహిళలు స్థానిక ఆలయ కమిటీ సమకూర్చిన పూజా ద్రవ్యాలతో కుంకుమ పూజలు నిర్వహించారు. అలాగే చొప్పెల్లలో ఇటీవల పునః నిర్మాణం జరుపుకున్న శ్రీకనక మహాలక్ష్మి అమ్మవారు భక్తులకు శాకంబరీ రూపంలో దర్శనమిచ్చారు.

# సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో వేగం పుంజుకోవాలి

**పార్టీ ఆదేశాల్ని మనం పాటించి తీరాల్సిందే**

**ఆత్మకూరు మండల టిడిపి నాయకులతో పరిటాల శ్రీరామ్**



**అనంతపురం జిల్లా, జూలై 18( మీ వార్త ప్రతినిధి )** మనం చేస్తున్న అభివృద్ధి సంక్షేమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత మనపై ఉందన్న శ్రీరామ్ సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో వేగం పుంజుకోవాలని రాప్తాడు నియోజకవర్గం ఆత్మకూరు మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయకులకు ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జి పరిటాల శ్రీరామ్ సూచించారు. అనంతపురంలోని తన క్యాంపు కార్యాలయంలో ఆత్మకూరు మండల తెలుగుదేశం పార్టీ నాయకులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కే.ఎస్.ఎస్, పోలింగ్ బూత్, యూనిట్, క్లస్టర్ ఇన్చార్జిలు, ఇతర మండల నాయకులు పాల్గొన్నారు. ప్రస్తుతం సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం ఎంతవరకు వచ్చిందన్నది.. పోలింగ్ బూత్ ల వారీగా ఆయన వివరించారు. చాలా చోట్ల తక్కువగా నమోదు కావడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. అక్కడ బూత్ ఇన్చార్జిలు ఏం చేస్తున్నారని ఆయన ఆరా తీశారు. ఐదేళ్లపాటు వైసీపీని ఎదుర్కొని మనం అధికారంలోకి వచ్చామన్నారు. ఇప్పుడు ఆర్థికంగా ఎంతో లోటు ఉన్నప్పటికీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తొలి ఏడాదిలోనే అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తున్నారన్నారు. గతంలో 2014 నుంచి 2019 వరకు మనం చేసిన అభివృద్ధి సంక్షేమాన్ని ప్రజలకు వివరించ లేకపోయమన్నారు. దీని కారణంగానే 2019లో ఓటమిని చవిచూసామన్నారు. ఇప్పుడు అలాంటి పరిస్థితి ఉండకుండా తొలి ఏడాదిలోనే మనం చేసిన అభివృద్ధి గురించి ప్రజల్లోకి తీసుకెళ్లాలని పార్టీ అధిష్టానం ఆదేశించిందన్నారు. పార్టీ అధిష్టానం ఆదేశం ఏదైనా సరే మనం పాటించి తీరాలన్నారు. ఇక్కడ సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం ద్వారా మనం ప్రజల్లోకి వెళ్లేందుకు ఒక మంచి అవకాశం అని.. ఇంకా ప్రజలకు ఏమైనా చేయాలన్నది తెలుసుకోవచ్చన్నారు. ప్రభుత్వానికి కూడా మనం అవసరమైనవి అడిగే అవకాశం ఉంటుందని శ్రీరామ్ అన్నారు. ఇంత మంచి కార్యక్రమం విషయంలో నిర్లక్ష్యం తగదన్నారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకొని నిర్ణీత గడువు లోపు టార్గెట్ చేరుకోవాలని సూచించారు.

# ఐదేళ్లు వారు చేయలేనిది ఒక్క ఏడాదిలోనే చేసి చూపిస్తున్నాం









**గ్రామాల్లో అభివృద్ధి, ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందిస్తున్నాం**

**ముఖ్యమంత్రి చంద్రబాబు మార్క్ సుపరిపాలన ఇది.. పరిటాల సునీత**


**రామగిరి మండలం సుద్దకుంటపల్లిలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం**

**రామగిరి కేజీబీవీలో 1.60 కోట్లతో అదనపు భవనాల నిర్మాణానికి భూమి పూజ**

**అనంతపురం జిల్లా, జూలై 18( మీ వార్త ప్రతినిధి )** ఐదేళ్ల వైసిపి పాలనలో చేయలేని పనులను. ఒక ఏడాదిలోనే చేసి చూపిస్తున్నామని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. రామగిరి మండలం సుద్ద కుంటపల్లిలో జరిగిన సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. అంతకుముందు రామగిరి కస్తూరిబా పాఠశాలలో 1కోటి 60 లక్షల రూపాయలతో నిర్మిస్తున్న అదనపు భవనాలకు అధికారులు, టిడిపి నాయకులతో కలిసి భూమి పూజ చేశారు. పాఠశాలలో వసతుల గురించి విద్యార్థులతో మాట్లాడారు. మొత్తం పాఠశాలల్లో ఉన్న అన్ని గదులను పరిశీలించారు. అక్కడున్న ఉపాధ్యాయులకు కొన్ని సూచనలు చేశారు. అనంతరం సుద్ధకుంటపల్లి గ్రామానికి వెళ్ళగా అక్కడ గ్రామస్తులు, టిడిపి నాయకులు ఘనస్వాగతం పలికారు. ఎమ్మెల్యే సునీత ఇంటింటికి వెళ్లి ఏడాది కాలంలో గ్రామంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల గురించి వివరించారు. అలాగే రామగిరి మండలంలో ఎంత అభివృద్ధి చేశామన్నది ప్రజలకు తెలియజేశారు. పథకాల గురించి కూడా ఆరా తీశారు. తల్లికి వందనం, పింఛన్లు, ఉచిత గ్యాస్ సిలిండర్లు అందుతున్నాయా లేదా అని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. సంక్షేమ పథకాల విషయంలో దాదాపుగా అన్నిచోట్ల సంతృప్తి కనిపించింది. ఎమ్మెల్యే సునీత దృష్టికి కొన్ని సమస్యలు తీసుకురాగా వాటి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కుంటిమద్ది పంచాయతీలో 2 సీసీ రోడ్లు 32 లక్షల 50 వేలతో నిర్మించామన్నారు. 602 మందికి సంవత్సరానికి 3 కోట్ల 13 లక్షలు ఎన్టీఆర్ భరోసా పింఛన్లు, ముగ్గురికి 15 లక్షల సీఎం సహాయ నిధి అందిందన్నారు. 19 మందికి 14 లక్షల 83 వేలు సబ్సిడీతో డ్రిప్పు స్ప్రింక్లర్లు అందజేసినట్లు చెప్పారు. తల్లికి వందనం 544 మందికి 70 లక్షలు 72 వేలు అందిందని,1402 రేషన్ కార్డులు ఇతర సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు వివరించారు. ఒక రామగిరి మండలంలోనే వివిధ పథకాల కింద 18 కోట్ల రూపాయలతో రోడ్ల నిర్మాణాలు చేపట్టినట్లు చెప్పారు. పాఠశాలల్లో 1 కోటి 67 లక్షలతో సౌకర్యాలు అదనపు గదుల నిర్మాణం చేపట్టినట్లు చెప్పారు. ఇలా చెబుతూ పోతే ఏడాది కాలంలోనే వైసిపి నాయకులు చేయలేని అభివృద్ధి సంక్షేమాన్ని చూపించమన్నారు. ప్రతి గ్రామంలో మనం చేసిన అభివృద్ధి కనిపిస్తుందన్నారు. ప్రతి ఇంట్లో సంక్షేమ పథకాలు అందాయన్న సంతోషం కూడా కనిపిస్తోందని అన్నారు. రానున్న నాలుగేళ్లలో అన్ని చెరువులకు నీరు అందించడంతోపాటు... ఇచ్చిన ప్రతి ఒక్క హామీని నెరవేరుస్తామని ఎమ్మెల్యే సునీత తెలిపారు.

# తెదేపా కార్యాలయం లో జరిగిన సమావేశంలో పాల్గొన్న పరిశీలకుడు పెన్మెత్స త్రినాధరాజు




**ఏకగ్రీవంగా పట్టణ వార్డు ఎన్నికలు**

**జంగారెడ్డిగూడెం (మీ వార్త విలేఖరి) జులై 18** జంగారెడ్డిగూడెం పట్టణం లో శుక్రవారం 1వ నుండి 11వ వార్డుల వరకు పార్టీ సంస్థాగత ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగాయని అధ్యక్షుడు కొండ్రెడ్డి కిషోర్ తెలిపారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా కైకలూరు ఏ ఎం సి చైర్మన్, నియోజకవర్గం పరిశీలకుడు పెన్మెత్స త్రినాధరాజు పాల్గొన్నారు. పట్టణంలో నాయకులు కార్యకర్తలు క్రమశిక్షణ గా ఉన్నారని, వార్డు కమిటీలు ఏకగ్రీవంగా జరగడం సంతోషకరమని ఈ సందర్భంగా ఆయన అభినందనలు తెలిపారు రాబోయే రోజుల్లో నామినేట్ పదవులు కూడా ఏ విభేదాలు లేకుండా నాయకులు అందరూ కూర్చుని సమిష్టిగా నిర్ణయించాలని కోరారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ నంబూరి రామచంద్రరాజు రాష్ట్ర బి.సి కార్పొరేషన్ డైరెక్టర్ చిట్టిబోయిన రామలింగేశ్వరావు, కౌన్సిలర్ తెలగారపు జ్యోతి, పరిమి సత్యనారాయణ మాజీ అధ్యక్షులు రావూరి కృష్ణ పాతూరి అంబేద్కర్, పెనుమర్తి రామ్ కుమార్,మద్దిపాటి నాగేశ్వరావు, బొబ్బర రాజ్ పాల్,చెరుకూరి శ్రీధర్ గుమ్మడి ప్రసాద్, అల్లూరి రామకృష్ణ,షేక్ యాకుబ్ తూటికుంట దుర్గారావు,కోనేటి చంటి, నంగులూరి జగత్ కుమార్,గెడా సుబ్రహ్మణ్యం,కంచర్ల బుల్లియ్య, కొంచాడ ప్రసాద్,దుర్గేష్, తెలగారపు సాయి, ఇతర 29 వార్డు,అధ్యక్ష,కార్యదర్శులు పాల్గొన్నారు.

## గ్రంథాలయాలతోనే విజ్ఞానాభివృద్ధి సాధ్యం.

**ఎమ్మెల్యే బండారు సత్యానందరావు.**



**ఆలమూరు,జూలై 18 మీ వార్తా ప్రతినిధి:-** గ్రంథాలయాలతోనే సమాజంలో విజ్ఞానాభివృద్ధి సాధ్యమవుతుందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు వ్యాఖ్యానించారు. 15 ఆర్థిక సంఘం నిధులు రూ. 6 లక్షలు, గ్రామపంచాయతీ అభివృద్ధి నిధులు రూ. 4లక్షలతో మొత్తం రూ.10 లక్షలతో ఆలమూరు శాఖా గ్రంథాలయంలో నూతనంగా నిర్మించిన పై అంతస్తు భవనాన్ని శుక్రవారం ఎమ్మెల్యే బండారు తన చేతుల మీదుగా ప్రారంభించారు. గ్రంథాలయంలో పాఠకులకు అందుబాటులో ఉన్న పుస్తక భాండాగారాన్ని పరిశీలించారు. పుస్తకాలను పరిశీలిస్తూ కొంతసేపు ఆహ్లాదంగా గడిపారు. ఆలమూరు గ్రామం ఎందరో కవులు, రచయితలకు ఆలవాలమన్నారు. గ్రంథాలయంలో అందుబాటులో ఉన్న పోటీ పరీక్షల పుస్తకాల గురించి గ్రంథాలయాధికారి నమశ్శివాయని ఆరా తీశారు. ఇంకా ఏమేమి కాంపిటీటివ్ పుస్తకాలు కావాలనుకుంటున్నారో పాఠకులను అడిగి తెలుసుకున్నారు. యువత గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకుంటే ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని ఈ సందర్భంగా ఆయన అభిప్రాయపడ్డారు.

## ఐఐటీ విద్యార్థి వెంకటరాజును సత్కరించిన కాపు అభ్యుదయ సంఘం



**ఆలమూరు,జూలై 18 మీ వార్తా ప్రతినిధి:-** జేఈఈ ప్రవేశ పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభను కనబరిచి ముంబైలో ఐఐటీ కళాశాలలో సీటు సాధించిన మండలంలోని సంధిపూడి గ్రామానికి చెందిన విద్యార్థి తోట మోహన్ నాగ వీర వెంకటరాజును గురువారం మండపేటలోని కాపు అభ్యుదయ సంఘం ఘనంగా సత్కరించింది. సంఘం ప్రెసిడెంట్ జిన్నూరి సాయిబాబు,వర్రే సత్యనారాయణ,యాళ్ల శ్రీను, మెండు బాపిరాజు, ఈలి తాతజీ, దూలం నాగు మొదలైన వారి ఆధ్వర్యంలో విద్యార్థిని సాలువాలు,పూలమాలలతో ఘనంగా సత్కరించి, అభినందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తోట రాజు జేఈఈ అడ్వాన్స్ లో ర్యాంక్ సాధించి ఐఐటీ సీటును బొంబాయిలో సాధించడం తమకు గర్వంగా ఉందని, ఇదే పట్టుదలతో ముందుకు వెళ్లి మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహిస్తూ, గ్రామానికి మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకువస్తూ సమాజానికి ఉపయోగపడాలని కోరారు. అలాగే రాబోయే కాలంలో చదువుకి ఎప్పుడు ఏ అవసరం వచ్చినా మా కాపు సంగం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. అనంతరం విద్యార్థి చదువుకి ఉపయోగించాలని కొంత నగధు బహుమతిని అందజేశారు.ఈ మేరకు తన కుమారున్ని అభినందించి చదువుకి అండగా ఉండటానికి స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన మండపేట కాపు అభ్యుదయ సంఘానికి ఆ విద్యార్థి తండ్రి తోట వెంకటేశ్వర్లు కృతజ్ఞతలు తెలిపారు.

## కారంచేడు పోరాటం స్ఫూర్తిదాయకం.




**ఆలమూరు,జూలై 18 మీ వార్తా ప్రతినిధి :-** కారంచేడు ఘటనకు 40 ఏళ్ల దళితుల ప్రతిఘటన పోరాటం అందరికీ స్ఫూర్తిదాయకమని అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షులు జే సత్తిబాబు అన్నారు. ఆయన అధ్యక్షతన సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు శుక్రవారం మండలంలోని బడుగువానిలంక గ్రామంలో కారంచేడు మాతృవీరుల సంస్మరణ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి న్యూ డెమోక్రసీ జిల్లా సీనియర్ నాయకులు పి వెంకట నాయుడు, భారత కార్మిక సంఘాల సమైక్య ఐఎఫ్టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు కామ్రేడ్ ఎమ్ ఏసు ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రసంగించారు. ముందుగా కారంచేడు దళిత అమరవీరులకు రెండు నిమిషాలు మౌనం పాటించి సంతాపం తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కారంచేడులో జరిగిన నరమేధాన్ని ఖండిస్తూ దేశంలో దళితులు ప్రజాసామికవాదులు తిరుగుబాటు చేశారని తద్వారా దళితుల ఆత్మ దేర్యం పెరిగిందని ఆ పోరాటం ఫలితంగా దళితులకు రక్షణ చట్టాలు ఏర్పడ్డాయన్నారు. ఈ పోరాటాన్ని దళితులు స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. మోడీ ప్రభుత్వం దళిత కులం కాలరాస్తూ రాజ్యాంగం పక్కనపెట్టి మనువాదాన్ని అమలు చేస్తుందని దీనికి వ్యతిరేకంగా దళితులు పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు గంటా బాలరాజు,పార్టీ డివిజన్ నాయకులు తూలూరి ప్రేమనందం,రంపా జాను,బడుగు వెంకట్రావు,కప్పల సూర్యారావు,బడుగు కళావతి,ఉండ్రాసపు యెహేను,తదితరులు పాల్గొన్నారు.


## సీఎం సహాయ నిధి ద్వారా పేదలకు చంద్రన్న ఆపన్న హస్తం




**చింతలపూడి (మీ వార్త విలేకరి) జూలై 18** క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గంలోని 54 మంది లబ్ధి దారులకు శుక్రవారం సీఎంఆర్ఎఫ్ కింద సుమారు 45 లక్షల విలువ గల చెక్కులను పంపిణీ చేశారు ఇప్పటివరకు ఏడాది కాలంలో చింతలపూడి నియోజవర్గంలో సుమారు మూడు కోట్ల వరకు సీఎం సహాయ నిధి ద్వారా పేద ప్రజలకు ఆదుకోగలిగామని చింతలపూడి శాసన సభ్యులు రోషన్ కుమార్ పేర్కొన్నారు

# తపోనిష్ఠ జ్ఞాన మౌనముని బాలయోగీశ్వరుడు

సిద్ధులు సిద్ధయోగులు ఋషులు హిమాలయాలలోనో ఏ అరణ్యాల్లో తలకిందులుగానో ఒంటి కాలు మీదనో ముక్కుమూసుకునో జన ప్రవాహం లేని చోట తపస్సు చేసుకుంటారని కథలు కథలుగా చెప్పే తెలుగు కథ కావ్యా వాచకాల మధ్య సరిగ్గా 79ఏళ్ల క్రితం ఒక సామాన్యుడు ఋషియై జనావాసాల మధ్య తపస్సు చేశాడు. యోగమూ తపస్సూ ఉత్త ట్రాష్ అనుకునే అత్యాధునిక సాంకేతిక యుగంలో తన కఠోర తపోదీక్షతో అన్న పానాదులను త్యజించి మలమూత్రాలను నియంత్రించి 39 సంవత్సరాలు బ్రతికి ఈ ప్రపంచ భూమండలం మీద ఎవరికి సాధ్యం కానీది తన తపోనిష్ఠతో యోగశక్తిని చాటి చూపించాడో మౌని. అయితే ఆయన ఏనాడూ భక్తులను ఉద్దేశించి అనుగ్రహ భాషణం చేయలేదు, అతిలోక ఇతిహాస గాథ ప్రవచనాలనూ చెప్పలేదు అది గోదావరి నది లోయల మధ్య సస్యశ్యామలమైన, సారవంతమైన భూమి, ఎటు చూసినా కొబ్బరి చెట్లతో ఆహ్లాదకరమైన వాతావరణం, సుందరమైన ప్రకృతితో పాటు కవులను, పండితులను, దాతలను అందించిన నేల తూర్పు గోదావరి జిల్లాలోని కోనసీమది. ఈ పుణ్య ప్రదేశంలో అమలాపురానికి 15 ల దూరంలో ముమ్మడివరం గ్రామంలో ఒక పేద మాల కుటుంబంలో కటికదల గంగయ్య రామమ్మ దంపతులకు మూడో సంతానంగా గురువారం 1930 అక్టోబరు 23న పుత్రుడు జన్మించాడు. ఆ పిల్లవానికి సుబ్బారావు అని నామకరణం చేశారు10 సంవత్సరాల వయస్సు రాగానే వంశపారం పర్యంగా వచ్చే గోపాలక వృత్తిలో బాపన్న అనే రైతు వద్ద గోవుల కాపరిగా చేర్చారు సుబ్బారావు అయిష్టంగానే చేరాడు. గోవులను జాగ్రత్తగా చూసుకుంటూ యజమానులు చెప్పిన పనులన్నీ చేస్తుండేవాడు సుబ్బారావు. ముమ్మడివరం గ్రామంలో ఒక ఆచారం ఉండేది. శ్రీ లంక తల్లెమ్మ వారి తీర్థ సమయంలో పాలేరులను మార్చే ఆచారం ఉండేది. సుబ్బారావు ఆ తీర్థ సమయానికి ముందు తన యజమానికి మీరు ఇంకొక కొత్త పాలేరును చూసుకోండి. నేను ఇక ఈ పనిలో ఉండను అని చెప్పాడు. అప్పటికే వారి దగ్గర 3 సంవత్సరాలుగా పని చేస్తూ ఉన్నాడు. తనకు ఇష్టం లేకపోయినా కూడా తల్లిదండ్రులు మరల వెంకన్న గారి దగ్గర పాలేరుగా చేర్చారు అయితే తన 16వ ఏట 1946 మే 22న యధావిధిగా ఆవులు తోలుకొని వెళ్లిన సుబ్బారావు గోవులు ఇంటికి చేరిన తాను మటికి ఇంటికి రాలేదు పిల్లవాడు ఏమయ్యాడని కంగారుతో వెతుక్కుంటూ వెళ్ళిన తల్లిదండ్రులకు సమీపంలోని కొబ్బరితోటలో కృష్ణుడు నారదుల ఫోటోతో పద్మాసన స్థితిలో తపస్సుకు కూర్చున్నా సుబ్బారావు కనిపించాడు తల్లిదండ్రులు వారించి తీసుకొచ్చారు. ఇంటిదగ్గరా అదే బాట. ఇక లాభం లేదనుకుని ఇంటి ప్రాంగణంలోనే కొబ్బరాకులతో పందిరి కట్టారు. పదహారేళ్ల ప్రాయం వాడు కఠోర తపస్సా అని ఆనోట ఈనోట పాకి భక్తజనం పోటెత్తారు. ఆ ఇల్లు, ఆ వాడ, ఆ ఊరు ఒక ముక్తిధామం అయిపోయింది. ఈ సంగతి తెలుసుకున్న మహర్షి ఈలి వాడపల్లి ఆయన్ని దర్శించి ఇతను బాలయోగి అన్నారు. అలా ఊరు పేరుతో ఈశ్వరత్వాన్ని జోడించుకొని ముమ్మిడివరం బాలయోగీశ్వరుడైయ్యాడు తపస్సులో ఉన్న బాల యోగీశ్వరునికి తలుపులు గుమ్మాలు లేనటువంటి ఒక మందిరాన్ని నిర్మించారు. ప్రజలు స్వేచ్ఛగా దర్శించుకునే వీలు ఏర్పాటు చేశారు. అయితే అందరూ ఒకేలా ఉండరు కదా. ఆయనను ముట్టుకుంటూ, గిల్లుతూ ఆయనను అటు ఇటు కదిపే ప్రయత్నం చేసేవారు. అయినప్పటికీ వారు నిశ్చల ధ్యాన స్థితిలో ఉండేవారు. బాలయోగి తపస్సు సందేహించి అతను ప్రజలను ఏదో మోసం చేస్తున్నాడని కోనసీమలో మకుటంలేని మహారాజుగా, స్వాతం సమరయోధునిగా, ప్రముఖ రాజకీయ నాయకునిగా, "ఆవులించకుండా ప్రేవులు లెక్కించ 'మంత్రిగా, 'అపర చాణుక్యుని'గా వెలుగొందిన శ్రీ కళా వెంకటరావు గారు తనకు నమ్మకమైన వాళ్లను గూఢచారులుగా నిర్మించి మరొక పక్క ప్రభుత్వ సిఐడి ఎంక్వయిరీ చేయించి బాలయోగిలో ఏ లోపాన్నీ కనుగొవలేక పోయాడు. బాలయోగి లో ఏదో "అతిలోక మహాత్యం' వుంది. . మోసకారి కాదు" అని చివరికి బాలయోగి "తపస్సు" శక్తికి లొంగిపోయి భక్తుడుగా మారిపోయాడు నిద్రాహార అన్నపాన్యాలను త్యాగించి మలమూత్రాలను నియంత్రించి తన యోగ శక్తితో అలా రెండు సంవత్సరాల 8 నెలలు ఆయన



కనువిప్పి లోకాన్ని చూసిందీ లేదు,పెదవి విప్పి సంభాషించిందీ లేదు. 06 ఫిబ్రవరి 1949 న వ్యాసం సత్తిరాజు గారు కాకినాడ వాస్తవ్యులు. యోగీశ్వరుల దర్శనానికి విచ్చేశారు.ఆ రోజు సత్తిరాజు గారితో కనులు తెరిచి " కొంత మంది వలన నా తపస్సుకు అంతరాయం కలుగుతోంది. ఏకాంత స్థితి భగ్నం అవుతోంది. ఈ మందిరానికి తలుపులు, కిటికీలు పెట్టించి తాళం వేయమని కోరారు అందుబాటులో ఉన్న దేవుడని అందరూ పాదాల్ని స్పృశించి, చుట్టూ గుమ్మిగూడుతుంటే తపస్సుకు ఇది మార్గం కాదనుకుని ఆయన లోలోపలి గదుల్లోకి వెళ్లిపోయారు.అప్పటి వరకూ ప్రతిరోజూ దర్శనం ఇచ్చే బాలయోగి ఇక మీదట వద్దన్నారు. భక్తులు, నిర్వాహకులు కోరితే 16-2-1950 నాటి నుంచి మహాశివరాత్రి మరుసటి రోజు దర్శనానికి అనుగ్రహించారు. అప్పటి నుంచి తన అవతార పరిసమాప్తి అయిన 19.7.1985 వరకు బాలయోగి భక్తులకు దర్శనం ఇస్తూనే ఉన్నారు. 22 జూన్ 1946న తన పదహారేళ్ల వయసులో యోగ తపస్సును ప్రారంభించి, 19 జులై 1985 వరకు 39 ఏళ్లపాటు ఆహారం, నీరు, చలనం లేకుండా ఆయన మహానిర్వాణం (గొప్ప ముగింపు) వరకు కొనసాగినప్పుడు ప్రపంచం దిగ్భ్రాంతి చెంది భక్తితో లొంగిపోయింది. శ్రీమతి పమిలా స్మార్ట్ ప్రసిద్ధ బేలే నృత్య కళాకారిణి ప్రతి సంవత్సరం వచ్చి బాల యోగీశ్వరుని దర్శనం చేసుకుని వెళ్ళేవారు. భాషలో బాల యోగీశ్వరులపై గ్రంథాన్ని కూడా రచించారు. తన గురువు పాదముద్రలలో, అతని సోదరుడు బాలయోగి చిన్నవాడు కూడా 16 ఫిబ్రవరి1950న కేవలం ఎనిమిదేళ్ల వయసులో తపస్సును ప్రారంభించి 42 ఏళ్లపాటు తపస్సు కొనసాగించాడు తపస్సు చేసుకునేందుకు హిమాలయాలలోనూ, అడవులలోనూ అవసరం లేదు. ప్రజా సమూహం మధ్యలో కుడా తపస్సు చేయవచ్చు." అనే సందేశాన్ని ఇచ్చారు శ్రీ బాల యోగీశ్వరులు.మాల ఇంట పుట్టి, పాలేరుతనముండి, బాలకృష్ణునట్లు పశులగాసి పశుపతీత్వమంది పరమాత్మవైనావు నిన్ను మించి యతులు నేడు గలరె? అని బోయి భీమన్న గారు బాలయోగి పై ప్రేమ వాత్సల్యంతో తెలియజేశారు అదలా ఉంచితే ఎవరైనా ఒక వ్యక్తి 40 ఏళ్ళపాటు నిరాహారంగా, స్వీకార విసర్జనలు లేకుండా వుండటం సాధ్యమా అని ప్రశ్నలు లేవనెత్తిన తరుణంలో బాలయోగి దానికి తార్కాణంగా నిలిచారు. సంప్రదాయమైన యోగవిద్యను వశపరచుకున్న బాలయోగి అష్టాంగ యోగం ద్వారా సమాధిలోకి వెళ్ళిపోయి ఆకలి దప్పులను విసర్జించారు. భారతీయ యోగ సంప్రదాయంలో ఆపాద మస్తకము విస్తరించిన కుండలినీ శక్తిని జాగృతం చేసి, వెన్నువెన్నంటి నడిచే శుషమ్నా నాడిద్వారా ప్రయాణించి ఆజ్ఞ, విశుద్ధ, అనాహత, మునిపుర, స్వాధిస్థాన, మూలాధార చక్రాలను దాటి సహస్రార చక్రాన్ని చేరడాన్ని జీవైక్యంగా ప్రతిపాదించారు. బాలయోగి దాన్ని ఆచరణలో చేసి చూపించారు. ఇంతచేసి బాలయోగి మాట్లాడకపోలేదు. అదికూడా యోగంలో ఉన్న ఒకటి రెండు సందర్భాల్లోనే. చివరికి ఆయన భక్తులు చెప్పమంటే "భగవంతుని ధ్యానించడానికి అరణ్యం వెళ్ళనవసరం లేదు. ప్రపంచము నందు ఒక్క సూర్యుడే ఇంత ప్రకాశముగా ఉన్నాడు. కోటి సూర్య ప్రకాశము గల భగవంతుడు ఎంత ప్రకాశముగా నుండును. జీవాత్మ పరమాత్మ స్వరూపము. పంచభూతములు దానికి మాయలోకి లాగుచుండును. తానెవ్వరో తెలుసుకుని చలించే మనస్సును కట్టిపెట్టగలిగితే తన ఆత్మే తన గురువగును". అంత మాట అన్న యోగికీ క్రియా యోగంలో సామాజిక యోగం వెన్నంటి వుంది. లేకపోతే... ఎక్కువలో పుట్టినా/ తక్కువలో పుట్టినా/ తనువు శాశ్వతము గాదు అనే సిద్ధయోగం వారికి ఎలా సిద్ధిస్తుంది. అంతేకాదు ఆయన ప్రబోధంలో సమాజంలోని అసమానతలు, ఈనాటి సామాజిక ఉద్యమాలకు ఇది అతీంద్రయంగా అనిపించేదే కాని ఆధ్యాత్మిక నేపథ్యంలో సర్వ మానవులు ఒకటే భావనను ధ్వనింపచేసేది.అయితే ఆయన జీవిత కాలంలోనే హేతువాదుల నుండి నాస్తికుల నుంచి అనేక విమర్శలు వెల్లువెత్తాయి. ప్రముఖ హేతువాది డాక్టర్ కోట్నీస్ ఈ వ్యవహారాన్ని తన కెమెరాలో బందిద్దామని వచ్చి తనే బాలయోగికి బందీ అయిపోయిన విషయం యావద్భారతానికి పత్రికా ముఖంగా తెలియజేశారు. దాదాపు నాలుగు దశాబ్దాల కాలం పాటు ఆంధ్రదేశ భక్తసమాజాన్ని ఉర్రూతలూగించిన బాలయోగి నేడెందుకు అనాదృతంగా ఉన్నారు? అందుకు ఇతర సామాజిక అంశాలున్నాయా! ఒక్కసారి ఆలోచించాల్సి ఉంది. బాలయోగి తాత్విక దృక్పథాన్ని యోగతత్వాన్ని ప్రచారం చేయడానికి ముమ్మిడివరంలో ఒక ఆధ్యాత్మిక కేంద్రాన్ని ఏర్పాటు చేయవలసిన అవసరాన్ని ఈ సందర్భంగా గుర్తుచేసుకోవాలి. 19 జులై 1985 అదే రోజు ఆంగ్లేయ కాలమానం ప్రకారం భారతీయ కాలమాన ప్రకారం ఆరోజు క్రోధన నామసంవత్సర శ్రావణ శుక్రవారం (శుద్ధ) విదియా నక్షత్రం! ఆ రోజు ఒకందుకు శుభదినం. మరొకందుకు దుర్దినం! లోకం దృష్టిలో, భక్త కోటి దృష్టిలో అది దుర్దినమే. నాల్గు దశాబ్దాల పాటు తన దీర్ఘకాల కఠోర తపోశక్తి చేత, తపోబలం చేత, వందలు వేలు కాదు, యిన్నేళ్ళు, లక్షలు కోట్లాది భక్తుల బాధలు తీరుస్తూ, భక్తకోటిని తరింపజేస్తూ తన జీవన్ముక్తితో పాటు పరోక్షంగా లోక కళ్యాణమునకు, పాంచభౌతిక దేహంతో జీవించి, ఆ రోజు తనువు చాలించాడు కనుక. మరొక విధంగా ఆ రోజు మహా శుభదినం. ఎందుకంటే, ఏ లక్ష్యంతో అయితే సుమారు నాల్గు దశాబ్దాలు ఘోర తపస్సు ఆచరించాడో, ఆ తపస్సు ఫలించి, జీవన్ముక్తి బొంది, పాంచభౌతిక శరీరంలో బంధింపబడిన 'దివ్య జీవాత్మ' లోకబంధ విముక్తమై పరమాత్మలో సాయుజ్యం పొందింది కనుక. ఆ మహాయోగిలోని దివ్యజీవాత్మ జ్యోతి పరం జ్యోతిలో లీనమైపోయింది కనుక.యోగులు త్యాగంలోనే జన్మిస్తారు, తాగ్యంలోనే జీవిస్తారు. త్యాగంలోనే మరణిస్తారు మన కొలమానాలువారికెందుకు.

(నేడు శ్రీ శ్రీ శ్రీ బాలయోగి మహా నిర్వాణం సందర్భంగా)

నూకపెయ్యి కుమార్
సీనియర్ జర్నలిస్ట్
అంబాజీపేట మండలం
పి గన్నవరం నియోజకవర్గం
ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా,

## శాకంబరిగా పెదపళ్ళ పోలేరమ్మ



**ఆలమూరు, జూలై 18 మీ వార్త ప్రతినిధి:-** ఆషాడ బహుళ అష్టమి సందర్భంగా పెదపళ్ళ గ్రామదేవత శ్రీ పోలేరమ్మ అమ్మవారు శుక్రవారం నాడు శాకంబరిగా దర్శనమిచ్చారు. వివిధ రకాల కూరగాయలతో అమ్మవారిని, ఆలయాన్ని కమిటీ వారు అలంకరించారు. పూర్వం మునుల ప్రార్థనతో కరువు కాటకాల నివారణ కోసం పరదేవత శతాక్షిగా, శాకంబరిగా అవతరించి లోకంలోని జీవులందరికీ శాకములు, అన్న పానీయాలు అందించి పోషించిన సందర్భాన్ని గుర్తు చేస్తూ ఆషాడ మాసంలో గ్రామదేవతలను, అమ్మవార్లను శాకంబరిగా అలంకరించడం ఆనవాయితీ. పెదపళ్ళ గ్రామదేవత పోలేరమ్మ శాకంబరిగా దర్శనం ఇవ్వడం ఇదే మొదటిసారి. దానితో కమిటీ వారు అద్భుతమైన ఏర్పాట్లు చేశారు. చలిమిడి, పానకాలతో గ్రామోత్సవం నిర్వహించారు. అనంతరం మహిళలు సామూహిక కుంకుమ పూజల్లో పాల్గొన్నారు. అధిక సంఖ్యలో భక్తులు వచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు.

## శ్రీ శ్రీ శ్రీ టుడే చౌడేశ్వరి దేవి అమ్మవారి బోనాల 9వ. వార్షికోత్సవ ఉత్సవం




**(మంగళగిరి మీ వార్త విలేఖరి జూలై 18)** శ్రీమత్ శ్రీశ్రీశ్రీ చౌడేశ్వరి దేవి అమ్మ వారు పుట్టినరోజు సందర్భంగా ఈనెల 24వ తేదీ గురువా రం అమరావతి దేవాంగ సంక్షేమ సంఘం వారి ఆధ్వర్యంలో ప్రతి ఏటా నిర్వహించుకు నేలా మంగళగిరి పట్టణం కొప్పురావు కాలనీలోని ఐదవ లైను లో గల కోశాధికారి శ్రీ అల్లక నమశ్శివాయ దంపతులు ఇంటి వద్ద నుంచి బోనాలు ఘటాలు నగరోత్సవాన్ని కొప్పురావు కాలనీ, రాజీవ్ సెంటర్ మిద్దె సెంటర్ మీదుగా గాలిగోపురం వద్దకు చేరుకొని, ఘాట్ రోడ్డు మీదుగా శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం గండాలయ పేట, శ్రీశ్రీశ్రీ తోతా ద్రి పోలేరమ్మ వారి ఆలయం వద్దకు చేరుకొని మేళతాళాలతో విచిత్ర వేషధారణలతో, చిన్నారుల నృత్యాలతో బోనాల ఉత్సవం ఊరేగింపు అంగరంగ వైభవంగా జరుగుతుందని, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మంగళగిరి శాసనసభ్యులు మరియు రాష్ట్ర మంత్రివర్యులు శ్రీ నారా లోకేష్ బాబు ప్రారంభించి పాల్గొంటారని ప్రతి ఒక్కరూ అమ్మవారి కార్యక్రమంలో పాల్గొని , జయప్రదం చేసి తీర్థ ప్రసాదాలు స్వీకరించవలసిందిగా అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని అమరావతి దేవాంగ సంక్షేమ సంఘం అధ్యక్షులు బల్ల వెంకటరమణ, ప్రధాన కార్యదర్శి అల్లక తాతారావు, కోశాధికారి అల్లక నమశ్శివాయ. మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాంగ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఊటుకూరి సుబ్రహ్మణ్యేశ్వర స్వామి పాల్గొంటారని, దేవాంగ కుల బాంధవులు రాష్ట్రాలు ఇతర దేశాల్లో ఉన్నటువంటి వారు అందరూ అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని కమిటీ వారు తెలియజేశారు.

## డిగ్రీ కాలేజీ లేడీస్ హాస్టల్ లో సదుపాయాలు అలాగే భోజనలు ఎలా ఉన్నాయని పరిశీలించిన పంచాయతీ సర్పంచ్






**కామవరపుకోట (మీ వార్త విలేకరి) జూలై 18** లికామవరపుకోట మండలం ఆడమిల్లి పంచాయతీలో ఈరోజు పంచాయతీ సర్పంచ్ గూడపాటీ కేశవరావు డిగ్రీ కాలేజీ లేడీస్ హాస్టల్ లో సదుపాయాలు అలాగే భోజనలు ఎలా ఉన్నాయని పరిశీలించి వారితో పాటు భోజనం చేసి హాస్టల్ వార్డెన్ కి విద్యార్థినిలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆడమిల్లి పంచాయతీ సర్పంచ్ గూడపాటి కేశవరావు, మండల టిడిపి పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు జుజ్జురి బాబ్జి, తదితర నాయకులు పాల్గొన్నారు


# మార్కెట్ కమిటీ చైర్మెన్ పదవి జనసేన కి ....
# నిరాశలో టీడీపీ శ్రేణులు

**ముమ్మిడివరం, జులై 18 (తెలుగు రాష్ట్రం ప్రతినిధి)** వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ గా జనసేన పార్టీ వీర మహిళ ఓగురి భాగ్యశ్రీ నియమిస్తూ ప్రభుత్వం ప్రకటించింది. ముమ్మిడివరం శాసనసభ్యులు దాట్ల సుబ్బరాజు గత మూడు నెలల క్రితమే తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద పార్టీ నాయకులకు కార్యకర్తలకు ముమ్మిడివరం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా టీడీపీ నాయకులు తాడి నరసింహారావు పేరును ప్రకటించారు. అప్పుడు పార్టీలో నాయకులు కార్యకర్తలు ఏకధాటిగా సంఘీభావం తెలిపారు. ఎక్కడ వ్యతిరేకత వ్యక్తం కాలేదు. అత్యంత సౌమ్యుడిగా నిగర్వీగా అందరితో కలిసిపోయే కలవిడితనంగా ఎప్పుడూ చిరునవ్వుతో అందరితో కలిసిపోయే మనస్తత్వం గల తాడి నరసింహారావును ఆ పదవి ఇవ్వటం సమంజసం అని ఎవరు వ్యతిరేకత చెప్పలేదు. అయితే రాష్ట్ర ప్రభుత్వం నిన్న ప్రకటించిన మార్కెట్ కమిటీ చైర్మన్ ల జాబితాలో తాడి నరసింహారావు పేరు లేకపోవడంతో టీడీపీ శ్రేణులు ఆయన అభిమానులు తీవ్ర నిరాశకు గురయ్యారు. పార్టీ కోసం అహర్నిశలు కృషి చేసే తాడి నరసింహారావు లాంటి వారికే గుర్తింపు లేకపోతే మాలాంటి వారి పరిస్థితి ఏంటి అని తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తెలుగుదేశం పార్టీ ప్రతిపక్షంలో ఉండగా ప్రస్తుత ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు విజయానికి కృషి చేశారు. కరోనా కష్టకాలంలో సైతం అనేకమైన సేవా కార్యక్రమాలు నిర్వహించి పార్టీ కోసం నిరంతరం కష్టపడుతూ ముమ్మిడివరం నేషనల్ హైవే ప్రక్కనే తన సొంత స్థలంలో పార్టీ ఆఫీసును నిర్మించిన తాడి నరసింహారావు కి గుర్తింపు లేకపోవడంతో కిందిస్థాయి క్యాడర్ లో కొంత నిరాశ ప్రారంభమైంది.. ఏది ఏమైనా రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంతో నిజ వర్గంలో జనసేన పార్టీ బలపడే



అవకాశాలు మెండుగా కనబడుతున్నాయి.






## వైరల్ అవుతున్న 'విజయ్ దేవరకొండ' స్టంట్

టాలీవుడ్ హీరో విజయ్ దేవరకొండ నటిస్తున్న కొత్త సినిమా కోసం గట్టిగానే శ్రమించారు. అందుకు తగ్గట్లుగానే ఆయనకు సంబంధించిన ఒక వీడియో నెట్టింట వైరల్ అవుతుంది. వరుస ఫ్లాపులతో ఉన్న ఆయన ఈసారి కింగ్‌డమ్ సినిమాతో విజయం అందుకోవాలని చూస్తున్నాడు. ఈ క్రమంలోనే కొద్దిరోజుల క్రితం విడుదలైన టీజర్ మెప్పించేలా ఉంది. 'ఏమైనా చేస్తా సర్... అవసరమైతే మొత్తం తగలబెట్టేస్తా సర్...' అంటూ విజయ్ దేవరకొండ పేల్చిన డైలాగ్ ఇప్పటికీ ట్రెండింగ్‌లోనే ఉంది. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై సూర్యదేవర నాగవంశీ, సాయిసౌజన్య సంయుక్తంగా నిర్మిస్తున్నారు. గౌతమ్ తిన్ననూరి దర్శకత్వం వహిస్తున్నారు. అనిరుధ్ సంగీతం సమకూర్చారు. విజయ్ దేవరకొండ 'కింగ్‌డమ్' కోసం ప్రత్యేక శిక్షణ తీసుకున్నాడు. ఇప్పటికే ఆయన మార్షల్ ఆర్ట్స్‌లో శిక్షణ తీసుకున్నాడు. అయితే, 'కింగ్‌డమ్' కోసం తన శక్తి సామర్థ్యాన్ని పూర్తిగా వినియోగించి, పాత్రకు తగిన శారీరక, మానసిక శిక్షణ కూడా పొందాడు. యుద్ధ నేపథ్యంతో కూడిన యాక్షన్ డ్రామా కావడంతో, ఆయన పాత్రకు తగినంత ఇంటెన్సిటీ, ఫిజికల్ ప్రెజెన్స్ అవసరం అయ్యింది. అందుకు తగ్గట్టుగానే విజయ్ కష్టపడ్డాడు. తాజాగా విజయ్ చేసిన స్టంట్ ఒకటి నెట్టింట వైరల్ అవుతుంది. చేతుల సాయం లేకుండా రెండు గోడలను కాళ్ళతో సపోర్ట్ చేసుకుంటూ సుమారు 12 అడుగులపైకి విజయ్ వెళ్తాడు. చాలా కష్టంతో కూడుకున్న ఈ స్టంట్‌ను సులువుగా విజయ్ చేసేశాడు. తమ కోసం విజయ్ చాలా కష్టపడుతున్నాడంటూ అభిమానులు కామెంట్లు చేస్తున్నారు. మరికొందరు అక్కడ ఉంది విజయ్ కాదంటూ విమర్శలు కూడా ఎక్కుబెట్టారు. కింగ్‌డమ్ సినిమాలో యుద్ధ సన్నివేశాల కోసం విజయ్ దేవరకొండ శారీరక శిక్షణ పొందాడు. టీజర్‌లో కనిపించిన యాక్షన్ సన్నివేశాలు, విజయ్ కొత్త లుక్ చూస్తే, ఆయన బహుశా ఫిట్‌నెస్, స్టంట్ ట్రైనింగ్‌తో పాటు బాడీ ట్రాన్స్ఫర్మేషన్‌పై కృషి చేసినట్లు తెలుస్తోంది. సినిమాను వేరే స్థాయికి తీసుకెళ్లేందుకు విజయ్ నూటికి నూరు శాతం కృషి చేశాడని నిర్మాతలు పేర్కొన్నారు. జులై 31న ఈ చిత్రం విడుదల కానుంది.



## ఇకపై ఏ సినిమాకీ ఇలాంటి అగ్రిమెంట్ చేయను

"హరి హర వీరమల్లు' లో పంచమి పాత్ర చేశాను. ఈ పాత్రలో ఎన్నో కోణాలున్నాయి. ఈ పాత్రకు తగ్గట్టుగా స్టైలిస్ట్ ఐశ్వర్య నా దుస్తులను, ఆభరణాలను అద్భుతంగా రూపొందించారు" అని నిధీ అగర్వాల్ తెలిపారు. పవన్ కల్యాణ్ హీరోగా నటించిన చిత్రం 'హరిహర వీరమల్లు'. జ్యోతి కృష్ణ, క్రిష్ జాగర్లమూడి దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో నిధీ అగర్వాల్ కథానాయికగా నటించారు. ఏఎం రత్నం సమర్పణలో ఎ. దయాకర్ రావు నిర్మించారు. ఈ చిత్రం తెలుగు, హిందీ, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో ఈ నెల 24న విడుదల కానుంది. ఈ సందర్భంగా గురువారం విలేకరులతో నిధీ అగర్వాల్ పంచుకున్న విశేషాలు. మొఘల్ సామ్రాజ్యం నేపథ్యంలో ఓ కల్పిత పాత్రను తీసుకొని 'హరిహర వీరమల్లు' కథ రాశారు. పవన్ కల్యాణ్‌గారు రాబిన్ హుడ్ తరహా పాత్రలో కనిపిస్తారు. 'ఇండియానా జోన్స్' సినిమాకి ఇండియన్ వెర్షన్‌లా మా చిత్రం ఉంటుంది. ఈ చిత్రంలో భరతనాట్యం నేపథ్యంలో ఒక సీన్ ఉంటుంది. ఆ సన్నివేశం చిత్రీకరణ నాకు సవాల్‌గా అనిపించింది. భారీ సినిమా, పవన్ కల్యాణ్‌గారితో నటించే చాన్స్... పైగా ఏఎం రత్నంగారిలాంటి లెజెండరీ ప్రొడ్యూసర్. అందుకే ఆలోచించకుండా ఈ సినిమాకి ఓకే చెప్పాను. ఇంత గొప్ప సినిమాలో పంచమి వంటి శక్తివంతమైన పాత్రలో నటించే అవకాశం రావడం నా అదృష్టంగా భావిస్తున్నాను. క్రిష్‌గారు పంచమి పాత్రకు నన్ను ఎంపిక చేశారు. అలాగే జ్యోతికృష్ణగారు సరైన సమయానికి ఈ సినిమా దర్శకత్వ బాధ్యతలు తీసుకొని సినిమాని పూర్తి చేశారు. ఇద్దరూ నాకు ప్రత్యేకమే. ఈ సినిమా షూటింగ్ పూర్తయ్యే వరకు మరో సినిమా ఏదీ చేయకూడదన్నది అగ్రిమెంట్. అందుకే ఈ చిత్రం కోసం ఐదేళ్లు కేటాయించాను. అయితే ఈ సమయంలో ఆర్థికంగా ఇబ్బందులు రాలేదు. ఎందుకంటే నెలకు కనీసం ఒక షాపింగ్‌మాల్ ప్రారంభోత్సవానికైనా వెళ్లేదాన్ని. ఐదేళ్లు ఆగినప్పటికీ ఓ మంచి చిత్రంతో ప్రేక్షకుల ముందుకు వస్తున్నాను. నా కష్టానికి తగిన గుర్తింపు వస్తుందని ఆశిస్తున్నాను.



## అసలు నేనెలా ప్రేమిస్తా.. రూమర్స్‌పై క్లారిటీ

జీంగ్ హీరోయిన్ ్వాలీల వ్రపణుఖితం పలు ఖీాష్ట్లో ఙినిజులాలు ఛఙమాఖి బిజీగా ఉంది. తాజాగా ాౕనిజీుర్ోఫ్ద్ జుజ్యోరిగా త్విగ ఙందడి ఛఖళఖింది. ఙహే ఈ ఙంగతులు పక్కాఖెడిత్త ఖాలీజుడ్ హీహో కారీఖిక్ ఆ్యాన్‌తో ఈప్పు ్వపేజుర్దో ఉందఽ ాౕాజుర్టు గత కొన్నాళ్లుగా గట్టుగా వినిపిఙుఖిన్నాయి. వీళ్లిద్దరూ కలిఙి పనిఛఙుఖిండటౕ ఇందుకు కాౕణం. తాజాగా ఇంటర్వ్యూలో జుాట్లాడుతూ ్వాలీల ఈ పుకార్లతో దీాటు తను పెళ్లి గురించ్ని క్లారిటీ ఇచ్చఙింది. 'ఙాయి ల్ ఛఙుఖిన్నాయని చీంతా చీయికుంటున్నాౕు. కా్రి ఽన్వా ్వపేజుర్దో పడగలాయి. ్వపతిఖారి చీజుర్మ నాతో ఉంటోంది. చీయినాఙహే నాపై ాౕాజుర్టు జుఙామిఖిఽ ఉన్నాయి.ౖ;క్ద;క మిజీామీ్ఫ్రళ్లీుప్పుడు కూడా నా ్ఫంట చీజుర్మ జుచ్చింది. ఛ్దోంటప్పుడు ఽన్వా ్వపేజుర్దో పడతాయి ఛ్ప్పండి' చీని ్వాలీల క్యూట్‌గా క్లారిటీ ఇచ్చింది. కొన్నిాౕజుల వ్రక్రితం పెళ్లి కూతుర్దా ాౕడీాౕట్చని ్వాలీల ఖళఙ్ట్ మీడిజీర్దో దీళఙ్టు ఛఙింది. దీంతో చీంతా ఈప్పుకు పెళ్లి చీని ఫిక్టజీ్యాౕు. కా్రి చీది తను పుట్టుాయిాౕజు, ఛ్దా బుట్టో =ఙుకెళ్లడం తను కుటుంబ ఙంవ్రపదాజీం చీని ఛ్ప్పింది. దీంతో కాఙఖి ర్దాక్ట్ చీజీ్యాౕు. ఇక పెళ్లి విజీాజీ్ప్రై ఙ్పందించాయి ్వాలీల.. తనుకు ఇప్పుడు 23 ఏళ్లు చీని, ఫ్ద్;దన్నా 30 ఏళ్లు జుచ్చజుాౕకు తను చీఙలు పెళ్లి ఛఙుకోాౕని కూడా ఛ్పుకొచ్చింది. జురి చీప్పుడ్షనా ్వపేజు వాౕహజుా? ౖ;దంఖీ; పెద్దల కుదిర్చాయి పెళ్లా చీఽది చూడాలి?





## మోస్ట్ పాపులర్ ఇండియన్ సెలబ్రిటీలుగా ప్రభాస్, సమంత

ప్రముఖ మీడియా సంస్థ ఆర్మాక్స్ ప్రతినెల దేశంలోని సెలబ్రిటీల గురించి సర్వే నిర్వహించి.. టాప్ పొజిషన్‌లో ఉన్న సెలబ్రెటీల జాబితాలను విడుదల చేస్తుందన్న విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే జూన్ నెలకు సంబంధించిన మోస్ట్ పాపులర్ మేల్, ఫిమేల్ స్టార్స్ సర్వే జాబితాను ఆర్మాక్స్ వెల్లడించింది. ఈ లిస్ట్‌లో ప్రభాస్ టాప్ ప్లేస్‌లో నిలిచాడు. ప్రభాస్ తర్వాత మోస్ట్ పాపులర్ నటులలో తమిళ నటుడు దళపతి విజయ్ దక్కించుకున్నాడు. ఆయన తర్వాత ఐకాన్‌స్టార్ అల్లు అర్జున్ మూడో స్థానం సంపాదించారు. పుష్ప సిరీస్‌తో ఆయనకు దేశవ్యాప్తంగా ఫాలోయింగ్ పెరిగిన సంగతి తెలిసిందే. ఆ తర్వాత బాలీవుడ్ బాద్ షా షారుఖ్ ఖాన్ నాలుగో స్థానంలో, తమిళ స్టార్ హీరో అజిత్ కుమార్ ఐదో స్థానంలో నిలిచారు. అలాగే మహేశ్ బాబు 6 స్థానంలో, జూనియర్ ఎన్టీఆర్ 7వ స్థానంలో, రామ్ చరణ్ 8వ స్థానంలో, అక్షయ్ కుమార్ 9వ స్థానంలో, నేచురల్ స్టార్ నాని 10వ స్థానంలో నిలిచారు. హీరోయిన్‌లలో స్టార్ సమంత మరోసారి అగ్రస్థానం సంపాదించి తనకు ఎదురు లేదని నిరూపించుకుంది. సమంత తర్వాత 2వ స్థానంలో అలియాభట్, 3వ స్థానంలో దీపిక పదుకొణె, 4వ స్థానంలో త్రిష, 5వ స్థానంలో కాజల్ అగర్వాల్, 6వ స్థానంలో సాయిపల్లవి, 7వ స్థానంలో లేడీ సూపర్‌స్టార్ నయనతార, 8వ స్థానంలో రష్మిక మందన్న, 9వ స్థానంలో కీర్తి సురేష్, 10వ స్థానంలో మిల్కీ బ్యూటీ తమన్నా నిలిచారు.

printed by SHIVA D , published by SHIVA D and owned by SHIVA PRASAD , printed at Rathna graphics offset printers, 2-3-703/7, Tirumala nagar colony ,Ambeerpet, police line hyd-500013 TS. published at door no: 5-12, badyathand, Noothanakal mandal, thallasingaram, suryapet- 508221 TS, editor: SHIVA PRASAD. gmail : mivartanews@gmail.com, cell : 9515342857, TGBIL/25/A0512